

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 10 | సంచిక 284
ఆదివారం | 13 ఆగస్టు 2017 | హైదరాబాద్ | పేజీలు 12+12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : షష్ఠి రా. 7.55 నక్షత్రం : అశ్వని ఉ. 4.30, రేవతి తె.5.27, వర్జ్యం రా. 12.39 నుంచి 2.12 వరకు
రాహుకాలం: సా. 4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా. 4.47 నుంచి 5.38 వరకు సూర్యోదయం: ఉ. 6.02 గం; సూర్యాస్తమయం: సా. 6.40 గం.

మరణం కాదిది నరమేధం

- అనంతలోకాల్లో 63 మంది చిన్నారులు
- ప్రాణవాయువు లేక ప్రాణాలొదిలారు
- ఆక్సిజన్ అందుబాటులో లేకనే అనర్థం
- మూడు రోజుల వ్యవధిలో 38మంది మృతి
- చిన్నారుల మృతిపై యూపీ సర్కార్ సీరియస్
- ఆస్పత్రి సూపరింటెండెంట్ తొలగింపు
- ఆక్సిజన్ సరఫరా కేంద్రాలపై దాడులు
- చిన్నారుల మృతిపై మంత్రి వివరణ
- ఆరేళ్లలో 3 వేల మంది చిన్నారుల మృతి



6లో

భారత్‌పై పరిమిత సైనిక చర్య

- సైన్యానికి కీలక ఆదేశాలు ఇచ్చిన చైనా
- బలగాల ఉపసంహరణపై వెనక్కు తగ్గని ఇరు దేశాలు
- డోక్లాం స్టాండాఫ్ నేపథ్యంలో సరిహద్దుల్లో ఉద్రిక్తత
- మరిన్ని బలగాలు, ఆయుధాలు తరలిస్తోన్న భారత్!
- లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు భారత్ బలగాలు
- చైనా విషయంలో భారత్‌కు అమెరికా ప్రశంస
- భారత్ చెబితే ఉత్తర కొరియా వింటుంది: యుఎస్
- కింగ్‌జాంగ్‌తో మోదీ మాట్లాడాలన్న అమెరికా అధికారి

6లో



జెడియు నుంచి శరద్ యాదవ్ బహిష్కరణ



11లో

- కీలక నిర్ణయాన్ని ప్రకటించిన నితీశ్ కుమార్
- చెల్లదన్న యాదవ్

కన్నడనాట హీరో ఉపేంద్ర రాజకీయాల్లోకి



6లో

- స్వయంగా వెల్లడించిన నటుడు
- అవినీతి రహిత పార్టీని తెస్తా

తొమ్మిది నెలల్లో రంగనాయక్ సాగర్

- పూర్తి చేసి రైతులకు నీరందించి తీరుతామన్న నీటి పారుదల మంత్రి హరీశ్ రావు
- త్వరగా భూసేకరణ చేయాలని అధికారులకు ఆదేశం
- స్థానికులతో, నేతలతో కలసి సమీక్షించిన మంత్రి
- హుస్నాబాద్, సిద్దిపేట రెవెన్యూ డివిజన్లలో గ్రామాలవారీ భూసేకరణకు రంగం సిద్ధం
- పనులు త్వరగా ప్రారంభించాలని చెప్పిన తన్నీరు హరీశ్ రావు



సిద్దిపేట సూర్యప్రధానప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన రంగనాయకసాగర్‌ను తొమ్మిదిమాసాల్లో పూర్తి చేయాలని సాగునీటి, మార్కెటింగ్‌శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ భూసేకరణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.వెంకట్రామారెడ్డి, సీఈ హరిరాం, సాగునీటిపారుదలశాఖ ఇంజనీర్లు, ఆర్డీవో, తశీల్దార్లు, ఎంపీపీ, జడ్పీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. రిజర్వాయర్ భూసేకరణకు సంబంధించి హుస్నాబాద్, సిద్దిపేట రెవెన్యూ డివిజన్లలో ఆయా మండలలలోని గ్రామాల వారీగా భూసేకరణపై మంత్రి సమీక్షించారు. తొమ్మిది మాసాల్లో రంగనాయకసాగర్ పూర్తి చేయాలన్న లక్ష్యంతో రేయింబవళ్లు పనులు చేయాలని కోరారు. సాధారణంగా ఈ రిజర్వాయర్ పనులను పూర్తి చేసేందుకు మూడున్నరేళ్లు పడుతుందన్నారు. ప్రభుతవ తొమ్మిదిమాసాల్లో పూర్తిచే యాలన్న ప్రణాళజకతో ముందెకు వెళ్తున్నదని

మిగతా 6లో

గువామ్‌కు జపాన్ రక్ష

- గువామ్ ద్వీపాన్ని రక్షించేందుకు రంగంలో జపాన్
- ఉత్తర కొరియా క్షిపణులను ప్రయోగిస్తే అడ్డుకునే దిశగా క్షిపణి విధ్వంసక వ్యవస్థ
- షిమానే, హిరోషిమా, కొచీ ప్రాంతాల్లో మోహరించినట్టు వెల్లడి
- ఉత్తరకొరియా తెలివితక్కువగా ప్రవర్తించడం తగదు
- తీవ్రస్థాయిలో హెచ్చరించిన ట్రంప్!
- ఆనాడు జార్జ్ బుష్ కల్పించుకుని ఉంటే ఈనాడు ఉత్తరకొరియా ఇలా విర్రవీగేది కాదన్న ట్రంప్
- ఉత్తర కొరియా.. అమెరికాను బెదిరించడం నమ్మశక్యం కావడంలేదు
- అమెరికా మాజీ రాయబారి విలియమ్ పెర్రీ
- రాత్రికి రాత్రి ఉత్తర కొరియాపై యుద్ధానికి దిగుతామంటూ ట్రంప్ ప్రకటన
- ట్రంప్‌కు ఫోన్ చేసి సముదాయింపు చర్యలకు దిగిన చైనా అధ్యక్షుడు జిజిన్‌పింగ్



న్యూయార్క్: అమెరికా అధీనంలో ఉన్న గువామ్ ద్వీపంపై ఏ క్షణమైనా దాడికి దిగుతామని ఉత్తర కొరియా హెచ్చరించిన వేళ, గువామ్ ద్వీపాన్ని రక్షించేందుకు జపాన్ రంగంలోకి దిగింది. ఒకవేళ ఉత్తర కొరియా ఏవైనా క్షిపణులను గువామ్ పై ప్రయోగిస్తే సమర్థవంతంగా అడ్డుకునే దిశగా క్షిపణి విధ్వంసక వ్యవస్థను సిద్ధం చేసింది. పేట్రియాట్ పేరిట తయారైన ఈ వ్యవస్థ గాల్లోనే క్షిపణులను పేల్చేయగలుగుతుంది. పీఏసీ-3 (పేట్రియాట్ అడ్వాన్స్డ్ కాపబిలిటీ) వ్యవస్థలను క్షిపణి ప్రయాణించే మార్గమైన షిమానే, హిరోషిమా, కొచీ ప్రాంతాల్లో మోహరించినట్టు ప్రభుత్వ రంగ

మిగతా 6లో

నష్టం అంతా నల్లారి వల్లే

- సీఎం అభ్యర్థిని నిర్ణయించే అధికారం నాకు లేదు
- ముందే నిర్ణయించే సంప్రదాయం కాంగ్రెస్‌కు లేదు
- యువనాయకత్వానికి ప్రాధాన్యతనివ్వాలన్నదే రాహుల్ యోచన
- మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాదే
- కేసీఆర్ వల్లే తెలంగాణ ఏర్పడితే, సోనియానెందుకు కలిశారు?
- స్థానిక టీ-పీసీసీ నాయకత్వతీరు భేష్
- ఇంచార్జులెప్పుడూ మిరాకిల్స్ చేయరు
- స్థానిక నేతలే మిరాకిల్స్ చేస్తారు
- రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కుంతియా

వివరాలు 7లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

గాడితప్పిన కేసీఆర్ జమానా

- నచ్చితే నజరానా.. నచ్చకపోతే జరిమానా!
- ఇది కేసీఆర్ జమానా
- ఏం ఒరగబెట్టారని వారి వేతనాలు భారీగా పెంచారు?
- ఇది ఉద్యోగ, కార్మికులను అవమానించడం కాదా?
- సీఎం కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం వరుస వైఫల్యాలతో రాష్ట్ర ప్రతిష్టను దిగజారుస్తున్న టిఎస్‌పి ఎస్ సి సభ్యుల జీతాలను మాత్రం మూడు రెట్లు పెంచి, 30 లక్షల నజరాను ప్రకటించడం ప్రభుత్వ పక్షపాత ధోరణికి నిదర్శనమని టిటిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. నచ్చితే నజరాన.. నచ్చకపోతే జరిమానా? అనే రితీలో సిఎం నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. టీఎస్‌పీఎస్ చైర్మన్‌తో పాటు సభ్యుల జీతాలు పెంచడంపై శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి తప్పుపట్టారు. టిఎస్ పి ఎస్ సి సభ్యుల పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంపట్ల ఆశ్చర్యాన్ని

మిగతా 6లో

అంతే ఇంతే!



నా కోటా గోరక్‌పూర్‌లోనే పూర్తయింది స్వామి!

వరుస సెలవులతో పుణ్యక్షేత్రాలు కిటకిట



- భక్త జనులతో కిక్కిరిసిన తిరుమల
- క్యూకాంప్లెక్సులు నిండి కిలోమీటర్ల కొద్దీ క్యూ
- నాలుగు రోజులు ఇంతేనన్న టీటీడీ అధికారులు
- యాదాద్రి, అన్నవరం, వేములవాడ కూడా

వివరాలు 3లో

12 మంది ఉద్యోగులకు 'విశిష్ట' అవార్డులు

హైదరాబాద్: ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలందించిన ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న ప్రోత్సాహక పథకానికి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారి పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, గ్రూప్4 కేటగిరీల్లో ముగ్గురు చొప్పన మొత్తం 12 మంది ఉద్యోగులను ఈ అవార్డులకు ఎంపిక చేస్తూ ముఖ్యకార్యదర్శి శాలినిమిశ్రా శనివారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి కేటగిరీలో మొదటి, ద్వితీయ, తృాఎతీయ ర్యాంకులను ప్రభుత్వం ప్రకటించింది. ఎంపికైన ఉద్యోగులకు ఆగస్టు 15న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అవార్డులు అందిస్తారు. మొదటి ర్యాంకునకు ఎంపికైన వారికి రూ.5 లక్షలు, రెండో ర్యాంకు వారికి రూ.3 లక్షలు, మూడో ర్యాంకు వారికి రూ.2 లక్షల చొప్పున నగదును ప్రోత్సాహకంగా ఇవ్వనున్నారు. అవార్డులకు ఎంపికైన వారిలో మొదటి గ్రూపులో ఓయూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్.మధుసూధన్, సిద్దిపేట జిల్లా డీపీఓ సురేశ్‌బాబు, వికారాబాద్ జిల్లా డీఆర్‌డీఓ పి.డబ్ల్యూ జాన్సన్ ఉన్నారు. అలాగే గ్రూపు-2లో హైదరాబాద్ ఆర్డీవో ఖానాపూర్ చంద్రకళ, రంగారెడ్డి జిల్లాకు చెందిన హెడ్‌మాస్టర్ జి.విశ్వనాథ్‌గుప్తా, పెద్దపల్లి జిల్లా మండల్ ప్లానింగ్ ఆఫీసర్ రమీజుద్దీన్ ఆహ్మద్‌లున్నారు. గ్రూపు-3లో మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో స్టాప్ నర్సుగా పనిచేస్తున్న ఎం.జయమ్మ, వరంగల్ రూరల్ జిల్లాలో పనిచేస్తున పంచాయితీ సెక్రెటరీ కె.ప్రకాశ్, సచివాలయంలో సీపీఆర్ఓ పీఏగా పనిచేస్తున్న డి.శంకర్‌కుమార్‌లున్నారు. అలాగే గ్రూపు-4లో స్త్రీ,శిశు సంక్షేమశాఖలో సైకిల్ ఆర్డర్లీగా పనిచేస్తున్న డి.దశరథ్, కామారెడ్డికి చెందిన ఆఫీస్ సబార్డినేట్ కె.గంగయ్య, యాదాద్రిజిల్లాకు చెందిన కె.కిష్టయ్యలు ఎంపికయ్యారు.



2019లోనూ అదే బంధమా ?

- టీడీపీ, బీజేపీ మధ్య బలపడుతున్న స్నేహం
- కాకినాడ కార్పోరేషన్‌లో కుదిరిన పొత్తు
- నంద్యాలలో టీడీపీ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన బీజేపీ
- 2019లోనూ ఇదే అనుబంధం కొనసాగుతుందా...?
- ఇరు పార్టీల మధ్య అంతర్గత విభేదాలు సమసి పోతాయా....?
- ఇక వైసీపీకి ఒంటరి బాట తప్పదా...?
- బీజేపీకి దగ్గరయ్యే దిశగా వైసీపీ సంకేతాలు
- కానీ టీడీపీకే జై కొట్టిన బీజేపీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వచ్చే 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ పయనం టీడీపీతోనేనా అన్న స్పష్టమవుతోందా...? ప్రస్తుతం కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు జరుగుతున్న ఎన్నికల్లో టీడీపీతో జతకట్టిన బీజేపీ నాయకత్వం నంద్యాల ఉప ఎన్నికలలోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. ఈ రెండు పార్టీల మధ్యనున్న బంధం మరింత బలపడి వచ్చే సాధారణ ఎన్నికలలోనూ ఈ జట్టు తోడుగానే కొనసాగే అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే విషయాన్ని టీడీపీ, బీజేపీ శ్రేణులూ ధృవీకరిస్తున్నాయి. అయితే టీడీపీ, బీజేపీ నేతల మధ్య పలు చోట్ల అంతర్గత విభేదాలు భగ్గుమంటున్న విషయం తెలిసిందే. బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు వంటి వారు ఒంటికాలుపై లేచి టీడీపీపై విమర్శలు గుప్పిస్తున్న విషయం కూడా తెలిసిందే. దీనిపై ప్రతీగా స్పందించిన టీడీపీ ఎంపీ కేశినేని నాని సైతం బీజేపీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 2014 ఎన్నికల్లో బీజేపీతో కలసి పయనించకపోయివుంటే టీడీపీకి మరింత మెజార్టీ వచ్చేదని కేశినేని నాని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి భేషరత్తు మద్దతు ప్రకటించిన జగన్ సమీపభవిష్యత్తులో కమలం పార్టీతో దోస్తీ ఉంటుందని ఆయన సంకేతాలిచ్చారు. ఈ దోస్తీ విషయంలో జగన్‌పై టీడీపీ నేతలు కొందరు విమర్శలు గుప్పించగా బీజేపీలోని ఓ వర్గం మాత్రం ఆ విమర్శలను ఖండించింది. టీడీపీ నేతలపై వారు ఎదురుదాడి చేయడం ప్రారంభించారు. దీంతో టీడీపీ, బీజేపీ మధ్య దూరం పెరుగుతోందన్న కథనాలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. 2019 ఎన్నికల్లో బీజేపీతో వైసీపీ పొత్తు ఖాయమన్న దిశగా కూడా చర్చలు సాగాయి. కానీ అనూహ్యంగా మళ్లీ రాజకీయ పరిణామాలు మరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలతోపాటు నంద్యాల ఉప ఎన్నికల ఉన్న నేపథ్యంలో టీడీపీ, బీజేపీ ఏకమయ్యాయి. కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జత కట్టింది. ఇక నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి బీజేపీ మద్దతు ప్రకటించింది. టీడీపీ కోరితే ఆ పార్టీ పక్షాన ప్రచారం కూడా చేస్తామని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకొంది.

అంతర్గత విభేదాలు తొలిగేనా...?: రాష్ట్రంలో బీజేపీ అభివృద్ధికి టీడీపీ పరోక్షంగా అడ్డుకొంటోందన్న వాదన కమలంలోని ఓ వర్గంలో బలంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గతంలో రాష్ట్రానికి వచ్చిన బీజేపీ జాతీయ నేతలవద్ద బీజేపీలోని ఈ అసంతృప్తివర్గం తమ వాదనను వినిపించింది. ఒంటరిగానే ముందుకెళ్లి తమ భవిష్యత్తుచేసుకొంటేనే రాష్ట్రంలో పార్టీ ఉనికి ఉంటుందని ఆ నేతలు జాతీయ నేతల వద్ద వాపోయారు. దీంతో టీడీపీపై ఎదురుదాడికి బీజేపీ జాతీయ నాయకత్వం నుంచి కూడా గ్రీన్‌సిగ్నల్ వచ్చిందని సమాచారం. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఎంతో సహాయం చేసిందని, ఆ నిధులను టీడీపీ సర్కార్ దుర్వినియోగం చేసిందని కమలం నేతలు కొందరు మీడియా ముఖంగా విమర్శలకు కూడా దిగారు. దీంతో టీడీపీ నేతలు సైతం బీజేపీపై విమర్శలు గుప్పించారు. అనంతరం ఈ వ్యవహారంలో సీఎం చంద్రబాబు నాయుడు కలగజేసుకొని టీడీపీ నేతలకు కొంత సముదాయించారు. కానీ బీజేపీలోని ఓ వర్గం మాత్రం టీడీపీపై సందర్భం వచ్చినప్పుడల్లా విమర్శలుగుప్పించడం మానలేదు. ఈ క్రమంలోనూ రాష్ట్రపతి ఎన్నికలు రావడం, బీజేపీ అభ్యర్థికి వైసీపీ మద్దతు ఇవ్వడంతో ఈ రెండు పార్టీల కలయిక దిశగా రాష్ట్రంలో చర్చలు మొదలయ్యాయి. కానీ అకస్మత్తుగా మళ్లీ కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జతకట్టడంతోపాటు నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి కమలం నేతలు మద్దతు పలకడంతో మళ్లీ వీరి మధ్య ఉన్న పాతస్నేహం మరింత బలపడిందన్న వాదనలు వినవస్తున్నాయి. అయితే గత కొద్ది రోజులుగా పెరిగి టీడీపీ, బీజేపీల మధ్య దూరం వచ్చే ఎన్నికల నాటికి సమసిపోతాయా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇదిలావుంటే ఏపీలో టీడీపీ బలం ముందు బీజేపీ బలం నామమాత్రమేనని తెలుగుదేశం నేతలు పేర్కొంటున్నారు. కాకపోతే ఈ రెండు పార్టీలు కలవడం వల్ల ప్రత్యర్థులకు తాము సవాల్ కాగలమని టీడీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తమ ఇరు పార్టీల నేతల మధ్య ఎన్ని విభేదాలున్నా చివరికి తమ తమ పార్టీల శ్రేయస్సు దృష్ట్యా అవి సమసిపోతాయని వారు పేర్కొంటున్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించిన బి.సి. ఉద్యమం



- వారంరోజులుగా ఢిల్లీలో మకాం
- ప్రధానితో సహా కేంద్రమంత్రులకు వినతి
- విపక్షనేతల మద్దతు కూడగట్టే యత్నం
- దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రధాని
- చట్టసభల్లో రిజర్వేషన్ల అమలుకు మద్దతుపలికిన విపక్షాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః బీసీల దీర్ఘకాల సమస్యలతో పాటు చట్టసభల్లో రాజ్యాధికారం కల్పించాలంటూ గత వారం రోజులుగా ఢిల్లీలో జాతీయ బీసీ సంక్షేమసంఘం చేపట్టిన నిరసనలు, ధర్నాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఆకర్షింపచేశాయి. రిజర్వేషన్ల అమలుకు విపక్షపార్టీల మద్దతుకూడట్టేందుకు చేసిన ప్రయత్నాలు కొంతమేరకు ఫలించాయనే చెప్పాలి. పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గత 8 రోజులుగా జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అద్వర్యంలో డిల్లీలో జరిపిన ధర్నాలు ,ప్రదర్శనలు చేశారు. ప్రధానమంత్రి ,కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష నేతలను పార్లమెంట్ సభ్యులను కలిసి చర్చలు జరిపారు. దిల్లిలోని జంతర్ మంతర్ వద్ద వరుసగా నాలుగు రోజులుగా ధర్నాలు,వేలాది మందితో ప్రదర్శనలు జరిపారు. పార్లమెంట్ లో ప్రాతినిద్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీల నేతలను కలిసి చర్యలు జరిపారు ,లేఖలు రాసారు.అలాగే 12మంది కేంద్రమంత్రులను, 64 పార్లమెంట్ సభ్యులను కలిసి బి.సిలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టవలసిన ఆవశ్యకతను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ర్యాగకృష్ణయ్య ఆధ్వర్యంలో భేటీ అయ్యారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకుగాను వెంటనే పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కల్పనతో పాటు బీసీల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ర్యాగ కృష్ణయ్యను ప్రధాని నరేంద్రమోడీతో పాటు పలువురు కేంద్రమంత్రులు, ప్రతిపక్షసభ్యులు సైతం అభినందించారు. జాతీయ బీసీ సంక్షేమసంఘం వినతిమేరకే జాతీయ బి.సి కమిషన్ కు రాజ్యాంగ బద్ధత కల్పించినట్లు ప్రధని పేర్కొన్నారు. దీంతోపాటు ప్రతిపాదించిన 14 బి.సి. డిమాండ్లను పరిష్కరించడానికి ఖచ్చితంగా కృషి చేస్తానని బీసీ సంక్షేమసంఘం ప్రతినిధి బృందానికిప్రధాని హామీ ఇచ్చారు, ఈ డిమాండ్ల సాధ్యాసాధ్యలను పరిశీలించి పరిష్కరించే దిశగా కృషి చేయాలనీ కేంద్ర సామాజిక న్యాయశాఖమంత్రి తాపర్ చంద్ గెహ్లాట్ ను
ప్రధానమంత్రి ఆదేశించడం జరిగింది.అంతేకాకుండా ప్రధానమంత్రి కార్యలయానికి కూడా దీనిని నిరంతరం మానిటర్ చేయటానికి ఆదేశాలు జారీ చేయటం అద్భుత విజయం సాధించినట్లు కృష్ణయ్య తెలిపారు. కేంద్రమంత్రులు రాందాస్ అతవాలే, కేంద్ర మంత్రులు సుజనా చౌదరి, రాంవిలాస్ పాశ్వాన్ తదితరులు బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టవలసిన ఆవశ్యకతను సమర్థించినట్లు కృష్ణయ్య తెలిపారు.
ప్రతిపక్ష పార్టీ లకు చెందిన మాజీ ప్రధానమంత్రి దేవగౌడ్, జనతాదళ్ నాయకుడు శరద్
యాదవ్, పలు చిన్నా, చితక పార్టీల నేతలు అలాగే బిజు జనతాదళ్, తృణముల్ కాంగ్రెస్ పార్టీల నేతలు బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టాలనే డిమాండ్ ను పూర్తిగా సమర్థించారన్నారు. రాజకీయ రిజర్వేషన్లు పెట్టాలని కోరుతు ప్రధానమంత్రి కి లేఖలు రాస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మాజీ ప్రధానమంత్రి దేవగౌడ్ ఒక
అడుగు ముందుకువెళ్ళి వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బి.సి. బిల్లు అంశాన్ని ప్రధాన
ఎజెండాగా తీసుకుంటామని హామీ ఇచ్చారు, సెప్టెంబర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలనీ ప్రతిపక్షాలు బి.సి. నాయకులను కోరాయి. రాజకీయ రిజర్వేషన్లపై పోరటం చేయడానికి బి.సి ప్రజలు వీధుల్లోకి రావాలని రాజకీయ పార్టీలు బి.సి.నాయకులను కోరారు. ధర్నాలు,ప్రదర్శనలతో పాటు రాష్ట్రబంద్ లు జరిపితేనే కేంద్రం దిగివస్తుందని రాజకీయ పార్టీలు బి.సి.నాయకులకు సూచినట్టు కృష్ణయ్య తెలిపారు. హర్యానాలో జాట్ లు, రాజస్తాన్ లో గుజ్జర్లు, మహారాష్ట్రలో మరాఠా లు గుజరాత్ లో పటేళ్ళు జరిపినట్టుగా బి.సి లు మిలిటెంట్ ఉద్యమాలు చేయాలని అప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని తాము కలిసిన పలు రాజకీయపార్టీల నేతలు పేర్కొన్నారని ఆయన తెలిపారు. గత వారంరోజులుగా ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమాలతో పాటు ప్రధానితో పాటు పలువురు కేంద్రమంత్రులు, అలాగే ప్రతిపక్షనేతలతో భేటీ అయిన వారిలో బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ర్యాగకృష్ణయ్య, తెలంగాణా రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షడు ఎర్ర సత్యనారాయణ, గుజ్జు కృష్ణ, ఉపాధ్యక్షులు. గుజ్జ.రమేష్, కోట్ల.శ్రీనివాస్, యస్.రామలింగం గద్దంనరసింహాతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటనతో సర్కారుపై దూకుడు పెంచిన విపక్షాలు

- ఎస్పీపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు వ్యూహం
- ఐక్యపోరాటానికి సిద్ధం
- 15న ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేదర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష
- 22న రాష్ట్రపతితో భేటీకి నిర్ణయం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై జరిగిన దాడి ఘటనపై ఐక్య పోరాటానికి విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ ఘటనను జాతీయ స్థాయికి తీసుకెళ్లటంలో విపక్షాలు కొంతమేరకు సక్సెస్ అయ్యాయి. ఇంకా ఈ వ్యవహాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. నేరెళ్ల ఘటనపై గవర్నర్ నుంచి రాష్ట్రపతి వరకు అందరికీ ఫిర్యాదుచేశాయి. దీంతోపాటు తెలంగాణలో గ్రామ స్థాయిలో నెలకొన్న పరిస్థితులపై పాదయాత్ర చేయాలని ప్రతిపాదించాయి. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టేందుకు విపక్షాలు ఉమ్మడిగా వ్యూహరచన చేస్తున్నాయి.



రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై పోలీసులు చూపిన ప్రతాపం ఘటన రాజకీయంగా ఇంకా ప్రకంపనలు
సృష్టిస్తూనే ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్న విపక్షాలు ఇప్పుడు ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నాయి. నేరెళ్ల ఘటనపై హైదరాబాద్‌లో టీడీపీ ఏర్పాటు చేసిన చాయాచిత్ర ప్రదర్శనను విపక్ష నేతలు తిలకించారు. ఆ తర్వాత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉమ్మడి కార్యాచరణపై చర్చించారు. నేరెళ్ల ఘటనపై ఈనెల 15న ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేదర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. అలాగే గవర్నర్ నరసింహన్, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. ఈనెల 22న రాష్ట్రపతిని కలిసిన వినపతి పత్రం అందించాలని ప్రతిపాదించారు. మొత్తం మీద నేరెళ్ల ఘటనతో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ ఉక్కిరి బిక్కిరి చేస్తన్న విపక్షాలు.. దీనిని అన్ని విధాల తమకు అనుకూలంగా మార్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో వేచి చూడాల్సిందే!.

ఇకపై ఓయూ దూరవిద్య అడ్మిషన్లన్నీ ఆన్‌లైన్‌లోనే !

-వీసీ గోపాల్‌రెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ)లోని అన్ని కోర్సుల ప్రవేశాలు ఇకపై ఆన్‌లైన్‌లోనే జరుగనున్నాయి. దీనికి సంబంధించిన పోర్టల్‌ను ఉస్మానియా యూనివర్సిటీ గెస్టిహౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శిరందాస్ రామచంద్రం, సీడీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ చింత గణేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ లింబాద్రి తదితరులు శనివారం ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి అన్ని అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారానే నిర్వహిస్తామని తెలిపారు.

ఈ దిశగా గత రెండేళ్ల నుంచి శ్రమిస్తున్నామని, ఈ ఏడాది నుంచి పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని చెప్పారు. విద్యార్థి రిజిస్ట్రేషన్ నుంచి అడ్మిషన్లు, పరీక్షా ఫీజు చెల్లించడం, ఇతర కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్ ద్వారానే నిర్వహిస్తామని అన్నారు. పీజీఆర్ఆర్‌సీడీఈ ద్వారా వివిధ యూజీ, పీజీ, పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని కోర్సులకు ఈ నెల 16వ తేదీ నుంచి ఆన్‌లైన్ ప్రవేశాలు ప్రారంభిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఊరూరా ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో ఇక గ్రామాల నుంచి సైతం విద్యార్థులు నేరుగా తమకు నచ్చిన కోర్సుల్లో చేరవచ్చని వివరించారు. అయితే ప్రవేశ ప్రక్రియలో భాగంగా ఈ ఏడాది మాత్రం ఒకసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పీజీఆర్ఆర్‌సీడీఈ కార్యాలయానికి రావలసి ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి ఆ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను సైతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్టడీ సెంటర్లలోనే చేపడతామని చెప్పారు. ప్రత్యేక పోర్టల్ ద్వారా విద్యావిషయ ప్రణాళిక, పరీక్షా ఫీజు చెల్లింపు, పరీక్షా తేదీల వివరాలు, ఈ - లర్నింగ్ మెటీరియల్ తదితర అన్ని అంశాలను సులువుగా విద్యార్థులకు చేరవేయవచ్చని అభిప్రాయపడ్డారు.

అధ్యాపకులను ఈ మెయిల్స్ ద్వారా సంప్రదించి తమ సందేహాలను నివృాఎత్తి చేసుకునేందుకు కూడా ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు. ఆన్‌లైన్ విధానం ద్వారా ఎక్కువ మంది దూరవిద్య ద్వారా చదువుకునేందుకు ఆసక్తి చూపుతారని అన్నారు. భవిష్యత్తులో దూరవిద్య ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
దూరవిద్యలో కూడా సీబీసీఎస్, సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టేందుకు త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, ఆ దిశగా ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పారు. అనుమతులు లేని కోర్సులను నిలిపివేశామని, వాటికి తిరిగి అనుమతులు పొందేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభించామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏవైనా సందేహాలుంటే నివృాఎత్తి చేసుకునేందుకు హెల్ప్ డెస్క్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పీజీఆర్ఆర్‌సీడీఈ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ శివరాజ్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావు, సీడీఈ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ఆర్ గిరిధర్, పీఆర్‌వో డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అస్కారంలేని మోడీ పాలన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలన అవినీతి లేకుండా సాగుతోందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం నగరంలోని నెక్లెస్ రోడ్‌లో తిరంగా యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, బీజేఎల్పీనేత కిషన్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ మోదీ నేతృత్వంలో దేశం పురోగతిపథంలో దూసుకువెళ్తోందన్నారు. గత మూడేళ్లలో ఒక్క అవినీతి కుంభకోణం జరగలేదన్న ఆయన, గత యూపీఏ సర్కార్ హయాంలో కుంభకోణాలకు కొదవ లేదని ఎద్దేవా చేశారు. దేశభక్తి ప్రతి పౌరునికి నరనరాన ఉండాలన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ధనికులు, పేదల మధ్య అంతరాలు తొలగాలని, తెలంగాణ విమోచన దినానికి మతం రంగు పులిమి అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. బీజేఎల్పీనేత కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాలకు అందటం లేదని, మోదీకి వస్తున్న మంచిపేరును సహించలేక చైనా కుట్రలు పన్నుతోందని విమర్శి చారు.

ఇక మల్లన్నసాగర్ నిర్మాణం అవసరం లేదా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీరాంసాగర్ పునరుజ్జీవం ఆలోచన తనదన్నట్టుగా ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడాతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. మల్లన్నసాగర్ నుంచి ఎక్కడికైనా నీళ్లు తీసుకెళ్లొచ్చన్న కేసీఆర్, కొత్తగా పునరుజ్జీవ పథకం ఎందుకు చేపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇక మల్లన్నసాగర్ అవసరం లేదని భావిస్తున్నారా? అని శశిధర్‌రెడ్డి ప్రశ్నిం చారు. మూడున్నరేళ్లైనా ఒక్క ప్రాక్టుకూ జాతీయహోదా సాధించలేదంటూ ఆయన కేసీఆర్‌పై మండిపడ్డారు. అసెంబ్లీలో సాగునీటిరంగంపై ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఎస్సారెస్పీ పునరుజ్జీవనపథకం గురించి ప్రస్తావించలేదని గుర్తు చేశారు.

ప్రాజెక్టుల రీడిజైన్ ద్వారా దేశానికే సీఎం కేసీఆర్ ఆదర్శం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోషల్ సైంటిస్ట్ మాదిరిగా చూస్తున్నరని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోచంపాడు సభతో కేసీఆర్ పట్ల మరోసారి ప్రజావిశ్వాసం రుజువైందన్నారు. ప్రాజెక్టుల రీ-డిజైన్ తో కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కాంగ్రెస్ హయాంలో జేబులు నింపుకోవడానికే ప్రాజెక్టుల డిజైన్ చేశారన్న కర్నె ప్రభాకర్, కోర్టుల్లో కేసుల ద్వారా కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకుంటోందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తమ వైఖరిని మానుకుని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ నేతల తీరు వంద ఆవులను తిన్న పులి గోయజ్ఞం చేసినట్లున్నదని ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో 3 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరందని గుర్తు చేశారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బీడు భూములన్నీ పొలాలుగా మారాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు దగ్గర సంబంధమన్నదని ఆయన, శ్రీరాంసాగర్ రైతుల కష్టాలను సీఎం దగ్గర నుంచి చూశారన్నారు. దక్షిణ తెలంగాణ పై కాంగ్రెస్ నేతలు కపట ప్రేమను చూపిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన పాపాలకు ఆపార్టీ నేతలు క్షమాపణ చెప్పాకే పాదయాత్రలు చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి అని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోటి ఎకరాలకు నీరందించడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. గతంలో ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకున్నారని మంత్రి తెలిపారు. ప్రాణహితకు పర్మిషన్లు లేకుండానే కాల్వలు తవ్వారన్నారని విమర్శించారు. మేడిగడ్డ దగ్గరే నీటి లభ్యత ఎక్కువగా ఉంటుందని, అందుకేశ్వరం ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రీడిజైన్ చేశారన్నారు. తెలంగాణ ను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ కృషి చేస్తుంటే, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు విమర్శలు మానుకోవాలని, కాంగ్రెస్ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత 13 లక్షల ఎకరాలకు పైగా నీళ్లివడం జరిగిందన్నారు. ఈ వర్షాకాలంలో 255 టీఎంసీల నీళ్లు ప్రాణహిత నుంచి సముద్రంలో కలిశాయని అన్నారు. గోదావరి బేసిన్ లో చుక్కనీరు శ్రీరాంసాగర్ కు రాలేదని తెలిపారు. రైతులు పచ్చగా ఉంటే కాంగ్రెస్ ఓర్వలేకపోతున్నదన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవంతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ సస్యశ్యామలం అవుతుందన్నారు. వట్టిపోయిన ప్రాజెక్టులకు జలకళ తెచ్చేందుకు పభ్రుత్వం కృషి చేస్తున్నదన్నారు.

అటవీబ్లాక్‌ల అభివృద్ధికి మరింత కృషి



హైదరాబాద్, మేజర్‌న్యూస్:దేశంలో ఏ నగరానికీ లేని ప్రత్యేకతలు హైదరాబాద్ కు ఉన్నాయన్నాని రాష్ట్ర అటవీశాఖమంత్రి జోగురామన్న తెలిపారు. హైదరాబాద్ పరిసరాల్లో సుమారు 99 పార్కులు ఉన్నాయని చెప్పారు. నగరంలోని వనస్థలిపురంలో ఉన్న జింకల పార్కును మంత్రి జోగు రామన్న సందర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ హైద్‌రాబాద్ చుట్టూ పచ్చదనాన్ని పెంచి, అటవీ బ్లాకులను మరింత అభివృద్ధి చేయా లన్న సీఎం కేసీఆర్ ఆదేశాలతో పార్కులలో పర్యటిస్తున్నానని తెలిపారు.
గత పాలకులు హైదరాబాద్‌కు సౌకర్యాల కల్పనను విస్మరించారని విమర్శించారు. స్వచ్ఛమైన వాతావరణం, కుటుంబాలతో సహా సేదతీరేందుకు వీలుగా పార్కులను తీర్చిదిద్దుతామని చెప్పారు. రూ. 100 కోట్లు ఖర్చు చేసైనా పార్కులను అభివృద్ధి చేయాలన్నదే సీఎం సంకల్పమన్నారు.

అటవీ భూములను ఆక్ర మణల నుంచి కాపాడి అభివృద్ధి చేస్తామన్నారు. పార్కుల దగ్గర ఉన్న చెత్త డంపి ంగ్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ లో ఆహ్లాదకరమైన వాతావ రణం ఏర్పాటే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతనిచెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీ ఎల సమన్వయంతో ఈ కార్యక్రమాలన్నీ త్వరలోనే పూర్తిచేస్తామని జోగురామన్న తెలిపారు.



దేశంలోనే జేఎన్టీయూహెచ్ నెంబర్ వన్ అవ్వాలి: కడియం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశంలోనే జేఎన్టీయూ హైదరాబాద్ నెంబర్ వన్ స్థానంలో నిలవాలని ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి ఆకాంక్షించారు. ఆయన శనివారంనాడు నగరంలోని కూకట్ పల్లిలో ఉన్న జేఎన్టీయూలో నూతనంగా ఏర్పాటు చేసిన పీజీ బాయ్స్ హాస్టల్ ను ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత మాట్లాడుతూ యూనివర్సిటీ తెలంగాణ లో నెంబర్ వన్ అయితే సరిపోదు.. దేశంలో నెంబర్ వన్ కావాలన్నారు. ఐఐటీ, నిట్ ల సరసన జేఎన్టీయూ నిలవాలని చెప్పారు. ఐఐటీ, నిట్ లతో విద్యల్లో, వసతుల్లో, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పోటీ పడాలన్నారు. ఇది పేపర్ లెస్ యూనివర్సిటీ కావాలని.. పూర్తిగా ఆన్ లైన్ సర్వీసులు ఉన్న యూనివర్సిటీగా మారాలని ఆకాంక్షించారు. ఏడాది లోగా అన్ని సర్వీసులను ఆన్ లైన్ చేసే విధంగా యూనివర్సిటీ ప్రయత్నం చేయాలని చెప్పారు. అన్ని వసతులతో దాదాపు 600 మంది విద్యార్థులు ఉండే విధంగా భవనాన్ని నిర్మించడం ఎంతో సంతోషకరమని కడియం అన్నారు. సరైన వసతులు లేని ప్రైవేట్ కాలేజీలకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. నకిలీ సర్టిఫికెట్లకు చెక్ పెట్టామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు

ఉపపోరులో విజయం ఎవరిదో !

- ఇరు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా ఉప ఎన్నిక
- భారీగా బలగాలను మోహరించిన ఇరుపక్షాలు
- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న అధికార పార్టీ
- విజయం కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్న ప్రతిపక్షం
- నంద్యాలలోనే ప్రచారంలోనే కేబినెట్ మంత్రులు
- అభ్యర్థుల విజయంపై పందేల జోరు
- త్వరలో ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు





నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నిక ఇరుపార్టీలో కలవరం పుట్టిస్తోంది. ఇరు పార్టీలకు ఈ ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారడంతో అందరూ ఈ ఎన్నికల్లో విజయంపై దృష్టి సారించారు. నంద్యాలలో మూడు రోజులు పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఇక కేబినెట్ మంత్రుల్లో చాలామంది అక్కడే మకాం వేసి అధికార పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నారు. మరోవైపు ఈ ఎన్నికల్లో విజయంపై పందాలు కూడా జోరందుకున్నాయి. మరోవైపు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ప్రచారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో నంద్యాల పర్యటనకు వెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

నంద్యాల ఉప ఎన్నిక రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. ఒకే ఒక శాసనసభ స్థానానికి జరుగుతున్న ఎన్నిక అయినప్పటికీ అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. మరో ఐదేళ్ల నెల్లలో సాధారణ ఎన్నికలను జరగనున్న నేపథ్యంలో నంద్యాలలో సానుకూల ఫలితాన్ని రాబట్టాలన్న లక్ష్యంతో రెండు పార్టీలు బలగాల్ని మోహరించాయి. ఏఒక్క అవకాశాన్నీ వదలకుండా గత కొద్ది వారాలుగా ఎన్నికల సన్నాహాల్లో మునిగి తేలుతున్నాయి. అధికార తెలుగుదేశం ముందు నుంచీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఎన్నికలపై ప్రభావం చూపగలిగిన నాయకుల్ని పార్టీలో చేర్చుకుంది. నోటిఫికేషన్‌కి కాస్త ముందు నుంచే మంత్రులు, సీనియర్ శాసనసభ్యులకు ఎన్నికలకు సంబంధించిన నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించింది. దీటుగా ప్రధాన ప్రతిపక్షమైన వైకాపా సర్వశక్తులూ ఒడ్డుతోంది. స్వయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ అక్కడ 13రోజుల పాటు మకాం వేసి విస్తృత రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక ఉప ఎన్నికకు పార్టీ అధ్యక్షుడే స్వయంగా ఇన్ని రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తుండటం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఉప ఎన్నిక జరుగుతున్న తీరుపై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టి కేంద్రీకృతమైంది. నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల పట్టణం, నంద్యాల గ్రామీణం, గోస్పాడు మండలాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 2,18858 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 1,11,018మంది కాగా పురుషులు 1,07,778 మంది ఉన్నారు. ఇందులో పట్టణ ఓటర్లు 1,44,575 మంది కాగా గ్రామీణ ఓటర్లు 74,283 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో 238 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కాగా వాటిలో 110 కేంద్రాలను సున్నితమైనవిగా గుర్తించారు.

అభివృద్ధి జపం చేస్తున్న అధికార పార్టీ...

గత ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో అత్యధిక స్థానాల్ని సాధించలేక పోయినప్పటికీ ఆ తరువాత వివిధ రాజకీయ పరిణామాలతో వైకాపా నుంచి ఏకంగా అయిదుగురు శాసనసభ్యులు చేరడంతో పార్టీపరంగా తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుంది. దీన్ని మరింత పటిష్టం చేసుకోవడానికి ఉప ఎన్నిక అవకాశమిచ్చింది. కొద్దివారాల ముందు నుంచీ ఇందులో విజయం సాధించటానికి పక్కా కసరత్తు చేసింది. రెండు సార్లు నంద్యాలలో పర్యటించిన సీఎం చంద్రబాబు ఏకంగా రూ.1,500కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణ చరిత్రలో ఈ స్థాయిలో పనులు జరగటం గతంలో ఎప్పుడూ ఎరుగనిది. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారుల వెడల్పు నుంచి రికార్డు స్థాయిలో ఒకేసారి 13,000పక్కా ఇళ్ల నిర్మాణం వరకు వివిధ పనులు చేపట్టారు. రానున్న ఏడాది కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని భరోసా ఇస్తూ... తెదేపా ప్రచారం సాగిస్తోంది. ఉప ముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణమూర్తితో పాటు మరో అయిదుగురు మంత్రులు ఇక్కడే మకాం వేసి గెలుపు బాధ్యత తీసుకున్నారు. వీరి వ్యూహాలకు అనుగుణంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 25 మంది ఎమ్మెల్యేలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. భూమా నాగిరెడ్డి మరణంతో సానుభూతికి తోడు అభివృద్ధికిచ్చిన నిధులు విజయానికి దోహదపడతాయని భావిస్తున్నారు. భాజపాతో పొత్తుతో కిందటి ఎన్నికల్లో కాస్త దూరమయ్యారని భావిస్తున్న మైనార్టీలను ఆకర్షించటానికి మాజీ మంత్రి ఫరూక్‌కి శాసనమండలి సభ్యత్వం ఇవ్వగా మైనారిటీ నేత నౌమన్‌కి ఉర్దూ అకాడమీ ఛైర్మన్ పదవి కట్టబెట్టారు. మరో మైనార్టీ విద్యాసంస్థల అధినేత ఇంతియాజ్ అహ్మద్‌ని పార్టీలో చేర్చుకున్నారు.

ప్రభుత్వం ప్రతిపక్షం విమర్శల జోరు...

ప్రధాన ప్రతిపక్షమైన వైకాపా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. ఎన్నికల ప్రణాళికను అమలు చేయడం లేదంటూ విరుచుకుపడుతోంది. స్వయంగా పార్టీ అధ్యక్షుడు జగనే ప్రచారానికి నాయకత్వం వహిస్తున్నారు. సీఎం చంద్రబాబుపై పరుషంగా, పదునుగా విమర్శలు సంధిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం నుంచి తాఖీదులు అందుకున్నా తీవ్రమైన ప్రతి విమర్శలకు తావిస్తున్నా వెరవకుండా అదే ఒరవడి కొనసాగిస్తున్నారు. ఈ స్థానాన్ని తమ సిట్టింగ్ సీటుగా పరిగణిస్తూ ఉప ఎన్నికల్లో విజయమే రానున్న సాధారణ ఎన్నికల విజయానికి తొలిమెట్టుగా భావిస్తున్నారు. తెదేపా వైపు మైనారిటీలు మొగ్గు చూపకుండా శాసనమండలికి నంద్యాల నుంచి ఒక మైనార్టీకి అవకాశమిస్తామని హామీ ఇచ్చారు. 13 రోజుల విస్తృత ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామాన్నీ, ప్రతి వార్డునూ కనీసం ఒకసారైనా చుట్టి వచ్చేలా ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. పార్టీకి మద్దతుగా నిలుస్తున్న వర్గాలు, శిల్పా మోహనరెడ్డికి నియోజకవర్గంలో ఉన్న పరిచయాలు విజయానికి దోహదపడుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి మైనార్టీ వర్గానికి చెందిన అబ్దుల్ ఖాదర్ బరిలో నిలిచారు. ఈ వర్గం ఓటుపై ఇది ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరం.

మారిన రాజకీయ సమీకరణాలు...

2014 సాధారణ ఎన్నికల్లో వైకాపా తరపున విజయం సాధించిన భూమా నాగిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఈ ప్రాంత రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఆయనపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కేవలం 3,600ఓట్ల తేడాతో ఓడిన మాజీ మంత్రి శిల్పా మోహనరెడ్డికి ఈ పరిణామం మింగుడుపడలేదు. ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. భూమా నాగిరెడ్డి ఆకస్మిక మరణంతో శిల్పా మోహన్‌రెడ్డితో పాటు భూమా నాగిరెడ్డి అన్న కుమారుడు బ్రహ్మానందరెడ్డి కూడా ఇక్కడ నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున బరిలో నిలవాలని ప్రయత్నించారు. వీరిద్దరి మధ్య రాజీ కుదర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దీనికి మోహన్‌రెడ్డి వైకాపాలో చేరడంతో ప్రతిష్ఠాత్మక పోరుకు తెరలేచింది.

రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న బెట్టింగ్‌లు...

వచ్చే 2019 ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ ఉప ఎన్నికలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమదే విజయమని ధీమాగా ఉన్నా ఇరుపార్టీల నేతలు మాత్రం లోలోన మదన పడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ఇరుపార్టీలకు కొంత ఇబ్బంది కావడంతో విజయం ఎవరిని వరిస్తుందో అన్నది ఓటరు చేతుల్లోనే ఉంది.

నంద్యాలలో టీడీపీ విజయం తథ్యం

ఏపీ సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు



నంద్యాల, సూర్య ప్రధాన ప్రతినిధి : సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కాలవ శ్రీనివాసులు శనివారం ఉదయం నంద్యాల ఉప ఉన్నికల్లో భాగంగా స్థానిక 20 వ వార్డు లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాలవ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డలను ఆశీర్వదించాలని, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. నంద్యాల పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబుకు నంద్యాల ప్రజలపై ఎనలేని అభిమానం ఉందని, ఇక్కడి అన్ని వర్గాలనూ ఆదుకోవడానికి సీఎం కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ప్రచారంలో తెలుగుదేశం నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే సాంబశివ రావు, గుమ్మఘట్ట జెడ్పీటీసీ పూల నాగరాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి పారుదలపై జగన్ మాట్లాడడమా?



విజయవాడ, సూర్యబ్యూరో : జగన్ తండ్రి కాలువల్లో అవినీతి సొమ్ము పరిచారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన జలవనరుల శాఖ కార్యాలయం విజయవాడలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, జగన్‌కు క్యూసెక్కులకు, టీఎంసీలకు తేడా తెలియదని, ఆయన తండ్రి కాలువల్లో అవినీతి సొమ్ము పరిచారని మేము నీళ్లు పారిస్తున్నామన్నారు. సాక్షి పత్రిక, ఛానల్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. సీఎం పై జగన్ వ్యాఖ్యలు సుమోటోగా తీసుకోవాలన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఎలాంటి నిర్మాణాత్మక పాత్ర పోషించారో చెప్పాలని ప్రశ్నించారు. పట్టిసీమతో రైతులు పంటలు పండించుకుంటున్నారని, పట్టిసీమపై ఒక్కసారైనా మాట్లాడలేని ప్రతిపక్ష నేత ఉండటం శోచనీయమన్నారు. పోలవరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందని అన్నారు. నంద్యాల అరచకత్వానికి అభివృద్ధికి మధ్య పోటీ జరుగుతుందని ఆయన అభివర్ణించారు.

త్యాగజనుల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్



తెనాలి, సూర్య ప్రధాన ప్రతినిధి : త్యాగజనుల ఫలితం కారణంగా దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. తెనాలిలో శనివారం జరిగిన అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్నారు. మార్కెట్ సెంటర్ నుంచి ఎన్.సి.సి విద్యార్థులతో కలిసి ర్యాలీలో వెళ్లి రణరంగం సెంటర్లలోని అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ త్యాగజనులను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక,గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనంద్ బాబు, పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

కృష్ణమ్మకు ప్రత్యేక నిత్యహారతి



విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణమ్మకు నిత్యహారతి ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమం వద్ద నవహారతి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటుచేశారు. దుర్గగుడి ఆధ్వర్యంలో 365 మంది మహిళలతో ప్రదర్శన, ప్రత్యేక నిత్యహారతి కార్యక్రమం ఏర్పాటుచేశారు. నృత్యాలు, కోలాటాలతో దుర్గామాతకు కళాకారిణులు పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సరళంగా ఇసుక విధానం

- ఇసుకపై ప్రత్యేక పాలసీకి రంగం సిద్ధం
- లోడింగ్, రవాణా, అన్‌లోడింగ్‌కు ఒకే ధర
- పట్టణాలు, నగరాలపై ప్రత్యేక దృష్టి
- లారీలపై పోలీసు అజమాయిషీకి చెక్
- రాష్ట్ర సరిహద్దులకే నియంత్రణ పరిమితం
- ఖాళీ స్థలాల్లో ఇసుక నిల్వ చేస్తే కేసులు
- ఇసుక ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం
- అధిక మొత్తం అడిగితే రెండేళ్ల జైలు, 2లక్షలు జరిమానా
- ఏపీ గనుల శాఖ మంత్రి సుజయ కృష్ణ రంగారావు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక విధానం సరళతరం కానుంది. ఇందుకోసం ప్రత్యేక పాలసీకి రంగం సిద్ధమైంది. రీచ్‌ల్లో ఇసుకను లారీలోకి లోడింగ్ చేయడానికి ఒక రేటు ఇవ్వాలి. దాన్ని నిర్మాణ ప్రాంతాలకు తరలించడానికి మరో రేటు చెల్లించాలి. అక్కడ అన్‌లోడింగ్ చేయడానికి మళ్లీ డబ్బు కట్టాలి. ఇలా అడుగడుగునా చేతి చమురు వదిలించుకుంటుంటే ఉచిత ఇసుక విధానంపై వినియోగదారులకు సదభిప్రాయం ఎలా వస్తుంది. సరిగ్గా ఇదే ఆలోచన ప్రభుత్వానికీ వచ్చింది. ఇటీవల జరిపిన ప్రజా సాధికార సర్వేలో ఉచిత విధానంపై 60శాతం మంది మాత్రమే సంతృప్తి వ్యక్తం చేయడానికి ఇదే కారణమనే అభిప్రాయానికి వచ్చింది. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని సరళీకరిస్తూ మరో ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు సిద్ధమైంది. ఇసుక ధరల వినియోగదారుల్లో అసంతృప్తిని నివారించాలంటే లోడింగ్, రవాణా, అన్‌లోడింగ్ అన్నింటికీ కలిపి ఒకే ధరను ఖరారు చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇసుక సాఫీగా లభ్యమైతే నిర్మాణ సంస్థలకు, సర్కారుకు ఎలాంటి తలనొప్పులూ ఉండవని భావిస్తోంది. ప్రభుత్వ ఖజానాకు చిల్లుపడుతున్నా లెక్క చేయకుండా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నా జిల్లా, స్థానిక యంత్రాంగాల పర్యవేక్షణ లోపం కారణంగా ఇసుక మాఫియా రీచ్‌లను ఆక్రమిస్తోంది. ఈ మాఫియా నీడను దాటుకుని బయటకు వచ్చే లారీలను పోలీసులు అడ్డగిస్తున్నారు. నిర్మాణ ప్రాంతాలకు ఇసుకను చేరవేస్తున్నట్లుగా ఆధారాలు చూపాలంటూ నిలదీస్తున్నారు. ఇసుక ఉచితమైనపుడు ఆధారాలెందుకని డ్రైవర్లు ప్రశ్నిస్తే లారీలను పోలీసు స్టేషన్లకు తీసుకువెళ్తున్నారు. అక్రమ రవాణా అంటూ కేసులు రాస్తున్నారు. లారీకి లక్ష నుంచి లక్షన్నర ఇవ్వాలంటూ కొందరు పోలీసులు సతాయిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ కారణంగానే ఉచిత ఇసుక విధానానికి మరక అంటుతోందని ప్రభుత్వం భావిస్తోంది. ఇటువంటి చర్యలతో ప్రభుత్వం సత్సంకల్పంతో చేసే పనులకూ ప్రజల్లో స్పందన రావడం లేదని, పైగా ఆక్రోశం వ్యక్తం అవుతోందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడైనా ఇసుక యథేచ్ఛగా వాడుకునే వెసులుబాటు ఉన్నప్పుడు పోలీసు ప్రమేయం అవసరం లేదని, ఇసుకను రాష్ట్ర సరిహద్దులు దాటకుండా నియంత్రిస్తే చాలని చెబుతోంది. రీచ్‌లలో మాఫియా పడగ లేకుండా, నిర్మాణ సంస్థలకు అవసరమైన సమయంలో ఇసుక చేరేలా సరళమైన విధానాన్ని రూపొందించాలని ఇటీవల సీఎంతో జరిగిన రివ్యూ సమావేశం తర్వాత గనులశాఖ నిర్ణయించింది.

ఇసుక ధరలు ఇక ఖరారు...

రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక ధరలను ఖరారు చేశామని మంత్రి సుజయకృష్ణ రంగారావు చెప్పారు. లోడింగ్, రవాణా చార్జీలు కలిపి ఖరారు చేసిన ఈ ధరల కంటే ఎక్కువ చెల్లించాలని ఎవరైనా డిమాండ్ చేస్తే పరిష్కార వేదిక టోల్‌ఫ్రీ నంబరు 1100కు ఫోన్ చేయాలని కోరారు. అధిక మొత్తాన్ని డిమాండ్ చేస్తే రెండేళ్ల జైలు, 2లక్షల వరకూ జరిమానా వేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో 294 ఇసుక రీచ్‌లు పనిచేస్తున్నాయని, మరో 186 రీచ్‌లను వేర్వేరు కారణాలతో మూసివేశామన్నారు. రాష్ట్రంలోని వివిధ రీచ్‌ల్లో 1,45,40,723 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని, ఇందులో 68,58,545 క్యూబిక్ మీటర్లను ఉచిత ఇసుక విధానం కింద వినియోగించుకోవచ్చని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం నూతన విధానం ఇలా: ఎలాంటి నిబంధనలూ, షరతులు లేకుండా ఉచిత ఇసుక విధానం సరళంగా ఉండాలి. నిర్మాణ ప్రాంతాల్లో మినహా ఖాళీ స్థలాల్లో కొండలా ఇసుకను నిల్వ చేసేందుకు వీల్లేదు. ఇలా నిల్వచేసే స్థల యజమానులపై గనులశాఖ చట్టం మేరకు కేసులు నమోదు చేయాలి. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల మధ్య రవాణా చార్జీలలో వ్యత్యాసం ఉంచాలి. అమరావతి, గుంటూరు, విశాఖ, విజయవాడ, తిరుపతి వంటి నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇసుక రవాణా సాఫీగా జరిగేలా చూడాలి. ఇసుక లారీలపై పోలీసు అజమాయిషీని నియంత్రించాలి. రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసు పహారా ఉండాలే తప్ప, నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో అవసరం లేదు. ఇసుక రవాణా విషయంలో జరిగే దౌర్జన్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై మాత్రం పోలీసులు కఠినంగా వ్యవహరించాలి.

ఇసుక ఉచితం అనే భావన కలిగిస్తాం...సుజయ కృష్ణ రంగారావు

రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నా ఇప్పటికీ కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించి ఇసుక ఉచితమే అనే భావాన్ని కలిగించేలా పాలసీని తీసుకొస్తాం. నగరాలు, పట్టణాలలో నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సామాన్యులకు కోరుకున్న వెంటనే ఇసుక లభ్యమయ్యేలా రవాణా వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే సరళమైన ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొస్తాం.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

- వరుస సెలవులతో భక్తుల కిటకట
- తిరుమలలో మరో నాలుగు రోజులు రద్దీయే!



(హైదరాబాద్, న్యూస్ నెట్‌వర్క్): తెలుగు రాష్ట్రాల లోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శ్రీశైలం, తిరుమల, కాణిపాకం, యాదాద్రి, భద్రాద్రి, అలంపూర్, మంత్రాలయం తదితర ఆలయాలకు భక్తుల తాకిడి తీవ్రమైంది. వరుసగా నాలుగు రోజులపాటు సెలవులు రావడంతో భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. ముఖ్యంగా తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. నాలుగు రోజుల పాటు వరుస సెలవుల నేపథ్యంలో యాత్రికులు అధిక సంఖ్యలో శ్రీవారి దర్శనానికి తిరుమలకు తరలివస్తున్నారు. ఆగస్టు 15న తిరుపతిలో రాష్ట్ర స్వాతంత్ర్య వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖులు తిరుమల, తిరుపతికి తరలివస్తున్నారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి రెండు కి.మీల మేర భక్తులు వరుసలో వేచి ఉన్నారు. శ్రీవారి ధర్మ దర్శనానికి 12గం.ల సమయం, దివ్య దర్శనానికి 3గం.లు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2గం.లు సమయం పడుతుందని అధికారులు తెలిపారు. తిరుమలలో అద్దె గదుల కొరత తీవ్రంగా ఉంది. మరో నాలుగు రోజుల పాటు యాత్రికుల రద్దీ కొనసాగనుంది. తిరుమల పరిసర ప్రాంతాలు యాత్రికులతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల రద్దీ నేపథ్యంలో శనివారం నాడు సాయంత్రం 6గంటల వరకు 67,541 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్టు తితిదే అధికారులు తెలిపారు. శనివారం సాయంత్ర నాటికి స్వామివారికి రూ.3.09 కోట్ల వరకు హుండీ ఆదాయం సమకూరినట్టు వెల్లడించారు. ఇదిలావుండగా కృష్ణమ్మకు నిత్యహారతి ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమం వద్ద నవహారతి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటుచేశారు. దుర్గగుడి ఆధ్వర్యంలో 365 మంది మహిళలతో ప్రదర్శన, ప్రత్యేక నిత్యహారతి కార్యక్రమం ఏర్పాటుచేశారు. నృత్యాలు, కోలాటాలతో దుర్గామాతకు కళాకారిణులు పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కర్నూలు జిల్లా బేతం చర్ల మండల పరిధిలోని రంగాపురం గ్రామ శివారులోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ మాసం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా వచ్చారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతులు నిర్వహించారు. జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రం భక్తుల తాకిడి అధికమైంది. వరుసగా సెలవులు, శ్రావణ మాసం పురస్కరించుకొని ఆధ్యాత్మికశోభతో శోభిల్లింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఏర్పాటు చేసిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తులు జరుపుకొన్నారు. ముందుగా భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉత్సవమూర్తులు, వరలక్ష్మీదేవి మూర్తులను ఉత్సవ వేదికపై ఆశీనం గావించారు. ఉత్సవమూర్తులకు శోడషోపచార పూజలు చేశారు. వ్రతం నిర్విఘ్నంగా జరగాలని ముతెదువులతో మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం శ్రీసూక్త విధానంలో వ్రతకల్ప పూర్వకంగా శోడషోపచార పూజలు నిర్వహించారు. వరసుగా నాలుగు రోజులు సెలవులు కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి ఆలయానికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. అధిక సంఖ్యలో భక్తులు యాదాద్రి నరసింహ స్వామిని దర్శించుకుంటున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. శ్రావణ మాసంలో స్వామి వారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సామూహిక లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన పూజలు మంత్రముగ్ధులను చేశాయి. అమ్మవారిని ఆరాధించిన అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టత ఆకట్టుకుంది. వైష్ణవ సంప్రదాయం మేరకు విష్వక్సేన పూజ చేసి పుణ్యాహ వాచనం నిర్వహించి కంకణ ధారణ జరిపారు. కన్యాదానం నిర్వహించి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రధారణ రామయ్యకు యజ్ఞోపవీత ధారణ జరిపారు. నిత్యకల్యాణంలో భాగంగా మాంగళ్యధారణ కదురమణీయంగా నిర్వహించి తలంబ్రాల వేడుకను పరమానందంగా జరిపారు. దర్బారు సేవ తన్మయత్వంలో ముంచెత్తింది. బంగారు తులసి పూజలు జరిపించినట్లు ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. నేటి నుంచి ఈ నెల 19 వరకు చిత్రకూట మండపంలో ద్వితీయ శ్రీ మధ్భాగవత సప్తాహం జరుగుతుందని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

"ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ సెక్టార్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చొరబడ్డారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం సైనికాధికారుల వద్ద ఉన్నా సరిహద్దు భద్రతా దళాలకు సరైన సమయంలో చేరలేదు. దాంతో అయోమయ స్థితిలో అటుగా వెళ్లిన సరిహద్దు భద్రతా దళాలకు చెందిన ఏడుగురు అసువులు బాశారు. అదే విధంగా పంజాబ్ రాష్ట్రంలోని పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై పాకిస్తాన్ ముష్కరులు దాడి చేసినపుడు కూడా ఇలానే జరిగింది. స్థానిక పోలీసులు, వైమానిక దళాలు, సాయుధ బలగాల మధ్య సరిగా సమాచార వ్యవస్థ లేనందున అపార నష్టం వాటిల్లింది. వైమానిక స్థావరంపై ఉగ్రవాదులు దాడి చేసిన కారణంగా దేశం పరువు ప్రతిష్టలు మంటకలిసిపోవడమే కాకుండా ఎంతో విలువైన ఏడుగురు జవాన్ల ప్రాణాలు పోయాయి. చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. భద్రతాదళాల మధ్య సమాచార మార్పిడి సక్రమంగా జరగకపోవడం వల్ల దేశానికి భారీగానే నష్టం వాటిల్లుతున్నది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఈ సమీకృత సమాచార వ్యవస్థను రూపొందించారు."

సరికొత్త భద్రతా వ్యవస్థ

శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న పురోగతి క్షేత్ర స్థాయిలో వినియోగపడినపుడే దానికి సార్థకత ఒనగూరుతుంది. శాస్త్రవేత్తలు ఎంతో శ్రమపడి చేసే కొత్త ఆవిష్కరణలు ప్రజాహితానికి చేరకపోతే ఆయా రంగాల్లో సాధించిన ప్రగతి నిరర్థకమౌతుంది. ఈ సూత్రం అన్ని రంగాలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో దేశం ఎంతో ముందుకు వెళ్లింది. సమాచార సాంకేతిక రంగం అభివృద్ధి సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఇంతటి మార్పులను దేశ భద్రతకు అనుగుణంగా వినియోగించుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసింది. అదే సమీకృత రక్షణ సమాచార వ్యవస్థ ఏర్పాటు. రక్షణ శాఖ మంత్రి మనోహర్ పారికర్ ఈ అధునాతన వ్యవస్థను ఇటీవల ప్రారంభించారు. ఇది ఒక వినూత్న ప్రయోగంగా చరిత్రలో నిలిచిపోనున్నదనడంలో సందేహం లేదు. దేశ రక్షణలో అనునిత్యం తలమునకలై ఉండే త్రివిధ దళాలు అంటే పదాతిదళం, నావికాదళం, వైమానిక దళం ఇప్పటి వరకూ ఎవరి సమాచార వ్యవస్థలను వారు వినియోగించుకుంటున్నారు. త్రివిధ దళాల సమాచార వ్యవస్థలన్నీ అత్యున్నత స్థాయిలో సమీక్ష జరుగుతుంది తప్ప క్షేత్ర స్థాయిలో అది ప్రతిఫలించడం లేదు. చాలా వరకూ ఎవరి దళం నుంచి వచ్చే సమాచారం ఆ దళాల అధిపతి వరకూ చేరుతుంది తప్ప పక్క దళాలకు వెళ్లదు. ఈ కారణంగా క్షేత్ర స్థాయి నుంచి ఎవరికి వారుగా సమాచారాన్ని సేకరించుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీనివల్ల ఎంతో సమయం, డబ్బు కూడా వృథా అవుతుంటాయి. పైగా ఏదైనా ఒకే అంశంపై త్రివిధ దళాలు పని చేయాల్సి వస్తే ఒకే సమాచారం మూడు కోణాల్లో సేకరించి విశ్లేషించుకోవాల్సి ఉంటుంది. త్రివిధ దళాలకు తోడు సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ లాంటి దళాలు కూడా ఉంటాయి. రక్షణ వ్యవహారాలకు సంబంధించి ఉండే నిఘా వ్యవస్థ కూడా ఈ మూడు విభాగాలుగానే పని చేస్తుంటుంది. ఇదంతా దేశ రక్షణకు ఎంతో అవసరం. అయితే కొన్ని క్షేత్ర స్థాయి విషయాలను త్రివిధ దళాలతో పాటు ఇతర భద్రతా దళాలు కూడా పంచుకోవాల్సి వస్తుంది. ఇక్కడే ఇబ్బంది ఎదురవుతుంటుంది.

చాలా సందర్భాలలో సరైన సమాచారం లేక క్షేత్ర స్థాయి భద్రతా దళాల్లో అయోమయ పరిస్థితి నెలకొని ఉంటున్నది. అత్యున్నత స్థాయిలో సమీక్ష చేసే సమాచారం మార్పిడి జరిగితే తప్ప క్షేత్ర స్థాయిలో ఉండే భద్రతా సిబ్బందికి ఆదేశాలు అందని విచిత్ర పరిస్థితి అప్పుడప్పుడు ఎదురవుతుంటుంది. గతంలో ఇంత స్థాయిలో భద్రతా సవాళ్లు లేనపుడు ఫర్వాలేదు కానీ ఇప్పుడు ప్రతి రోజూ సవాళ్లు ఎదురవుతూనే ఉంటున్నాయి. అటు చైనా నుంచి ఇటు పాకిస్తాన్ నుంచి సరిహద్దుల్లోకి చొరబాట్లు క్రమం తప్పకుండా ఉంటూనే ఉన్నాయి. వీటికి తోడు దేశంలోకి చొచ్చుకువస్తున్న ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల కారణంగా శాంతి భద్రతల పరిస్థితికి తరచూ విఘాతం కలుగుతున్నది. వీటన్నింటికీ పరిష్కారం పూర్తిగా కాకపోయినా పాక్షికంగానైనా చూపించేందుకు ఈ సమీకృత రక్షణ సమాచార వ్యవస్థ ఉపకరిస్తుంది.

ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ సెక్టార్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చొరబడ్డారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం సైనికాధికారుల వద్ద ఉన్నా సరిహద్దు భద్రతా దళాలకు సరైన సమయంలో చేరలేదు. దాంతో అయోమయ స్థితిలో అటుగా వెళ్లిన సరిహద్దు భద్రతా దళాలకు చెందిన ఏడుగురు అసువులు బాశారు. అదే విధంగా పంజాబ్ రాష్ట్రంలోని పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై పాకిస్తాన్ ముష్కరులు దాడి చేసినపుడు కూడా ఇలానే జరిగింది. స్థానిక పోలీసులు, వైమానిక దళాలు, సాయుధ బలగాల మధ్య సరిగా సమాచార వ్యవస్థ లేనందున అపార నష్టం వాటిల్లింది. వైమానిక స్థావరంపై ఉగ్రవాదులు దాడి చేసిన కారణంగా దేశం పరువు ప్రతిష్టలు మంటకలిసిపోవడమే కాకుండా ఎంతో విలువైన ఏడుగురు జవాన్ల ప్రాణాలు పోయాయి. చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. భద్రతాదళాల మధ్య సమాచార మార్పిడి సక్రమంగా జరగకపోవడం వల్ల దేశానికి భారీగానే నష్టం వాటిల్లుతున్నది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఈ సమీకృత సమాచార వ్యవస్థను రూపొందించారు. సైన్యంలోని అన్నిదళాలకు ప్రత్యేకమైన కమాండ్, కమ్యూనికేషన్, ఇంటెలిజన్స్ నెట్‌వర్క్‌లు సమర్థంగా పని చేస్తూనే ఉన్నాయి. అయితే వాటి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల భద్రతాదళాల శ్రమ అధికమౌతున్నది. అదే విధంగా దేశంలో ఏ మూలనైనా ఏదైనా అత్యవసర ఉపద్రవం ఏర్పడితే బలగాలను ఒక చోటి నుంచి మరొక చోటికి పంపేందుకు ఎంతో శ్రమపడాల్సి వస్తున్నది. త్రివిధ దళాలతో పాటుగా ప్రత్యేక దళాల కమాండ్ అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితిని ఆకళింపు చేసుకుని సత్వర నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సమీకృత వ్యవస్థ వీలుకల్పిస్తుంది. ఈ రక్షణ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ అటు లడఖ్ నుంచి ఇటు ఈశాన్య రాష్ట్రాల వరకు అండమాన్ నికోబార్, లక్షదీవులు లాంటి దీవుల సరిహద్దుల దాకా దేశంలోని ఏ మూల నుంచి అయినా సమాచారాన్ని సేకరించడమే కాకుండా అవసరమైన వారికి సకాలంలో అందించగలదు. అన్ని సమయాల్లో ఈ వ్యవస్థ భద్రతాపరంగా అత్యంత పటిష్ఠంగా పనిచేసేలా చూస్తామని ఈ వ్యవస్థను ప్రారంభించిన సందర్భంలో రక్షణ మంత్రి అన్నారు.

రక్షణ దళాల మధ్య మరింత సమన్వయానికి ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి కావడంతో ఈ వ్యవస్థను వినియోగించుకోవడంలో తొలుత కొన్ని ఇబ్బందులు ఏర్పడవచ్చు. అయితే వాటిని అధిగమించడం పెద్ద కష్టం కాకపోవచ్చు. ఆధునిక యుద్ధాల్లో టెక్నాలజీదే కీలకపాత్ర. అందువల్ల ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సైన్యం, సిగ్నల్స్ కోర్ సిద్ధంగా ఉండాలి. గతంలో దేశ అంతర్గత భద్రత విషయంలో వివిధ రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం ఉండేది కాదు.

మరీ ముఖ్యంగా ఉగ్రవాదులకు సంబంధించిన కేసుల్లో ఇది ఒక వైఫల్యంగా కనిపించేది. కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం ఎవరు అడ్డుపడ్డా వినకుండా జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఏ) ఏర్పాటు చేసింది. దాంతో చాలా వరకు సమస్యలు పరిష్కారమయ్యాయి. ఎన్ఐఏ దేశంలోని ఏ రాష్ట్రానికైనా వెళ్లి ఉగ్రవాదులకు సంబంధించిన కేసులు ఛేదిస్తూ వస్తున్నది. అవసరమైన చోట్ల స్థానిక పోలీసుల సహాయం తీసుకుంటున్నది. వివిధ రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం కూడా మెరుగుపడటంతో ఉగ్రవాదుల కుట్రలను చాలా వరకు భగ్నం చేయగలుగుతున్నారు. ఇదే విధమైన సమన్వయం భద్రతాబలగాల మధ్య కూడా ఉంటే ఇక దేశం శత్రుదుర్భేద్యంగా మారుతుందనడంలో సందేహం లేదు.

డోక్లాం ఆక్రమణ వెనుక చైనా వ్యూహం

– వంకాయలపాటి రాంబాబు 9603461500

- బోర్డర్ వివాదంలో భూటాన్ పాత్ర ఏంటి
- త్రిభూజాకార మైదానమే డోక్లాం
- 1960 నుండి చైనా దళాలు డోక్లాంలో ప్రవేశానికి ఎత్తులు
- ఈస్థాయి సంఘం 21 సార్లు చర్చలు జరిపాయి
- 269చ.కిమీ బదులు చైనా 569చ.కిమీ ఎందుకిస్తుంది



డోక్లాం.. గత రెండునెలలుగా ఇండియా, చైనాలోని వార్తా మాధ్యమాల్లో మార్మోగుతున్న పేరు. ఇరు దేశాల్లోని రక్షణ రంగానికి తలనొప్పులుతో పాటు, పెద్దన్న అమెరికా దృష్టిని కూడా ఆకర్షించిన అంశం. కానీ ఎక్కడా వినిపించని మూడో ప్లేయర్ భూటాన్ అనే విషయం చాలామందికి తెలియదు. అసలు చైనా, ఇండియా మధ్యన నలుగుతున్న బోర్డర్ వివాదంలో భూటాన్ పాత్ర ఏంటనేది తెలుసుకోవాల్సిన అవసరముంది.

చైనా ఆధీనంలో టిబెట్ పీఠ భూమి దక్షిణ దిగువన భారత్‌లోని సిక్కిం మరియు భూటాన్ దేశాల నడుమన వున్న త్రిభూజాకార మైదానమే డోక్లాం. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్‌కు 48 కిమీ మరియు పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి పట్టణానికి కేవలం 23 కిమీ దూరంలో డోక్లాం విస్తరించి వుండటం వలన ఈ ప్రాంతం భారత్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ముఖ్యమైనది. చైనా టిబెట్‌లోని చుంబి లోయ నుండి భారత,భూటాన్ సరిహద్దుల నడుమ వుండటంతో, వ్యూహాత్మకంగా చైనాకు కూడా ఈ ప్రాంతం ఎంతో ముఖ్యమైనది. 1948 నుండి భూటాన్ ఆధీనంలోనే వున్న డోక్లాంపై చైనా ఎపుడూ కన్నేసి ఉంచినా 21వ శతాబ్దపు చైనా విస్తరణవాదంలో భాగంగా ఒక బోర్డరు–ఒక రోడ్డు నినాదంతో ముందుకెళ్తున్న డ్రాగన్ దేశం కన్ను ఇపుడు ఈప్రాంతంపై పడటంతోనే వివాదం మొదలయింది. 1960 నుండి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దళాలు డోక్లాంలో చొరబడుతూనే వున్నప్పటికీ, భూటాన్ గాని, భారత్‌గాని పెద్దగా స్పందించిన దాఖలాలు లేవు. అలాగని చైనా దళాలు ఎక్కువకాలం అక్కడ తిష్టకూడా వేయలేదు. ఒకవైపు చొరబాట్లు జరుపుతూనే, ఇంకోవైపు భూటాన్‌ను బోర్డర్ సమస్యను పరిష్కరించుకుందామని బలవంతం చేస్తూనే వుంది. అందులో భాగంగానే 1984లో ఒక ఒప్పందానికి చైనా, భూటాన్‌లు సంతకాలు చేసి, చర్చలు జరిపేందుకు వీలుగా ఉభయులూ మంత్రుల స్థాయి చర్చాసంఘాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. 1984 నుండి 2013 వరకూ ఈస్థాయి సంఘం 21 సార్లు చర్చలు జరిపాయి.

ఈ చర్చల సారాంశంలో ముఖ్యమైన విషయమేమిటంటే, 269 చ.కిమీ విస్తరించి వున్న డోక్లాం పీఠభూమి, వ్యాలీని భూటాన్ చైనాకు అప్పగించడం, దానికి బదులుగా 569 చ.కిమీ విస్తరించి వున్న పసమ్‌లాంగ్ మరియు జకార్‌లంగ్ ప్రాంతాన్ని చైనా భూటాన్‌కు బదలాయించటం. కానీ ఇరువర్గాల మధ్య దీనిపై ఎటువంటి అంగీకారం కుదరలేదన్నది సుస్పష్టం. విస్తరణ వాద కాంక్ష వున్న చైనా 269 చ.కిమీ ప్రాంతానికి బదులుగా 569చ.కిమీ ప్రాంతాన్ని ఎందుకు భూటాన్‌కు బదలాయింప చూస్తుందో తెలిస్తే, వ్యూహాత్మకంగా డోక్లాం చైనాకు ఎంత అవసరమో, భారత్‌కు ఇది ఎటువంటి ముప్పు కలిగిస్తుందో తెలుస్తుంది. భారత్, భూటాన్‌లు 1948లో స్నేహపూర్వక ఒప్పందానికి సంతకాలు చేశాయి. దాని ప్రకారం భూటాన్ సార్వభౌమత్వాన్ని గౌరవిస్తూనే , భారత భూటాన్ యొక్క రక్షణకు కట్టుబడివుంది. ఇందులో భాగంగానే భూటాన్‌కు భారీ ఆర్థికసాయాన్ని ప్రతీ ఏడూ అందిస్తూనే వుంది. భూటాన్ మనదేశానికి చైనాకు మధ్యలో వ్యూహాత్మకంగా వుండటంతో ఇటువంటి ఒప్పందం, ఆర్థికసాయం చేయడం విదేశీ విధానంలో భాగంగానే మనం చూడాలి. కొన్ని దశాబ్దాల పాటు భూటాన్ రాజ్యాన్ని పరిపాలించిన రాజు జిగ్మే సింగ్మే వాంగ్ చుక్, సింహాసనాన్ని త్యజించి, కొడుకుకి రాజ్యాన్ని అప్పగించడంతోపాటు, దేశంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పి ప్రత్యక్ష ఎన్నిక ద్వారానే ప్రధానిని ఎన్నుకునే సాంప్రదాయానికి తెరతీసారు. ఒకవిధంగా ఇది మంచి పరిణామమైనప్పటికీ, బాలారిష్ట ప్రజాస్వామ్యంలోని కొందరు భూటాన్ నేతలకు తాయిలాలు అందించి చైనా తనవైపుకు తిప్పుకోవటం ప్రారంభించింది. సహజంగానే భారత్‌పై ద్వేషాన్ని పెంచి, భారత్ ఇచ్చే ఆర్థిక సాయం కంటే ఎన్నో రెట్లు ఆశచూపి క్రమేణా భూటాన్ అధికార వర్గాల్లో చీలికతెచ్చి, ప్రో భారత్, ప్రో చైనా వర్గాలను నడపటంలో చైనా సఫలీకృతమయింది.

ఈనేపథ్యంలోనే 2013లో జరిగిన భూటాన్ ఎన్నికల్లో చైనా అనుకూలుడైన ప్రధాని థిన్లే గెలవకుండా భారత్ వ్యూహాత్మక ఏర్పాట్లు చేసిందని చైనా వాదన. ఆఎన్నికల్లో గెలిచిన ప్రధాని షేరింగ్ టోబ్‌గే తిరిగి భారత్ వైపు మరలడం చైనాకు కంటగింపుగా మారింది. ఈనేపథ్యంలోనే ప్రస్తుత భూటాన్ ప్రధానికి వీలయినన్ని తలనొప్పులు సృష్టించి ఆక్టోబరు 2018 లో జరగబోయే భూటాన్ ఎన్నికల్లో ఆయన్ని ఓడించడమే ఉద్దేశ్యంగా చైనా ఆక్రమించిందనే చెప్పవచ్చు.

ప్రచారసాధనాలు: రెండో ప్రపంచ యుద్ధంలో నాజీలు నేర్పిన గ్లోబల్ ప్రచారాన్ని చైనా విజయవంతంగా వాడుకుంటుందనే చెప్పవచ్చు. విస్తరణ వాదంలో భాగంగా ప్రాపగాండాకు గానుచైనా ఎన్నో బిలియన్ డాలర్లు వెచ్చించి ప్రపంచ స్థాయి ప్రసారమాధ్యమాలను ఏర్పరచుకుంది. ఇంగ్లీషు మాధ్యమంగా గ్లోబల్ టైమ్స్ అనే పత్రిక, రోజుకు దాదాపు 78 లక్షల కాపీల సర్క్యులేషన్‌తో నడుస్తుంది. అలాగే 'చైనా గ్లోబల్ టెలివిజన్ నెట్‌వర్క్' టివి ఛానల్ ప్రపంచ ంలోని అన్ని దేశాల్లో విస్తరించి, చైనావాదాన్ని బలవంతంగా రుద్దడం ప్రారంభించాయి. డోక్లాం విషయంలో కూడా ఈ రెండు మాధ్యమాలు భారత్ అధికార గణాన్ని మానసిన ఒత్తిడి గురిచేసే కథనాలు అచ్చేయడం ప్రసారం చేయడం చేస్తున్నాయి. అయినా అలుపెరుగని బాటసారి మోడి ముంది ఈ ప్రయత్నాలి సాగలేదు. భారత్ కించిత్తు కూడా వెరవకుండా తమ వాదానికి కట్టుబడి, డోక్లాంలో దళాలను వెనక్కి తిప్పకుండా డ్రాగన్ దేశానికి గట్టి పోటీ ఇవ్వడం ముదావహం. ఎందుకంటే వ్యూహాత్మకంగా డ్రాగన్‌ను డోక్లాంలో కాలు పెట్టనిస్తే, అది భారత సార్వభౌమాధికారానికే సవాలుగా మారుతుందని, సరిహద్దులో వున్న సిక్కిం, బెంగాల్‌లోని సిలిగురి ప్రాంతాల్లో అలజడులు సృష్టిస్తుందని చైనా నైజాన్ని గుర్తెరిగిన నరేంద్రునికి బాగా తెలుసు.


అందుకే ఇన్ని ఒడుదుడుకుల మధ్య కూడా నింపాదిగా నిర్ణయం తీసుకుంటూ తనవాదాన్ని గట్టిగా నెగ్గించుకో చూస్తుంది. ఈవిషయంలో అమెరికా, రష్యాలు కూడా తమనే సమర్థిస్తాయని భారత్ గట్టిగా నమ్ముతుంది. ఈ నిర్ణయం ఎటున్నప్పటికీ, డోక్లాంపై ఒకవేళ యుద్ధమే జరిగితే చైనా అంత సులువుగా గెలవలేదన్నది భారత్ నమ్మకం. ఈవిషయం చైనాకు తెలిసే వీలయినంత భయపెట్టి, తన మీడియా ద్వారా ప్రాపగాండా నడిపి, భారత దళాలను అక్కడినుండి వెళ్లగొట్టి, టిబెట్‌లోని లాసానుండి డోక్లాం వరకూ రోడ్డు నిర్మించి తద్వారా తన భూభాగంలోని చుంబి లోయను డోక్లాంకు కలుపుతూ రోడ్డు నిర్మించి, భారత్ భూభాగంలోని సిక్కిం, సిలిగురిలను లక్ష్యాలను చేసుకుని భారత్‌లో అలజడి సృష్టించాలని చైనా కోరుకుంటుంది.

యుద్ధం అనివార్యమైతే: ఒకవేళ ఈ విషయంలో యుద్ధమే జరిగితే చైనా అంత సులువుగా నెగ్గలేదు. ఎందుకంటే ఈప్రాంతమంతా ఏత్తైన హిమాలయాల మధ్యనున్నది కావటంతో అక్కడి భౌగోళిక పరిస్తితులు తమకు అనుకూలించవన్న సంగతి చైనాకు బాగా తెలుసు. ఎత్తైన ప్రదేశాలలో యుద్ధం చేసిన అనుభవం చైనాకు లేదు. అదే భారత్‌కు కార్గిల్ అనుభవం తోడవుతుంది. అతిశీతల ప్రాంతాల్లో పోరాడే తత్వం, మన భారత్ సైన్యానికున్నంతగా ప్రపంచలోని మరే సైన్యానికి లేవనడం అతిశయోక్తి కాదు. కార్గిల్, డ్రాస్, సియాచిన్ ప్రాంతాల్లో సంవత్సరం పొడవునా రాటుదేలిన భారత సైన్యం ముందు, డ్రాగన్ సైన్యం తేలిపోతుందనే విషయాన్ని స్వయంగా అమెరికా మాజీ రక్షణాధికారి వెల్లడించారు. ప్రపంచంలోనే ఎత్తైన టిబెట్ పీఠభూమి ద్వారా డోక్లాంకు సైన్యాన్ని , ఆయుధాలను చేరవేయడం చైనాకు ఎంతో సవాలుగా వుంటుంది. పైగా ఈ విషయంలో భారత్ ఎంతో ముందన్నదనే చెప్పవచ్చు. డోక్లాం పరిణామం కంటే ముందే భారత్ తన సన్నద్ధతను, సన్నాహాలను పదును పెడుతూనే ఉన్నది. సిక్కింలో, అరుణాచలప్రదేశ్‌లోని చిన్న రన్‌వేలున్న ఎయిర్‌పోర్టుల్లో, భారీ వాహక విమానం 12-76 ను దించి తన ప్లాన్ ఏమిటో ముందే చైనాకు భారత్ సంకేతాలు ఇచ్చింది. ఈ విమానం ద్వారా రాటుదేలిన సైనికులను , భారీ యుద్ధసామగ్రిని త్వరితగతిన చేరవేయవచ్చును. ఈ పరిణామాలు సహజంగానే చైనాకు కంటగింపే. అందుకే భారత్‌తో యుద్ధానికి చైనా కాలుదువ్వదనే నిపుణుల అభిప్రాయం. ఇన్ని ఉద్రిక్తతల నడుమ చైనా, భారత్ పదాదికారుల మధ్య ఈశుక్రవారం రాత్రి బోర్డర్‌లో నాథులా పాస్ వద్ద చర్చలు జరిగాయని,డోక్లాం పరిస్తితి సద్దుమణుగుతుందని అనధికార వర్గాల భోగట్టా. ఈప్రయత్నం కొనసాగి ఇరుదేశాల ప్రజలు శాంతిగా వుండాలని కోరుకుందాం.

అయోధ్యపై ఇంకా రాజకీయాలెందుకు ?

డా౹౹ కాలువ మల్లయ్య, 9849377578

- మతయుద్ధాలు చేసిన రాజులు
- డార్విన్ సిద్ధాంతం తరువాత కొత్తమతాలు రాలే
- అయోధ్యలో బాబర్ కాలంలో మసీదు నిర్మాణం
- హిందూ..ఇస్లాం తీవ్రవాదాలు సరికాదు
- విశ్వమానవ ప్రేమమందిరం నిర్మిద్దాం



ఏ దేశ చర్త్రి చూసినా – ఏమున్నది గర్వకారణం?
నరజాతి చర్త్రి సమస్తం – పరపీడన పరాయణత్వం..
రణరంగము కానిచోటు – భూస్థలమంతా వెతికిన దొరుకదు..

అన్నాడు మహాకవి శ్రీశ్రీ. అవును యుద్ధం కాని స్థలాలు, మానవరక్తం చిందని చోటు ప్రపంచంలో దొరుకడం కష్టం. ఆ యుద్ధాలు రాజ్యం కోసం, దేశ సంపదను దోచుకుపోవడం కోసం, భూభాగాన్ని ఆక్రమించుకోవడం కోసం కావచ్చు. ఒక జాతిపై మరొక జాతి ఆధిపత్యం కోసం, ఒక దేశంపై మరో దేశం ఆధిపత్యం కోసమూ కావచ్చు. అంతేకాకుండా మత ప్రచారం కోసం, తమ మతాన్ని విశ్వవ్యాప్తం చేయడం కోసమూ యుద్ధాలు జరిగాయి. ఒక్క బౌద్ధానుసరించిన రాజులు తప్ప అన్ని మతాలకు చెందిన వారూ తమ మతవ్యాప్తి కోసం యుద్ధాలు చేసారు. రక్తపుటేర్లు పారించారు. తాము రాజులుగా కొనసాగడమే కాకుండా తమ మతాన్ని అనుసరించడానికి ప్రజలపై ఒత్తిడిచేసారు. ఒకరి ప్రార్థనాలయాలను మరొకరు పడగొట్టారు. శైవ వైష్ణవ మత యుద్ధాలు, బౌద్ధాలయాలను అప్పటి హిందూరాజులు పడగొట్టి తమ ఆలయాను కట్టడం లాంటివీ చేసారు. ముస్లిం రాజులూ దాడిచేసి దేవాలయాను ధ్వంసం చేసారు. బౌద్ధాలయాలనూ మట్టుబెట్టారు. ఇదంతా చరిత్ర. మనం చరిత్రగా చదువుకుంటున్న వాటిలో ఎంత వాస్తవముందో చెప్పడం కూడా కష్టమే. పాలకులు, పాలకవర్గాలు ఎవరి కోణంలో వారు చరిత్రలు రాసారు. అయితే చారిత్రక కాలంలో ఒకరి ఆలయాలను, ప్రార్థనా మందిరాలను, మసీదులను, చర్చీలను మరొకరు కూలగొట్టి తమ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలను కట్టారన్నది వాస్తవం. అది ఒక విధంగా అనాగరిక కాలమే. ఏ మతవు రాజు పాలనలో ఉన్న ఫ్యూడల్ రాజ్యాంగం అమల్లో ఉన్న కాలమే. సైన్సుకు సంబంధించిన ఏ నూతన ఆవిష్కరణలూ రాక మనిషి పుట్టుకకు కాని, జీవరాశుల పుట్టుకకు కాని కారణం దేవుడని వివిధ మతాలు తలోరకంగా చెపతున్న మత నమ్మకాలు రాజ్యమేలుతున్న కాలం డార్విన్ మానవ పరిణామ సిద్ధాంతం కనిపెట్టే వరకు మతాలు చెప్పిందే పూర్తిగా నమ్మేకాలం. డార్విన్ మానవ పరిణామ సిద్ధాంతం చెప్పింతర్వాత ప్రపంచవ్యాప్తంగా కూడా ఏ కొత్త పెద్దమతమూ రాలేదన్నది వాస్తవం. బాబాలు వచ్చారు తప్ప పెద్ద మతాలేవీ రాలేదు. ఇలా ప్రపంచవ్యాప్తంగా మతాల ప్రాబల్యం కొనసాగుతున్న కాలంలో, చార్త్రిక కాలంలో 1528లో అయోధ్యలో బాబ్రీ మసీదు కట్టబడింది. మొగల్ చక్రవర్తి బాబర్ సైనికాధికారి మీర్‌బాకీ తాష్‌కండీ ఆ మసీదును నిర్మించాడు. ఇది వాస్తవం.

అయితే ఈ మసీదును శ్రీరాముడి జన్మస్థానంలో అక్కడున్న రామాలయాన్ని కూల్చివేసి, దానిపైన్నే కట్టారని హిందువులు నమ్ముతున్నారు. ఈ వివాదం వల్ల మొట్టమొదటి సారిగా 1853లో మత ఘర్షణలు జరగడం, 1850లో కట్టడం చుట్టూ బ్రిటిష్ సర్కారు కంచెవేయడం హిందూ, ముస్లింల ప్రార్థనా స్థలాలను రెండుగా విభజించడం జరిగింది. ఆ వివాదం అలా అలా ముదురుతూ రెండు మతాల మధ్య వివాదంగా మారింది. రెండు మతాల వారు ఆ స్థలం తమదంటే తమదని తగాదా పడటం, అద్వానీ రథయ్త్రా 1992లో బాబ్రీ మసీదును కూలగొట్టి తాత్కాలిక గుడి ఏర్పాటు చేయడం వరకు విస్తరించింది. ఈ చర్యతో రెండు మతాల వారిమధ్య ఘర్షణలు, ఉద్రిక్తతలు, ఇరు మతాలకు చెందిన కొంతమంది మరణించడం వరకు పోయింది. కేసులు, తీర్పులు, వాయిదాలు సుప్రీంకోర్టు వరకు ఈ కేసు పోయింది. ఈ కేసు బి.జె.పి. లాంటి పార్టీలకు రాజకీయ ఓట్లు రాబట్టే ఆయుధంగానూ మారింది. దీన్ని ఏదో విధంగా పరిష్కరించకుండా పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకుంటున్నారు. ఇది రావణకాష్టంలా రగులుతూనే ఉంది. ఆ స్థలంలో గుడి ఉండాలా, మసీదు ఉండాలా అనే విషయంపై మత కలహాలు, ఇరు మతస్థుల వారు వందల సంఖ్యలో మరణించడం, ఉద్రిక్తతలు, పార్టీల రాజకీయ ప్రయోజనాలు దాగి ఉండటం అంతరిక్షానికి నౌకలను ప్రయోగించే అత్యాధునిక శాస్త్ర విజ్ఞాన సమయంలోనూ జరుగుతుండటం ఏ నాగరికతకు చిహ్నమో ఇరుమతాలవారు, రాజకీయ నాయకులూ ఆలోచిస్తే మంచిది. 464 సంవత్సరాల క్రిందట (1528లో) అక్కడున్న రామమందిరాన్ని కూల్చివేసి మసీదు కట్టారు కాబట్టి ఇపడు మసీదును (1992)ను కూలగొట్టి అక్కడే రామమందిరం నిర్మిస్తామని కరసేవకులను బలిచేసి మసీదును కూలగొట్టడం సరైందో కాదో ఆ పని చేసిన వాళ్ళే ఆలోచించాలి. ఎప్పటి చారిత్రక కాలం? ఎప్పటి కంప్యూటర్ యుగం? అపడు చేసిందే ఇపడు చేస్తామంటే ఎలా? వారలా చేసారనుకుందాం. మరి రెండో వర్గం వారు, కూలగొట్టిన వారూ ఆ స్థలంలోనే మసీదు కావాలని, మందిరం కావాలని పట్టుబట్టడం ఏపాటి సహేతుకత? దానికోసం ఓ వర్గం అభద్రతా భావానికి గురికావడం, మరో వర్గం దానిని రాజకీయ ప్రయోజనాల కుపయోగించడం ఎందుకోసమట? అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఈ సమస్యను చర్చలతోనో, సంప్రదింపుల ద్వారానో, ఎవరికీ ఏ వాధమైన మనోభావాలు దెబ్బతీయనీయకుండా పరిష్కరిస్తే సరిపోతుంది కదా? ఎందుకాపని చేయరు? దీన్ని కాశ్మీర్ సమస్యంత తీవ్రమైందిగా, చిక్కుముడిగా పాలకపార్టీలు మారుస్తున్నాయి.

ఓ దిక్కు అంతరిక్ష ప్రయోగాలు అద్భుతంగా జరుగుతున్న కాలం. మనిషి సృష్టికి ప్రతిసృష్టి చేయగల శాస్త్ర పరిజ్ఞానంతో పురోగమిస్తున్న కాలం.విదేశాల్లో శాస్త్ర విజ్ఞానపరంగా అద్భుతమైన ఆవిష్కరణలు జరుగుతున్నాయి. గ్లోబల్ వామింగ్‌తో, ప్రకృతి విధ్వంసంతో, న్యూక్లియర్ ప్రయోగాలతో ఈ భూమి మరో వెయ్యేళ్లలో మరు భూమి కాబోతుందని, మనిషి విశ్వంలో ఉండాలంటే మరోగ్రహం వెతుక్కోవాల్సిన అవసరముందని స్టీఫెన్ హాకింగ్ అనే భౌతిక శాస్త్రవేత్త రుజువులతో చూపాడు. అతడు చెప్పినట్టు జాగ్రత్త పడకుంటే మనిషి స్పెసిస్ వెయ్యేళ్ళలో అంతమై పోవడం ఖాయం. అపడు మతాలుండవు, కులాలుండవు, రాజకీయాలుండవు, భాషలు జాతులన్నీ మాయమై పోతాయి. పొంచి ఉన్న ఇలాంటి ప్రమాదాలను గుర్తించి చర్యలు తీసుకోకుండా ఫలానా చోటనే గుడికావాలని, ఫలానా చోటనే మసీదు కావాలనీ, ప్రపంచాన్నంతా హిందూమయం చేస్తామని దేశాన్ని హింద్వీకరిస్తామని కొందరు, ఇస్లామిక్ తీవ్రవాదం పేరుతో మరికొందరు, సామ్రాజ్యవాద ఆధిపత్యంతో ఇంకొందరు అశాంతి సృష్టిస్తున్నారు. ప్రపంచాన్ని హింసాయుతం చేస్తున్నారు. ఇది ఏ సంస్కృతికి తార్కాణం? ఏ నాగరికతకు దర్పణం. మతం, దేవుడు, ప్రార్థనాలయాలు వారివారి నమ్మకాలు.

ఇష్టాలు. ఓ జీవన విధానాన్ని ఏర్పాటు చేసుకుంటానికి సృష్టించుకున్నవి. అవన్నీ వ్యక్తిగతం. ఎవరికైనా ఏ మతమైనా స్వీకరించే స్వేచ్ఛ ఉంది. ఏ ప్రార్థనాలయానికైనా వెళ్ళే హక్కు వుంది. వీటికోసం శాస్త్ర విజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞాన యుగంలోనూ కొట్టుకుచావడం ఏం బాగుంది?

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 13

జననాలు
1888: జాన్ బైర్డ్, టెలివిజన్ సాంకేతిక విజ్ఞానానికి మార్గదర్శకం చూపిన స్కాటిష్ శాస్త్రవేత్త.
1899: ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్, సినిమా దర్శకుడు
మరణాలు
1910: ఫ్లొరెన్స్ నైటింగేల్, సమాజ సేవకురాలు, నర్సు.
1978: కనుపర్తి వరలక్ష్మమ్మ, తెలుగు రచయిత్రి
1988: పైడిమర్రి సుబ్బారావు, మరియు బహుభాషావేత్త. భారత జాతీయ ప్రతిజ్ఞ (భారతదేశం నా మాతృభూమి...) రచయిత.

కనుపర్తి వరలక్ష్మమ్మ

కనుపర్తి వరలక్ష్మమ్మ (అక్టోబర్ 6, 1896 – ఆగష్టు 13, 1978) తెలుగు రచయిత్రి. వరలక్ష్మమ్మ రచనలు – శారదలేఖలు, మా ఊరు, పెన్షన్ పుచ్చుకున్ననాటి రాతింక, కథ ఎట్లా ఉండాలి, ఉన్నవ దంపతులు, బిరుదులు – గృహలక్ష్మీ స్వర్ణకంకణం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ రచయిత్రి, గుడివాడ పౌరులనుండి కవితా ప్రవీణ. కనుపర్తి వరలక్ష్మమ్మ ప్రముఖ మాసపత్రిక గృహలక్ష్మిలో 1929 నుంచి 1934 వరకు ధారావాహికంగా శారదలేఖలు అన్న శీర్షకతో అనేక సమస్యలు చర్చిస్తూ రాసారు. తరువాత శారదలేఖలు అన్న పేరుతో పుస్తకంగా ప్రచురించారు. ఆధునిక భావాలు గల శారద పాత్ర ద్వారా స్త్రీలని చైతన్యవంతం చేయడానికి దోహదం చేసేయి. ఒక రచయిత్రి ఒక ప్రముఖ పత్రికలో అంతకాలం ఒక కాలమ్ నిర్వహించడం అదే ప్రథమం.

పైడిమర్రి వెంకట సుబ్బారావు



పైడిమర్రి వెంకటసుబ్బారావు (జూన్ 10, 1916–ఆగష్టు 13, 1988) నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన రచయిత, మరియు బహు భాషావేత్త. భారత జాతీయ ప్రతిజ్ఞ (భారతదేశం నా మాతృభూమి...) రచయిత. పుస్తక సేకరణ, పఠనం, కవితా వ్యాసంగం, వేద అధ్యయనం చేసేవారు. నోట్‌పుస్తకాలపై చాలా రచనలు చేశారు. అందులో అరబ్బీ అనువాదాలు కూడా ఉన్నాయి. జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నో కథలు రాశారు. ఎక్కడ సాహిత్య కార్యక్షిక్రమాలున్నా వెళ్లేవాడు. ప్రతి ఉగాదికి కవి సమ్మేళనంలో పాల్గొనేవారు. ఆయన తన 18వ ఏటనే కాల భైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగ రాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్



ఫ్లోరెన్స్ నైటింగేల్ (మే 12, 1820 – ఆగష్టు 13, 1910) సమాజ సేవకురాలు, నర్సు. రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధం ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవలు కూడా అంతే ముఖ్యము. లేడి విత్ ది లాంప్‌గా పేరెన్నికగన్న ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలవలన మరణించే రోగుల సంఖ్య బాగా తగ్గింది. యుద్ధంలో దెబ్బ తిన్న ప్రతి సైనికుడికి తాను బ్రతుకుతాను అన్న ఆశ చిగురించేది. ఎంతో గొప్పింటి పిల్ల ఐన ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగ్ చేయడానికే నిశ్చయించుకుంది. ఎన్నో కష్టాలు ఎదురైనా చిరునవ్వుతో ఎదుర్కొన్నది. ఆ రోజుల్లోనే ఒక విధంగా సంఘం మీద తిరగబడింది. స్త్రీలు ఇంటిపట్టునే ఉండాలన్న కట్టుబాట్లను ఛేదించింది. అవివాహితలు ఇంటి పనులు, చర్చి పనులే చేయాలనీ ఆరోజుల్లో చెప్పేవారు. తన తండ్రి విలియం ఎడ్వర్డ్ ఎంతో ధనికుడు . తన కుమార్తెలకు గణితం, భూగోళం వ్యాకరణం చరిత్రతోపాటు గ్రీకు, లాటిన్ భాషలు బోధించేవాడు.అయినా పేదలకు, అనాథలకు సేవ చేయాలన్న అభిలాష ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు పుట్టుకతోటే వచ్చి వయస్సుతోపాటు పెరిగింది.



రూ. 6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

న్యూఢిల్లీ: ఓ వైపు అమెరికా, ఉత్తర కొరియాల మధ్య, మరోవైపు ఇండియా, చైనాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, గడచిన ఐదు రోజుల వ్యవధిలో రూ. 6 లక్షల కోట్లకు పైగా స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సంపద హారతి కర్పూరమైంది. ఇటీవలే 10 వేల పాయింట్ల మార్క్ ను నిఫ్టీ దాటగా, ఆ ఆనందం పట్టుమని పది రోజులు కూడా ఇన్వెస్టర్లకు మిగల్లేదు. మూడో ప్రపంచయుద్ధం రానుందన్న భయాలు సెన్సెక్స్ ను ఐదు రోజుల వ్యవధిలో 1,100 పాయింట్లు పడగొట్టాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా పడిపోయింది. విదేశీ మార్కెట్ల తీరు కూడా ఇదే విధంగా ఉండటంతో మరింత కాలం పాటు మార్కెట్ అనిశ్చితి కొనసాగుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ వారం ప్రారంభంలో ఆల్ టైం రికార్డు స్థాయిలకు దగ్గరగా ఉన్న సెన్సెక్స్, నిఫ్టీలు ప్రస్తుతం నెల రోజుల కనిష్ఠానికి దిగజారాయి. శుక్రవారంతో ముగిసిన వారాంతానికి సెన్సెక్స్, నిఫ్టీలు మూడున్నర శాతం నష్టాలను నమోదు చేసుకున్నాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరి తరువాత ఒక వారంలో ఇంత భారీ పతనం నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక ప్రపంచ మార్కెట్లు ఈ ఐదు రోజుల వ్యవధిలో ట్రిలియన్ డాలర్లకు పైగా నష్టపోయాయని రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది.



రుణం చిటికెలో కావాలా?

సిబిల్ స్కోరే కీలకం

● అవసరం ముంచుకొచ్చిన వేళ తిప్పలు తప్పించే సిబిల్ స్కోరు ● స్కోరు బాగుంటే క్షణాల్లో రుణమిస్తున్న బ్యాంకులు ● చెక్ బౌన్సులు లేకపోవడం తప్పనిసరి

న్యూఢిల్లీ: అప్పు చేసి పప్పు కూడు తినరా ఓ నరుడా... అన్న ఓ సినిమా పాట గుర్తుండే ఉంటుంది. కొంత మంది ఇంటి అవసరాలన్నింటినీ తీర్చుకునేందుకు నానా తిప్పలు పడుతుంటారు. మరికొందరేమో చిటికెలో అప్పు చేసేసి ఆనందంగా జీవిస్తుంటారు. అయితే ఈ చిటికెలో అప్పు అనేది అందరికీ సాధ్యం కాదు.

సిబిల్ స్కోరు: చేతిలో క్రెడిట్ కార్డు ఉంటే చాలు ఒకరిని అభ్యర్థించాల్సిన అగత్యం ఉండదు. అయితే, ఈ క్రెడిట్ కార్డు తీసుకోవాలన్నా, వ్యక్తిగత రుణం అయినా, వాహన, ఇంటి రుణం ఏదైనా కానీయండి. బ్యాంకులకు సిబిల్ స్కోర్ ప్రామాణికం. సిబిల్ స్కోర్ 750 కంటే ఎక్కువుంటే కావాల్సినంత రుణం సునాయాసంగా వచ్చేస్తుంది. అందుకే రుణం చిటికెలో రావాలంటే సిబిల్ స్కోర్ 900కు గాను 750 పైన ఉండాలి. అంత స్కోరు కావాలీ అంటే కొన్ని చిట్కాలు పాటించాలి మరి.

క్రెడిట్ కార్డు: చేబదులు కాకుండా బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి ఇప్పటి వరకూ అప్పు తీసుకున్న దాఖలాలు లేకుంటే క్రెడిట్ కార్డుతో ప్రస్థానం ప్రారంభించవచ్చు. అలా అని ఏదో ఒక బ్యాంకు క్రెడిట్ కార్డు తీసుకునేరు... వార్షిక రుసుములు, వడ్డీ చార్జీలు, వడ్డీ లేని వ్యవధి ఇలాంటివన్నీ పరిశీలించి అనువైనది తీసుకోవాలి. అలాగే క్రెడిట్ కార్డ్ ఉంది కదా అని ఇష్టారీతిన వాడేయకండి. కొద్ది కొద్ది మొత్తాల్లో మాత్రమే రుణాన్ని వాడుకుంటూ నిర్ణీత గడువులోపు వాయిదాలు చెల్లిస్తూ... తీసుకున్న రుణం మొత్తాన్ని కచ్చితమైన కాల వ్యవధిలోపు ముగించేయాలి. కనిపించిన ప్రతిదీ క్రెడిట్ కార్డుతో కొనేస్తానంటే కష్టాల్లో పడినట్టే. అప్పుడు తిరిగి చెల్లించడం కష్టమై సిబిల్ స్కోరు పడిపోతుంది. క్రెడిట్ కార్డు రుణమే కాదు ఏ రుణమైనా గడువు లోపు వాయిదాలు చెల్లించడం చాలా ముఖ్యం.

మిక్స్ డ్గాఉండాలి: క్రెడిట్ కార్డు ఒక్కటే కాదు. రుణాలు ఎప్పుడూ మిక్స్ డ్ గా ఉంటే స్కోర్ కు బలం పెరుగుతుంది. వాహన రుణం, వ్యక్తిగత రుణం, గృహోపకరణాలకు రుణం... ఇలా అన్నమాట. అయితే, అన్ని రుణాలనూ ఒకేసారి తీసుకునే పొరపాటు చేయరాదు. ఒకదాని తర్వాత ఒకటి ప్లాన్ చేసుకుంటే మంచిది. ఎందుకంటే ఏకకాలంలో పలు రుణాలకు దరఖాస్తు చేసుకుంటే... బ్యాంకులు సిబిల్ స్కోర్ కు క్యూ కడతాయి. రిక్వెస్టులు ఎక్కువైతే.. సిబిల్ స్కోరు పై ప్రభావం పడుతుంది.

రిపోర్ట్ ను చూడాలి: సిబిల్ స్కోరు, రిపోర్ట్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. ఎందుకంటే అందులో వ్యక్తిగత సమాచారం, ఇతర వివరాలేమైనా తప్పుగా ఉంటే రుణం అవసరమైన సమయంలో ఇబ్బందులు ఎదురవ్వచ్చు. కనుక ఏడాదిలో ఒకటి రెండు సార్లయినా సిబిల్ రిపోర్ట్ ను పరిశీలించుకోవాలి. సిబిల్ స్కోరు ఎంత? అనే విషయాన్ని ఎవరికి వారు ఆన్ లైన్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏడాదికోసారి ఉచితమే. అంతకు మించి కావాలంటే నిర్ణీత చార్జీ చెల్లించాల్సి ఉంటుంది.

సిబిల్ గురించి: దేశ ప్రజల రుణ సమాచారాన్ని పొందుపరిచేందుకు 2000వ సంవత్సరంలో ఏర్పాటైనదే సిబిల్. సిబిల్ తరహాలోనే సేవలు అందించే ఈక్విఫాక్స్, ఎక్స్ పీరియన్ వంటి సంస్థలు కూడా ఉన్నాయి. రుణాలు, క్రెడిట్ కార్డులకు చేసే చెల్లింపుల వివరాలను సేకరించడం ద్వారా సంబంధిత వినియోగదారుల రుణ చరిత్రను నిర్వహిస్తుంటాయి ఇవి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ దగ్గర రుణాలు తీసుకున్న వారి వివరాలను, చెల్లింపులను, విఫలమైతే ఆ వివరాలను ప్రతీ నెలా సిబిల్ వంటి సంస్థలకు తెలిజేస్తుంటాయి. వాటి ప్రకారం ఒక్కొక్కరి రుణ స్కోరును ఖరారు చేయడం, రిపోర్ట్ లను సిద్ధం చేయడం జరుగుతుంది.

వీటితో క్రెడిట్ స్కోరుకు నష్టం.: రుణం తీసుకుని సకాలంలో వాయిదాలు చెల్లించలేకపోవడం, చెక్ బౌన్స్ అవడం, క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించడంలో విఫలం కావడం, అన్ సెక్యూర్డ్ రుణాలైన క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్ వంటి వాటిని అధికంగా తీసుకోవడం, వేరొకరికి రుణం విషయంలో హామీదారుడిగా ఉండి, వారు చెల్లించలేని పరిస్థితుల్లో తప్పించుకోవడం, క్రెడిట్ కార్డుపై ఉన్న అప్పు లిమిట్ ను పూర్తిగా వాడేయడం వంటి చర్యలన్నీ స్కోరుపై ప్రభావం చూవుతాయి.


స్కోరును ఇలా పెంచుకోవచ్చు: క్రెడిడ్ కార్డు బిల్లుల చెల్లింపుల్లో, లోన్ ఈఎంఐ చెల్లింపుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీఫాల్ట్ లేకుండా చూసుకోవాలి. నిర్ణీత గడువు లేదా ఆలోపే గుర్తుంచుకుని మరీ క్రమం తప్పకుండా చెల్లించాలి. చెల్లింపులను చెక్ ద్వారా చేసేట్టు అయితే కనీసం గడువు తేదీకి పది రోజుల ముందే అది ప్రారంభించాలి. ఎందుకుంటే క్లియర్ అవడానికి సమయం తీసుకుంటుంది. ఒకవేళ బౌన్స్ అయినా గడువు దాటకుండా చెల్లింపులు చేసేందుకు అవకాశం ఉంటుంది.

ఒకేసారి అధిక సంఖ్యలో రుణాలు తీసుకోవద్దు. మంచి స్కోరున్న వారికి అధిక మొత్తంలో రుణం, ఒకటికి మించిన రుణాలు ఇచ్చేందుకు సంస్థలు రెడీ. కానీ, తీసుకునే ముందు జాగ్రత్త పాటించాలి. ఒకరిపేరుతోనే క్రెడిట్ కార్డు, పర్సనల్ లోన్ వంటి అన్ సెక్యూర్డ్ రుణాలు ఎక్కువగా తీసుక్వోద్దు. ఏక కాలంలో రెండు రుణాలను దాటకుండా చూసుకోవాలి. రుణం తీర్చివేయడం ముగిసిన ప్రతీసారీ బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల నుంచి నోడ్యు సర్టిఫికెట్ తీసుకోవడం మర్చిపోవద్దు. ఒక రుణం తీర్చిన తర్వాత మరో రుణం పొందడానికి మధ్య కనీసం ఆరు నుంచి పన్నెండు నెలల విరామం ఉండేలా చూసుకోవాలి.

బంధువులు, స్నేహితులు మరెవరైనా కానీయండి. మొహమాటానికి పోయి రుణం విషయంలో హామీదారుడిగా ఉండరాదు. క్రెడిట్ కార్డుల లిమిట్ ను పూర్తిగా కాకుండా కొంత మొత్తం వరకే వాడుకోవాలి. దీన్ని క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో అంటారు. అంటే అవకాశం ఉన్న మొత్తంలో వాడుకునే మొత్తం అని అర్థం. రుణం చెల్లింపుల విషయంలో ఏదైనా సమస్య ఏర్పడితే సత్వరమే సానుకూలంగా పరిష్కరించుకోవాలి.

వినియోగంలో లేని రూ. 1.7 లక్షల కోట్ల నగదు డిపాజిట్లు

● తాజా నివేదికలో వెల్లడించిన ఆర్‌బిఐ ● నోట్ల రద్దు వేళ వాడకంలో లేని ఖాతాల్లోనూ డిపాజిట్లు ● అన్నీ పరిశీలిస్తున్నామన్న ఆర్‌బీఐ



ముంబై: గత ఏడాది నవంబర్‌లో పెద్ద నోట్లు రద్దు చేసిన తరువాత దేశ ఆర్థిక వ్యవస్థలో పలు మార్పులు చోటుచేసు కున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్‌బిఐ వినియోగంలో లేని రూ. 1.7 లక్షల కోట్ల నగదు డిపాజిట్ల గుర్తించినట్లు తన వెబ్‌సైట్‌లో వెల్లడించింది. అదేవిధంగా పెద్ద నోట్లు రద్దు... వాటి మార్పిడికి అవకాశమిచ్చిన సమయంలో రూ. 2.8 నుంచి 4.3 ట్రిలియన్ల డిపాజిట్ జరిగినట్టు పేర్కొంది. కాగా ఈ వినియోగంలో లేని నగదు డిపాజిట్లు అధికంగా వాడకంలో లేని ఖాతాలలో జమ అయినట్టు ఆర్‌బిఐ గుర్తించింది. ఈ మొత్తం రూ. 1.6 నుంచి 1.7 ట్రిలియన్ల వరకూ ఉంటుందని పేర్కొంది. ప్రధాన నరేంద్ర మోడీ గత ఏడాది నవంబరు 8న రూ. 1,000, రూ. 500 నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. నల్లధనం, నకిలీ నగదును నియంత్రించేందుకే ఈ చర్య చేపట్టినట్టు పేర్కొన్నారు. తాజాగా ఆర్‌బిఐ ప్రకటనను ఆర్‌బిఐకి చెంచిన మానిటరీ పాలసీ డిపార్ట్‌మెంట్, స్టాటస్టిక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు భూపాల్ సింగ్, ఇంద్రజిత్ రాయ్‌లు అధికారికంగా విడుదల చేశారు. 2016 నవంబరు 11 నుంచి 2016 డిసెంబరు 30 వరకూ వివిధ బ్యాంకులలో అధికంగా డిపాజిట్టలు జమ అయినట్ల తెలిపారు. ఈ విధంగా డిపాజిట్ల అభివృద్ధి 3.3 నుండి 4.2 పాయింట్ల వరకూ పెరిగినట్లు పేర్కొంది. ఆర్‌బిఐ తాజా నివేదిక ప్రకారం 2016 నవంబరు 11 నుండి డిసెంబరు 30 వరకూ డిపాజిట్ల పెరుగుదల 14.5 శాతంగా నమోదైంది. అంతకుముందు ఏడాది(2015) ఇదే సమయంలో నమోదైన డిపాజిట్ల శాతం 10.3గా ఉంది. దీనికితోడు జిఎస్‌టి అమలు, రియల్ ఎస్టేట్ యాక్ట్-2016, బినామీ ట్రాన్జాక్షన్స్ సవరణ చట్టం-2016 అమలు తరువాత దేశ ఆర్థిక వ్యవస్థలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది.



నోట్ల సైజు, నాణ్యతపై ఆర్బీఐ వివరణ



న్యూఢిల్లీ: కొత్తగా చలామణిలోకి వచ్చిన రూ.500, రూ.2000 నోట్లు వివిధ పరిమాణాలు, డిజైన్లలో ఉన్నాయంటూ పార్లమెంటులో కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనిపై ఆర్బీఐ వివరణ ఇచ్చింది. నోట్ల నాణ్యత నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని ఆర్బీఐ తెలిపింది. నోట్ల తయారీలో అంతర్జాతీయంగా ఉన్నటువంటి అత్యున్నత విధానాలను అవలంబిస్తున్నట్టు పేర్కొంది. నిపుణులైన సిబ్బంది, అధునాతన యంత్రాల ద్వారా నోట్ల ముద్రణ జరుగుతోందని తెలిపింది. నాణ్యత విషయంలో ఎలాంటి తేడా ఉండదని చెప్పింది.

రిలయన్స్ జియో తాజా రికార్డిది



న్యూఢిల్లీ: 4జీ సేవలను అత్యంత తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకువచ్చి ఇండియాలో సరికొత్త టెలికం విప్లవానికి నాంది పలికిన రిలయన్స్ జియో మరో రికార్డును సొంతం చేసుకుంది. జియో అందించే 'మై జియో' యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి 10 కోట్ల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ పై పని చేసే యాప్స ఉచిత డౌన్ లోడ్ లో 'మై జియో' తొమ్మిదో స్థానంలో నిలవడంతో పాటు కేవలం ఏడాది వ్యవధిలోనే జియో ఈ రికార్డును సాధించింది. కాగా, ఈ యాప్ ను వాడుతూ రిలయన్స్ జియో కస్టమర్లు రీచార్జ్ తో పాటు బ్యాలెన్స్ తదితరాలను చెక్ చేసుకోవచ్చు. ఇండియాలో తయారైన మొబైల్ యాప్ లలో 10 కోట్ల మైలురాయిని తాకిన రెండో యాప్ ఇదే కావడం గమనార్హం. ఇక జియో మ్యూజిక్, జియో సినిమా, జియో మనీ వ్యాలెట్, జియో చాట్ తదితర యాప్ లన్నీ కోటికి పైగా డౌన్ లోడ్ లను సాధించాయి.

అభివృద్ధి బాటలో అప్లెక్స్

న్యూఢిల్లీ:దేశంలో అగ్రగామి మల్టీనేషనల్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ మెటీరియల్ కంపెనీ అప్లెక్స్ ప్రతీఏటా 8శాతం అభివృద్ధిని సాధిస్తున్నట్లు ప్రకటించింది. 2017 జూన్‌తో అంతమైన త్రైమాసికంలో ఈ అభివృద్ధి వెల్లడైనట్టు తెలిపింది. ఈ త్రైమాసికంలో నికరలాభం రూ. 93 కోట్లు రాగా, గత ఏడాది ఇదే సమయంలో 86 కోట్ల నికర ఆదాయం సమకూరింది. ఇడిఐటిడిఎ 4శాతం వద్ద స్థిరపడి రూ. 236 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే సమయంలో ఇది 228 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ. 1625 కోట్లుగా నమోదు కాగా గత ఏడాది ఇదే సమయంలో రూ. 1516 కోట్లుగా నమోదైంది.

ట్రంప్ వ్యాఖ్యలతో పెరిగిన ఆయుధాల కొనుగోళ్లు

న్యూఢిల్లీ: ఉత్తర కొరియా, అమెరికాల మధ్య ప్రస్తుతం మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 'యుద్ధానికి సిద్ధం' అనే వ్యాఖ్యలు చర్చనీయాంశమైనాయి. ఈ వ్యాఖ్యల కారణంగా అమెరికా ఆయుధ తయారీ కంపెనీల లాభాలు ఒక్కసారిగా పెరిగాయి. అమెరికా మిత్ర దేశాలన్నీ యుద్ధం వస్తుందేమోనని ఆయుధాల కొనుగోళ్లను ముమ్మరం చేయడంతో ఈ పెరుగుదల సంభవించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఇలా ఆయుధాల కొనుగోళ్లు పెరిగి, అమెరికా కంపెనీలకు లాభాలు రావడం కోసమే ట్రంప్ అలాంటి వ్యాఖ్యలు చేసుంటారని రాజకీయవేత్తలు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వీటిలో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ ఒక్కసారిగా వస్తున్న లాభాలను చూసుకుని అమెరికా ఆయుధ కంపెనీలు ఆనందపడుతున్నాయి. గతంలో సిరియాలో క్షిపణుల దాడికి ముందు కూడా ఆయుధాల అమ్మకాలు పెరిగాయని కంపెనీలు తెలియజేశాయి.

జెట్ ఎయిర్ వేస్ ఇండిపెండెన్స్ డే సేల్

న్యూఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విమానప్రయాణికులకు జెట్ ఎయిర్ వేస్ సంస్థ ఇండిపెండెన్స్ డే సేల్ ను నేటి నుంచి ప్రారంభించింది. తన నెట్ వర్క్ పరిధిలోని 44 దేశీయ గమ్యస్థానాలకు, 20 అంతర్జాతీయ గమ్య స్థానాలకు ఈ రాయితీలు వర్తించనున్నట్టు ప్రకటించింది. ఎకానమీ, బిజినెస్ క్లాస్ టిక్కెట్ ధరలపై వరుసగా 30, 20 శాతం రాయితీ ప్రకటించింది. డొమెస్టిక్ విమాన సర్వీసుల్లో ప్రయాణానికి టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి సెప్టెంబరు 5, అంతర్జాతీయ విమాన సర్వీసులకు సెప్టెంబరు 15 వరకు ఈ ఆఫర్ ను వర్తింపజేసింది. ఈ సందర్భంగా జెట్ ఎయిర్ వేస్ చీఫ్ కమర్షియల్ అధికారి జయరాజ్ షణ్ముగన్ మాట్లాడుతూ, 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఆఫర్ ద్వారా టిక్కెట్లు విక్రయించడాన్ని గొప్పగా భావిస్తున్నామని చెప్పారు.

ఖర్చు పెట్టడంలో ఇండియన్స్ ఘనత!

ఏడాదిలో అమెరికాకు వెళ్లి పెట్టిన ఖర్చు రూ. 87,270 కోట్లు

● 2016లో అమెరికాకు 11.7 లక్షల మంది భారతీయులు ● 2015తో పోలిస్తే పెరిగిన పర్యాటకులు ● విద్య, వ్యాపారం కోసం అత్యధికులు: యూఎస్ వాణిజ్య శాఖ



వాషింగ్టన్: అమెరికాకు వెళుతున్న భారతీయులు అక్కడ విపరీతంగా ఖర్చు పెడుతున్నారు. గత సంవత్సరం మొత్తం 11.7 లక్షల మంది అమెరికాను సందర్శించగా వారు 13.6 బిలియన్ డాలర్లను (సుమారు రూ.87,270 కోట్లు - ఆర్బీఐ శనివారం నాటి రిఫరెన్స్ ఒక డాలర్ కు రూ. 64.1693 లెక్కన) ఖర్చు పెట్టారు. భారతీయులు ఒక ఏడాది వ్యవధిలో అమెరికాలో పెట్టిన ఖర్చులో ఇది సరికొత్త రికార్డు. ఇక అమెరికాకు వెళ్లిన విదేశీయులు పెట్టిన ఖర్చు లెక్కల్లో ఇండియాది ఆరో స్థానం కాగా, పర్యాటకుల సంఖ్య ప్రకారం భారత్ ది 11వ స్థానం. మొత్తం మీద 2016లో 7.56 కోట్ల మంది అంతర్జాతీయ పర్యాటకులు అమెరికాకు వ్యాపారం, వైద్యం, విద్య, పర్యాటకం తదితర వీసాలపై వెళ్లగా, వారంతా 244.7 బిలియన్ డాలర్లను ఖర్చు పెట్టారు. యూఎస్ వాణిజ్య శాఖ అధికారుల గణాంకాల ప్రకారం, 2015తో పోలిస్తే భారతీయులు పెట్టిన ఖర్చు పెరుగగా, మొత్తం విదేశీయుల ఖర్చు ఒక శాతం తగ్గింది. ఇక 2009 తరువాత తొలిసారిగా తమ దేశానికి వచ్చిన విదేశీయుల సంఖ్య కూడా తగ్గిందని వాణిజ్య శాఖ తన వార్షిక నివేదికలో పేర్కొంది. అమెరికాకు వెళ్లిన వారిలో సంఖ్య పరంగా, ఖర్చు పరంగా చైనా మొదటి స్థానంలో నిలిచింది. చైనీయులు 33 బిలియన్ డాలర్లను ఖర్చు పెట్టగా, ఆ తరువాతి స్థానంలో మెక్సికో నిలిచింది. మెక్సికన్లు 20.2 బిలియన్ డాలర్లను అమెరికాలో వాడేశారట. ఇటీవలి కాలంలో అమెరికాకు మరింత మిత్రదేశంగా మారిన దక్షిణ కొరియా నుంచి వచ్చిన సందర్శకుల సంఖ్య 12 శాతం పెరిగినట్టు గణాంకాలు చూవుతున్నాయి.

సోషల్ మీడియా నయా సంచలనం 'సరాహ్'

● భలే ఉందంటున్న స్మార్ట్ ఫోన్ యూజర్లు ● మెసేజ్ పంపినా, వచ్చినా ఎవరి నుంచో తెలియదు ● ఆ ప్రత్యేకతే యాప్‌ను స్పెషల్‌గా మార్చింది ● శరవేగంగా పెరుగుతున్న డౌన్‌లోడ్‌లు ● పరిచయం లేని వారికి కూడా మెసేజ్‌లు పంపే అవకాశం ● ఫ్లాగ్ చేసుకోవచ్చు, డిలీట్ చేయవచ్చు ● తమకు తిట్లే అధికంగా వస్తున్నాయని చెబుతున్న సరాహ్ వినియోగదారులు

న్యూఢిల్లీ: సరాహ్... సోషల్ మీడియా ప్రపంచంలో తాజా సెన్సేషన్. చాలా త్వరగా పావ్యులర్ అయిపోయింది. ఈ యాప్ లోడ్ చేసుకుంటే, మెసేజ్ లు పంపినా, వచ్చినా అవి పంపిన వారి వివరాలు తెలియకపోవడమే దీని ప్రత్యేకత. ఆ ప్రత్యేకతే దీన్ని స్మార్ట్ ఫోన్ యూజర్లకు దగ్గర చేసింది. అజ్ఞాత రూపంలో మెసేజ్ లు పంవుతూ, పరిచయం లేని వారి నుంచి స్వీకరిస్తూ ఉండవచ్చు. అంతేకాదు, ఎటువంటి లాగిన్ అవసరం లేకుండానే వాడుకోవచ్చు. బీబీసీ రిపోర్టు ప్రకారం ఈజిప్ట్, సౌదీ అరేబియా దేశాల్లో శరవేగంగా, ఎన్నో దేశాల్లో వేగంగా ఈ యాప్ విస్తరిస్తోంది.


ఈ యాప్ లో రిజిస్టర్ అయి, ప్రొఫైల్ ను సెట్ చేసుకుంటే, అది అందరికీ కనిపిస్తుంది. మీకు ఏదైనా మెసేజ్ పెడితే, అది ఇన్ బాక్స్ లోకి వస్తుంది. దాన్ని చూసిన తరువాత ఎవరు పంపారో తెలిస్తే, వారి పేరును యూజర్ యాడ్ చేసుకోవచ్చు. మెసేజ్ లను ఫ్లాగ్ చేయడం, డిలీట్ చేసుకోవడం, రిప్లయ్ ఇవ్వడం వంటివి చేసుకోవచ్చు. గూగుల్ ప్లేలో శరవేగంగా దూసుకెళుతున్న ఈ యాప్ కు 10 వేలకు పైగా ఫైవ్ స్టార్ రేటింగ్ రివ్యూలు వచ్చాయి. అయితే, ఈ రివ్యూలు రాసిన వారిలో చాలా మంది తమకు తిట్లు, శాపనార్థాలు మెసేజ్ లుగా వస్తున్నాయని చెబుతున్నారు.

ఇక ఈ యాప్ దూసుకెళుతుండటంతో, యూజర్ అనుభూతిని మరింతగా పెంచాలని డెవలపర్లు నిర్ణయించుకున్నారు. ప్రైవసీ ఆప్షన్లు ప్రవేశపెట్టి, సెర్చ్ రిజల్ట్స్ నుంచి ప్రొఫైల్ ను తొలగించడం, ఆడియన్స్ సంఖ్యపై నియంత్రణ, అనాథరైజ్డ్ యూజర్లను బ్లాక్ చేయడం వంటివి చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు యాప్ ను అభివృద్ధి చేసిన టీమ్ చెబుతోంది. తెలియని వారి ప్రొఫైల్ చూసి మెసేజ్ చేయడం, తెలియని వారి నుంచి మెసేజ్ లు అందుకోవడం బాగుందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు. ఈ యాప్ ఆండ్రాయిడ్ తో పాటు ఐఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్స్ లోనూ అందుబాటులో ఉంది. సరాహ్ ను ఉచితంగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.



> ఈ యాప్ లోడ్ చేసుకుంటే, మెసేజ్ లు పంపినా, వచ్చినా అవి పంపిన వారి వివరాలు తెలియకపోవడమే దీని ప్రత్యేకత. ఆ ప్రత్యేకతే దీన్ని స్మార్ట్ ఫోన్ యూజర్లకు దగ్గర చేసింది. అజ్ఞాత రూపంలో మెసేజ్ లు పంపుతూ, పరిచయం లేని వారి నుంచి స్వీకరిస్తూ ఉండవచ్చు. అంతేకాదు, ఎటువంటి లాగిన్ అవసరం లేకుండానే వాడుకోవచ్చు.

పగలని తడవని ఆర్మర్ 2 స్మార్ట్ ఫోన్



న్యూఢిల్లీ: అంతసులభంగా పగలని, నీటిలో పడినా ఏమీ కాకుండా సురక్షితంగా ఉండే ఆర్మర్ 2 ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ను యూల్ ఫోన్ సంస్థ విడుదల చేసింది. ఈ నెల 15 నుంచి లభ్యం కానున్న ఈ ఫోన్ ప్రత్యేకతల గురించి చెప్పాలంటే, గ్లాస్ ఫైబర్, రీన్ ఫోర్సడ్ పాలీకార్బొనేట్, మెటల్ తో ఈ ఫోన్ ను రూపొందించారు. - 40 డిగ్రీల నుంచి 80 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ పని చేసే సామర్థ్యం ఉంది. 5 అంగుళాల హెచ్ డీ డిస్ ప్లే, గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్, డ్యుయల్ సిమ్, 4700 ఎంఎహెచ్ బ్యాటరీ, 2.6 గిగా హెడ్జ ఆక్టాకోర్ ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్, 64 స్టోరేజ్, 256 జీబీ ఎక్స్ పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 7.0 నూగట్, ఫింగర్ ప్రింట్ సెన్సార్ తో కేవలం 0.1 సెకండ్ల సమయంలోనే అన్ లాక్ చేసుకోవచ్చు. 16 మెగా పిక్సల్ వెనుక కెమెరా, 8 మెగా పిక్సల్ సెల్ఫీ కెమెరా వంటి ప్రత్యేకతలు ఉన్న ఈ ఫోన్ డార్క్ గ్రే, గోల్డ్ రంగుల్లో లభిస్తోంది. దీని ధర విషయానికి వస్తే రూ.17.300.

రెడ్ మి నోట్ 4 విక్రయాల్లో అరుదైన రికార్డు: న్యూఢిల్లీ: రెడ్ మి నోట్ 4 విక్రయాల్లో మరో రికార్డు సృష్టిచింది.5 మిలియన్ రెడ్ మి నోట్ 4 మొబైల్స్ ను ఇప్పటివరకు విక్రయించినట్టు ఆ సంస్థ ప్రొడక్ట్ మేనేజర్ జై మని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ ద్వారా ఓ ప్రకటన చేశారు. ఆరు నెలల కాలంలో రికార్డు స్థాయిలో ఈ ఫోన్ అమ్మకాలు నిర్వహించినట్టు చెప్పారు. కాగా, ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్ గా రెడ్ మి నోట్ 4 రికార్డు సృష్టించింది. 2 జీబీ ర్యామ్ 32 జీబీ ఇంటర్నల్ మెమొరీ కలిగి ఉన్న ఈ ఫోన్ ధర రూ.9999 కాగా, 3 జీబీ ర్యామ్ ఫోన్ ధర రూ.10,999గా ఉంది.

కన్నడనాట ఉపేంద్ర పార్టీ

- స్వయంగా వెల్లడించిన నటుడు
- అవినీతి రహిత రాజకీయ పార్టీ ఏర్పాటుచేస్తా!
- 13 నిమిషాల నిడివి ఉన్న ఆడియో మెసేజ్ విడుదల



బెంగళూరు: అవినీతి రహిత రాజకీయ పార్టీ ఏర్పాటుచేసి, రాజకీయ రంగ ప్రవేశం చేస్తానని కన్నడ నటుడు ఉపేంద్ర చెప్పారు. ఒక ఆడియో మెసేజ్ ద్వారా ఆయన విషయాన్ని వెల్లడించారు. 13 నిమిషాల నిడివి ఉన్న ఈ ఆడియో మెసేజ్‌లో ఆయన రాజకీయ రంగప్రవేశం ఎందుకు చేయాలనుకుంటున్నారనేది వివరించారు. మన నాయకులకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు కావాల్సిన విద్యార్హతలు లేకున్నా పర్లేదు. కానీ వారికి వారి నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి, వాటి పరిష్కారాల గురించి కనీస అవగాహన ఉండాలి అని ఆయన పేర్కొన్నారు. రాజకీయ నేతలకు తమ నియోజకవర్గం మీద ఉన్న అవగాహన ఆధారంగా వారికి ఒక పరీక్ష పెట్టి తర్వాతే టికెట్ ఇవ్వాలని ఆయన చెప్పారు. రాజకీయాల్లోకి డబ్బు రావడం వల్ల వ్యవస్థ చెడిపోయిందని, అలాంటి వారిని ప్రోత్సహించకుండా, ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేసే వారికి ప్రాధాన్యమివ్వాలని ఆయన ఆడియోలో సూచించారు. అలా పని చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కానీ నాకు మీ నమ్మకం కావాలి. పార్టీ ఫండ్ అవసరం లేని రాజకీయ పార్టీని నేను పెడతాను. ఇతర పార్టీల్లా నేను పెద్ద పెద్ద మీటింగులు పెట్టను. కేవలం పత్రికలు, సోషల్ మీడియా, టీవీ ఛానళ్ల ద్వారానే నా ప్రచారం కొనసాగిస్తాను అని ఉపేంద్ర అన్నారు. శనివారం సాయంత్రంలోగా తన పార్టీకి సంబంధించిన పూర్తి వివరాలను ఉపేంద్ర వెల్లడించనున్నట్లు సమాచారం.

మరణం కాదిది నరమేధం

- అనంతలోకాల్లో 63 మంది చిన్నారులు
- ప్రాణవాయువు లేక ప్రాణాలొదిలారు
- ఆక్సిజన్ అందుబాటులో లేకనే అనర్థం
- మూడు రోజుల వ్యవధిలో 38మంది మృతి
- చిన్నారుల మృతిపై యూపీ సర్కార్ సీరియస్
- ఆస్పత్రి సూపరింటెండెంట్ తొలగింపు
- అక్సిజన్ సర ఫరా కేంద్రపై దాడులు
- చిన్నారుల మృతిపై మంత్రి వివరణ
- ఆరేళ్లలో 3 వేల మంది చిన్నారుల మృతి
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మరణాలు -గులాంనబీ ఆజాద్



(హైదరాబాద్, న్యూస్ నెట్‌వర్క్): నిర్లక్ష్యం ఫలితం 63మంది చిన్నారులకు నిండు నూరేళ్లు నిండాయి. ఆసుపత్రి వర్గాల అలక్ష్యం అభం శుభం తెలియని నవజాత శిశువుల మరణానికి కారణమైంది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిన్నారుల మరణాలపై అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నాయి. కాగా ఆక్సిజన్ సరఫరా అందకపోవడంతో చిన్నారులు మృతి చెందిన ఘటనను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు. గోరఖ్‌పూర్‌లోని బాబా రాఘవ్‌దాస్ మెడికల్ కళాశాలలో గత మూడు రోజుల వ్యవధిలో ఆక్సిజన్ అందక 38 మంది చిన్నారులు మృతిచెందిన సంగతి తెలిసిందే. బకాయిల కారణంగా ఆక్సిజన్ సరఫరా చేసే సంస్థ సరఫరా నిలిపివేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా, వేర్వేరు కారణాల రీత్యా ఈ నెల 7 నుంచి సుమారు 63 మంది ప్రాణాలు కోల్పోవడం యూపీలో కలకలం సృష్టించింది. దీనిపై ఉప ముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్ మౌర్య విచారం వ్యక్తంచేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇదిలావుండగా ఈ ఘటనపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. చిన్నారుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ బృందం గోరఖ్‌పూర్ ఆస్పత్రిని సందర్శించింది. ఈ సందర్భంగా రాజ్యసభలో ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్ మాట్లాడుతూ.. ఈ ఘటన చాలా బాధాకరమని, యూపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే చిన్నారుల మృతిచెందారని అన్నారు. ఈ వ్యవహారంలో ఆరోగ్య శాఖకు చెందిన ఇద్దరు మంత్రులు, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వారికి ఒక్క నిమిషం కూడా తమ పదవుల్లో కొనసాగే అర్హత లేదన్నారు. ఈ ఘటన నుంచి సీఎం యోగి ఆదిత్యనాథ్ వెనక్కి వెళ్లలేరని, దేశం మొత్తానికి ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలావుండగా ప్రాణ వాయువు సరఫరా ఆగిపోయి దాదాపు 63 మందికి పైగా చిన్నారులను బలితీసుకున్న బాబా రాఘవ్ దాస్ ఆసుపత్రి ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లోనే అతిపెద్దది కావడం గమనార్హం. అటువంటి వైద్యకళాశాల ఆసుపత్రిలో సరైన వసతులు లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

ఆదిత్యనాథ్ రాజీనామాకు డిమాండ్ : ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆస్పత్రిలో 63 మంది చిన్నారులు మృత్యువాతపడిన ఘటనలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. శనివారం మధ్యాహ్నం లక్నోలో ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ అధ్యక్షతన అత్యున్నత సమావేశం జరిగింది. భేటీ ముగిసిన కొద్ది సేపటికే.. బీఆర్డీ ఆస్పత్రికి ఆక్సిజన్ సరఫరాదారుగా ఉన్న ప్రైవేటు సంస్థ కార్యాలయంపై పోలీసులు, వైద్యాధికారులు సంయుక్తంగా దాడి చేశారు. అక్కడి నుంచి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.అయితే, ప్రభుత్వం తమకు రూ.70 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉన్నదునే, ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడం వల్లే సరఫరా నిలిపివేశామని సదరు ప్రైవేటు సంస్థ వాదిస్తోంది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా శుక్రవారం సాయంత్రానికి 300 ఆక్సిజన్ సిలెండర్లను ఫైజాబాద్ నుంచి గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆస్పత్రికి పంపించామని ఆ సంస్థ పేర్కొంది. సరఫరా దారులపై చర్యలు తీసుకునేది, లేనిదీ ఇంకా స్పష్టత రాలేదు.

సీఎం వెళ్లిపోయిన కొద్దిసేపటికే 23 మంది మృతి : బీఆర్డీ ఆస్పత్రిలో ఆగస్టు 7, 8 తేదీల్లో 21 మంది పిల్లలు చనిపోయారు. గురువారం(ఆగస్టు 9న) ఉదయం సీఎం ఆదిత్యనాథ్ బీఆర్డీ ఆస్పత్రికి వెళ్లి, చిన్నారుల మరణాలపై వైద్యులతో మాట్లాడి, మెరుగైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ సరిగ్గా ఆయన వెళ్లిపోయిన కొద్ది సేపటికే ఒక్కొక్కరుగా చిన్నారులు చనిపోయారు. గురువారం ఒక్కరోజే అత్యధికంగా 23 మంది చనిపోయారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ కొరత ఉందన్న విషయాన్ని అధికారులుగానీ, వైద్యులుగానీ సీఎం దృష్టికి తీసుకురాకపోవడం గమనార్హం. అయితే ఆస్పత్రిలో స్టోర్‌ను నిర్వహిస్తోన్న ఉద్యోగులు.. ఆక్సిజన్ కొరతపై సీఎం ఆదిత్యనాథ్‌కు గురువారం ఉదయమే ఓ లేఖరాసినట్లు వెల్లడి కావడం మరో సంచలనం. ఆగస్టు 7 నుంచి 12 (ఉదయం 11 గంటల) వరకు బీఆర్డీ ఆస్పత్రిలో మొత్తం 63 మంది చిన్నారులు చనిపోయారు. వీరిలో నవజాత శిశువులు కూడా ఉన్నారు.

స్వచ్ఛందంగా సిలిండర్ల సరఫరా : బీఆర్డీ ఆస్పత్రిలో 63 మంది చిన్నారులు చనిపోయిన ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని యూపీ ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. సీఎం ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. మరోవైపు, పలువురు ఆక్సిజన్ సరఫరాదారులు బీఆర్డీ ఆస్పత్రికి స్వచ్ఛందంగా సిలిండర్లను

ఆరేళ్లలో 3వేల మంది మృత్యువాత : 2012 నుంచి ఇప్పటి వరకూ ఈ ఆసుపత్రిలో దాదాపు 3వేల మంది చిన్నారులు మృత్యువాత పడ్డారు. యూపీలో మూడు దశాబ్దాలుగా 50వేల మంది చిన్నారులు కన్నుమూశారు. వారిలో ఎక్కువ మంది చిన్నారులు మెదడు వాపు వ్యాధి బారిన పడి మరణించిన వారే కావడం గమనార్హం. ఉన్న కొద్దిమంది వైద్యులు రోగులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉండటం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. అధిక సంఖ్యలో చిన్నారులు మెదడువాపువ్యాధిగ్రస్తుల వార్డులోనే చేరుతున్నారు. ఆసుపత్రిలోని వెద్యుల నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు చనిపోతున్నారు అని వైద్యశిక్షణ తీసుకుంటున్న ఏకే.ప్రసాద్ వివరించారు. దోమల వల్ల వచ్చే వ్యాధులకు చికిత్స చేసేందుకు ఈ ఆసుపత్రిని ఓ నోడల్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. అందుకోసం బీఆర్‌డీ మెడికల్ కళాశాల యాజమాన్యం మే నెలలో రూ.37కోట్ల నిధులు కావాలంటూ రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. ఈ నిధుల ద్వారా ఆసుపత్రిలో వార్డుల నిర్వహణ, ఐసీయూ, మందుల సేకరణ, వెంటిలేటర్స్, లేబొరేటరీ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావించింది. ఆ ప్రతిపాదనను యూపీ ప్రభుత్వం కేంద్రానికి పంపించగా అందుకు అంగీకారం తెలుపుతూ నిధులు విడుదల చేస్తామని ప్రకటించింది. కానీ ఇప్పటికీ నిధులు రాలేదని.. వాటి కోసం ఎదురు చూస్తున్నామని బీఆర్‌డీకి చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఆ కళాశాల మాజీ ప్రిన్సిపల్ కేపీ.కుష్వాహ మాట్లాడుతూ.. మెదడు వాపువ్యాధిగ్రస్తులకు అందించే చికిత్సకు సంబంధించిన విధానాన్ని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. క్రమశిక్షణతో పనిచేసే వెద్యుల నియామకాన్ని చేపట్టాలని ఆయన కోరారు. రోగుల కోసం ఎన్సెఫాలిటిస్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇటువంటి పరిస్థితులు వచ్చిన సమయంలో మంత్రులు, అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఆసుపత్రిలో కనీస సదుపాయాల విషయంలో పురోగతి మాత్రం రావడం లేదని ఆయన అన్నారు.బీఆర్‌డీ ప్రభుత్వ వెద్యకళాశాల ఆసుపత్రిలో ఆక్సిజన్ సరఫరా నిలిచిపోవడంతో ఇప్పటి వరకు దాదాపు 60మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

చిన్నారుల మృతిపై మంత్రి వివరణ : ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్‌డీ ఆస్పత్రిలో చిన్నారులు ప్రాణాలుకోల్పోవడానికి ఆక్సిజన్ లేకపోవడం కారణం కాదని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సిద్దార్థ నాథ్ సింగ్ అన్నారు. ఇలా ఎందుకు జరిగిందో సీరియస్‌గా దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు. ఈ విషయాన్ని తాము చాలా సున్నితమైనదిగా పరిగణిస్తున్నామని, దాదాపు3గంటలపాటు సమావేశమై తగిన నిర్ణయాలన్ని తీసుకున్నట్లు తెలిపారు. చాలా అర్థమంతమైన చర్చలు జరిగాయని, ప్రజా సమస్యల విషయంలో ప్రభుత్వం వేగంగా ముందుకు కదులుతుందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, సున్నితమైనదని చెప్పారు.ఆస్పత్రిలో ఆక్సిజన్ తక్కువగా ఉందనే విషయం ఎవరూ ముఖ్యమంత్రి ఆదిత్యానాథ్ వచ్చినప్పుడు చెప్పలేదని, కనీసం ఆ ఆలోచన కూడా చేయలేదన్నారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ సంక్షోభం గురించి ప్రభుత్వానికి చెప్పాల్సిన బాధ్యత ఆస్పత్రితేదనని, ఇంత ముఖ్యమైన విషయాన్ని ఎందుకు ఆస్పత్రి వర్గాలు బయటకు చెప్పలేదోనని అనుమానం వ్యక్తం చేశారు. అందుకే ఈ కేసుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయించనున్నట్లు చెప్పారు. ఆక్సిజన్ అందని కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని బీడీఎస్ ఆస్పత్రిలో దాదాపు 60మందికి పైగా చిన్నారులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే.ఈ ఘటన సీఎం యోగి ఎంపీగా బాధ్యతలు వహిస్తున్న గోరఖ్‌పూర్‌లోనే చోటు చేసుకుంది. దీనిపై తీవ్ర దుమారం రేగింది. ఈ ఘటనను ఒక ఊచకోతగా నోబెల్ అవార్డు విజేత కైలాష్ సత్యార్థి అభివర్ణించారు. మరోపక్క, ఈ ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ కూడా తీవ్రంగా స్పందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను మోదీ స్వయంగా పరిశీలిస్తున్నారని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్నారని వివరించింది.

నీది నోరా.. తాటిమట్టా
మంత్రి కాల్వపై జోగిరమేష్ ఫైర్

నంద్యాల, మేజర్‌న్యూస్: భూమా నాగిరెడ్డి ఓ గూండా, ఫ్యాక్షనిస్టు అని అసెంబ్లీ సాక్షిగా విమర్శించిన కాల్వ శ్రీనివాసులు ఇప్పుడు సిగ్గులేకుండా ఎలా ఓట్లు అడుగుతున్నారని వైసీపీ అధికార ప్రతినిధి జోగి రమేష్ మండిపడ్డారు. కాల్వ శ్రీనివాసులది నోరా తాటిమట్టా అని విమర్శించారు. బడుగు బలహీనవర్గాల నుంచి కేఈ కృష్ణమూర్తికి గౌరవప్రదమైన ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన అధికారాలన్నింటినీ తన చెప్పుచేతుల్లోకి తీసుకుని అవమానిస్తున్నారన్నారు. 'బీసీలకు పెద్ద పీట ఇస్తా అన్నావు అంటే పెద్ద కుర్చీనా అని చంద్రబాబును ప్రశ్నించారు. తమ అధికారాలు లోకేష్‌కు ఎందుకిచ్చారో మంత్రి కేఈ చంద్రబాబునాయుడిని ప్రశ్నించాలన్నారు. మంత్రి సోమిరెడ్డి, సోది బాగా చెబుతారని, ఆయన సోమిరెడ్డి కాదు, సోదిరెడ్డి అని విమర్శించారు. వ్యవసాయశాఖను ఆయనకి అప్పగిస్తే, రైతులను గాలికి వదిలేసి, నంద్యాల చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. 'మానిఫెస్టోని భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాగా అందరూ భావించారు కాబట్టే మీకు ఓటేశారు. పూర్తి రుణమాఫీ చేస్తా అన్నావు గాలికి వదిలేసావు. ఇంటికో ఉద్యోగం, డ్వాక్రా మహిళల రుణాలమాఫీ, నిరుద్యోగ భృతి అన్నింటినీ గాలికి వదిలేసినందుకు చంద్రబాబును నడిరోడ్డుపై ఉరితీసినా ఫరవాలేదనే మాట ఐదు కోట్ల మంది ప్రజలంటున్నారు. ఈ ఎన్నిక వైసీపీకి, చంద్రబాబుకు సంబంధించినది. అరిచే కుక్కలను, మొరిగే కుక్కలను నంద్యాల ప్రజలు తరిమికొడతారు. జగన్ పక్షానే నంద్యాల ప్రజలున్నారు" అని జోగి రమేష్ అన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో మేమే గెలుస్తాం
వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి



నంద్యాల, మేజర్‌న్యూస్ : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక విజయంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన శనివారమిక్కడ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలలో తాము గెలుపు కోసమే కాకుండా, మెజారిటీపై కూడా దృష్టి పెట్టామన్నారు. వైఎస్ జగన్‌కు నంద్యాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. చిన్నస్థాయి నేతలను టీడీపీ కొంటోందని, కానీ ప్రజాభిమానాన్ని మాత్రం కొనలేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో పనులు ప్రారంభించి, దానినే అభివృద్ధి అని చంద్రబాబు సర్కార్ చెప్పుకుంటోందని సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. కాగా నంద్యాల నియోజకవర్గంలో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది

మొదటి పేజీ తరువాయి

తొమ్మిది నెలల్లో రంగనాయక్ సాగర్

తెలిపారు. కోటి క్యూబిక్‌మీటర్ల మట్టి పనులు చేయాల్సి ఉందని, ప్రతి రోజు చేసిన పనులపై ఇంజనీర్లు వాట్సాప్‌ద్వారా రిపోర్టు చేయాలని ఆదేశించారు. రంగనాయకసాగర్ జిల్లాలో అతిముఖ్యమైన రిజర్వాయర్ అని తెలిపారు. నీళ్లు ఇవ్వాలంటే రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన భూసేకరణ వేగవంతంగా చేయాలని, రైతులతో మాట్లాడి వారి ఆమోదంతో నోఇఫికేషన్, చెల్లింపులు నెరపాలన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. మట్టిపనులను క్వాలిటీ కంట్రోల్ విభాగం నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరానికి మించి భూసేకరణ చేయొద్దని, అటువంటివి తన దృష్టికి వస్తే భూసేకరణ ఖర్చు ఆయా ఇంజనీర్ల జీతాల నుంచి రికవరీ చేస్తానని హెచ్చరించారు. ఆగస్టు 30లోగా పట్టా అసైన్డ్ ల్యాండ్ భూసేకరణ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

భారత్‌పై పరిమిత సైనిక చర్య

- పరిమిత సైనిక చర్యకు దిగిన చైనా
- సైన్యానికి కీలక ఆదేశాలు ఇచ్చిన చైనా
- బలగాల ఉపసంహరణపై వెనక్కు తగ్గని ఇరు దేశాలు
- డోక్లాం స్టాండాఫ్ నేపథ్యంలో సరిహద్దుల్లో ఉద్రిక్తత
- మరిన్ని బలగాలు, ఆయుధాలు తరలిస్తోన్న భారత్!
- లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు భారత్ బలగాలు
- చైనా విషయంలో భారత్‌కు అమెరికా ప్రశంస
- భారత్ చెబితే ఉత్తర కొరియా వింటుంది: యుఎస్

న్యూఢిల్లీ: డోక్లామ్ ప్రాంతంలోని భారత సైన్యాన్ని ఎలాగైనా తరిమేయాలని నిర్ణయించుకున్న చైనా ప్రభుత్వం తమ సైన్యానికి కీలక ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. గత నెల రోజులుగా పలు మార్లు హెచ్చరికలు పంపినా, ఇండియా వినట్లేదని ఆరోపిస్తూ, పరిమితంగా సైనిక చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతంలో మోహరించిన తమ జవాన్లకు చైనా ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్టు సమాచారం. బలగాల ఉపసంహరణపై ఇరు దేశాలూ పట్టుదలగా ఉన్న నేపథ్యంలో, తొలుత భారీ ఆయుధాలు వాడకుండా భారత జవాన్లను తరిమేసే పనులు మొదలు పెట్టాలని రక్షణ శాఖ నుంచి ఆర్డర్ వచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. భూటాన్ విదేశాంగ మంత్రితో సుష్మాస్వరాజ్ భేటీ అయిన వేళ, చైనా నుంచి ఈ తరహా ఆదేశాలు రావడం గమనార్హం. చైనా ఇచ్చిన తాజా ఆదేశాలపై భారత్ ఇంకా స్పందించాల్సి వుంది. భారత్-చైనా సరిహద్దు వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతుండడంతో భారత్ మరిన్ని బలగాలను తూర్పు సరిహద్దు వెంబడి మోహరిస్తోంది. శుక్రవారం మరిన్ని బలగాలతోపాటు ఆయుధాలను కూడా పెద్ద ఎత్తున తరలించింది. ఇరు దేశాల మధ్య గత రెండు నెలలుగా స్టాండాఫ్ కొనసాగుతుండగా ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మరోవైపు శుక్రవారం తొలిసారి భారత్-చైనాకు చెందిన మేజర్ జనరల్ ర్యాంకు అధికారుల మధ్య సిక్కింలోని నాథు లా బోర్డర్ పర్సనల్ మీటింగ్ (బీపీఎం) పాయింట్ వద్ద అత్యున్నత స్థాయి ఫ్లాగ్ మీటింగ్ జరిగింది. ఆగస్టు 8న ఇరు దేశాల బ్రిగేడ్ కమాండర్ల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. కాగా, చైనా సరిహద్దు వ్యాప్తంగా ఉన్న సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఆపరేషనల్ అలెర్ట్ ఏరియాల్లోకి భారత దళాలు కదులుతున్నాయి. లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు 4,057 కిలోమీటర్ల వ్యాప్తంగా భారత దళాలు పూర్తి సిద్ధంగా ఉన్నాయి. శుక్రవారం భారత రక్షణ శాఖా మంత్రి లోక్‌సభలో మాట్లాడుతూ.. ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మన రక్షణ దళాలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. భారత్‌పై అమెరికా ప్రశంసల జల్లు కురిపించింది. చైనా విషయంలో భారత్ చాలా పరిణితి చెందిన శక్తిగా వ్యవహరిస్తోందని, ఆ దేశం మాత్రం అసహనంతో వ్యవహరిస్తోందని పేర్కొంది. అమెరికాకు చెందిన నేవీ యుద్ధ కళాశాలకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్ జేమ్స్ ఆర్ హోమ్స్ భారత్ చైనా మధ్య నెలకొన్న డోక్లామ్ విషయంపై స్పందించారు. గత 50 రోజులుగా రెండు దేశాల మధ్య ఈ సమస్య రగులుతుందని, ఇప్పటి వరకు తాను చేసిన విశ్లేషణలో భారత్ చాలా వ్యూహాత్మకంగా, పరిణతి చెందిన దేశంగా వ్యవహరించిందని అన్నారు. భారత్ చేస్తూ వస్తున్న పనులన్నీ కూడా సరైనవేనని, వివాదం విషయంలోగానీ, సమాధానం ఇవ్వడంలోగానీ చైనాకంటే గొప్పగా భారత్ వ్యవహరిస్తోందంటూ ఆయన కితాబిచ్చారు. భారత్ చాలా పరిణతి చెందిన శక్తిగా వ్యవహరిస్తూ ఓ పరిపక్వత లేని పెంకితనంతో వ్యవహరించే దేశం ఎలా వ్యవహరిస్తుందో అలాంటి దేశంగా చైనాను ప్రపంచానికి చూపిస్తోంది. సరిహద్దు వద్ద వివాదం కొనసాగించాలని చైనా చూస్తున్నట్లు తెలుస్తోందన్నారు. హిమాలయాల సరిహద్దు విషయంలో కూడా ఆయన స్పందిస్తూ ప్రధాని నరేంద్రమోదీగానీ, ఆయన సలహాదారులుగానీ ఈ విషయంలో అమెరికా జోక్యాన్ని ఆహ్వానించబోరని, ఒక వేళ ఆ సమస్య ముదిరితే మాత్రం భారత్‌కు మద్దతుగానే అమెరికా వస్తుందని తెలిపారు. ఉత్తర కొరియా అణు సంక్షోభ సమస్యను భారత్ తీర్చగలదని అమెరికాకు చెందిన ఉన్నత శ్రేణి కమాండర్ అడ్మిరల్ హ్యారీ హ్యారీస్ విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌ది చాలా బలమైన గొంతు అని, సమస్యను చాలా చక్కగా వివరించగల సొత్తు భారత్ సొంతమని ఆయన తెలిపారు. 'భారత్‌ది చాలా పెద్ద స్వరం అని నేను అనుకుంటున్నాను. భారత్ స్వరాన్ని ప్రజలు వింటారు. ఉత్తర కొరియా విషయంలో భారత్ సహాయం చేయగలదు. ఉత్తర కొరియా చేస్తున్న పనులు ఎంత ప్రమాదకరమైనవని అమెరికా భావిస్తుందో అదే విషయాన్ని భారత్ మరింత స్పష్టంగా ఉత్తర కొరియాకు అదే విదంగా ప్రపంచానికి చెప్పగలదు' అని ఆయన అన్నారు. భారత్ ఎలాంటి పాత్ర పోషించాలనుకుంటుందో ఆ దేశమే నిర్ణయించు కోవా లని చెప్పారు. గత నెలలో రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన అనం తరం అమెరికా ఉత్తర కొరియా మధ్య తీవ్ర వివాదం నెలకొన్న విషయం తెలిసిందే.

గువామ్‌కు జపాన్ రక్ష

ప్రసార సంస్థ ఎన్ హెచ్కే వెల్లడించింది. ఈ మేరకు టెలివిజన్ ఫుటేజ్ ని కూడా విడుదల చేసింది. ఈ వీడియోలో మిలటరీ వాహనాలు భారీ యంత్ర సామాగ్రిని, లాంచర్లను తీసుకు వెళుతున్నట్టు కనిపిస్తోంది. ఉపరితలంపై నుంచి గాల్లోని మిస్సైళ్లను నాశనం చేసే క్షిపణులతో పాటు, జలాంతర్గాముల నుంచి క్షిపణులను పేల్చే సిస్టమ్ ను కూడా జపాన్ సిద్ధంగా ఉంచింది. కాగా, అమెరికా, ఉత్తర కొరియాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏ క్షణం ఉత్తర కొరియా విరుచుకుపడుతుందోనన్న ఆందోళన సర్వత్ర నెలకొంది. ఉత్తర కొరియా కనుక తెలివి తక్కువగా ప్రవర్తిస్తే బుద్ధి చెప్పేందుకు అమెరికా పూర్తి సన్నద్ధంగా ఉందని, ఆ దేశంపై మిలటరీ చర్యకు రెడీగా ఉన్నామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా కిమ్ జోంగ్ ఉన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలను మానుకోవాలని, ఇరు దేశాలు అణ్వస్త్ర సామర్థ్యాన్ని కలిగి ఉండడంతో ఘర్షణ వాతావరణానికి చెక్ పెట్టాలని హితవు పలికారు. మిలటరీ మొత్తం ఎక్కడికక్కడ సిద్ధంగా ఉంది. నార్త్ కొరియా కనుక తెలివితక్కువగా వ్యవహరిస్తే రంగంలోకి దిగక తప్పదు. కిమ్ జాంగ్ మరో దారి చూసుకోకా తప్పదు అని ట్రంప్ ట్వీట్ చేశారు. అమెరికా సమీపంలోని గువామ్ ద్వీపంపై అణ్వాయుధ దాడికి దిగుతామన్న కిమ్ హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు జారీ చేశారు. కిమ్ కనుక గువామ్‌పై దాడికి దిగితే నార్త్ కొరియాలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరని ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. కిమ్ గువామ్‌ను కానీ, అమెరికాను కానీ, జపాన్‌ను కానీ, దక్షిణ కొరియాను కానీ భయపెట్టలేరు. ఇది నిజం అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా దళాలు పూర్తి సన్నద్ధంగా ఉన్నాయన్న ట్రంప్ ట్వీట్ తర్వాత యూఎస్ పసిఫిక్ కమాండ్ రీట్వీట్ చేస్తూ గువామ్‌లో అమెరికాకు చెందిన యూఎస్ఏఎఫ్ బీ-1బీ లాన్సర్ బాంబర్లు సిద్ధంగా ఉన్నట్టు పేర్కొంది. ఉత్తర కొరియా దేశం అమెరికాను బెదిరించే స్థాయికి వచ్చిందంటే తనకు నమ్మశక్యం కాకుండా ఉందని 2007లో రక్షణ శాఖ కార్యదర్శిగా, అంతకుముందు ఉత్తర కొరియాలో అమెరికా రాయబారిగా పని చేసిన విలియమ్ పెర్రీ వ్యాఖ్యానించారు. తాను ఉత్తర కొరియాలో గడిపిన వేళ తనకు కనిపించిన ఉత్తర కొరియాకు, ఇప్పుడున్న దేశానికీ పోలిక లేదని ఆయన అన్నారు. కరవు, కాటకాలతో అల్లాడే పేద దేశమైన ఉత్తర కొరియా, నేడు అణు బాంబులు తయారు చేస్తూ, యూఎస్ నే బెదిరించాలని చూస్తోందని అన్నారు. 2000 సంవత్సరంలో జార్జ్ బుష్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వేళ, ఉత్తర కొరియాతో చర్చలు జరిపే అంశం చర్చకు వచ్చినప్పటికీ, దానికాయన నిరాకరించారని గుర్తు చేసిన విలియమ్ పెర్రీ, అప్పటి నుంచే ఉత్తర కొరియా అణ్వాయుధాల తయారీని విస్తృతం చేసిందని తెలిపారు. ఇక అమెరికా ఓ చిన్న సైనిక దాడి జరిపినా ఉత్తర కొరియాకు పెను నష్టమేనని వ్యాఖ్యానించిన ఆయన, ఆనాడు బుష్ ఉత్తర కొరియాను అణచిచేసి వుంటే ఇప్పుడిలా మాట్లాడే పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. రాత్రికి రాత్రి ఉత్తర కొరియాపై యుద్ధానికి దిగుతామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో చైనా జోక్యం చేసుకోంది. శనివారం ఏకంగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ రంగంలోకి దిగి అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్ చేసి సముదాయింపు చర్యలకు దిగారు. దయచేసి ఒకరినొకరు రెచ్చగొట్టుకునే మాటలు ఆపేయ్యాలని, ఉద్రిక్త పరిస్థితులు మరింత పెద్దవి చేసే పనులు మానుకోవాలని సూచించారు. అంతేకాకుండా కొన్ని ప్రముఖ పార్టీ నేతలకు కూడా ఫోన్‌లు చేసి ఉత్తర కొరియాతో సమస్యను చర్చల ద్వారా, రాయబారాల ద్వారా, రాజకీయంగా పరిష్కరించుకోవాలే తప్ప యుద్ధం ద్వారా కాదని కోరారు. కొరియా ద్వీపంలో అణు పరీక్షలు జరగకుండా అణ్వాయుధాల తయారీలేకుండా తటస్థీకరించడమే అమెరికా, చైనాల అజెండా అని, ఆ ప్రాంతంలో శాంతి పరిస్థితులు, స్థిరత్వం కొనసాగింపు తమ ఉమ్మడి బాధ్యత అని చెప్పినట్లు అక్కడి మీడియా తెలిపింది. అయితే, ఈ ఫోన్ కాల తర్వాత అమెరికా, చైనా మధ్య మరింత అవగాహన పెరిగిందని ట్రంప్ అన్నట్లు మీడియా వెల్లడించింది.

మొదటి పేజీ తరువాయి

గాడితప్పిన కేసీఆర్ జమానా



వ్యక్తం చేశారు. జీతాలు భారీగా పెంచాల్సినంత ఘనకార్యం వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్ష 7 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేస్తామని సిఎం అసెంబ్లీ సాక్షిగా చెప్పారని అయితే సిఎం హామీని కార్యరూపంలోకి తెవడానికి టిఎస్ పి ఎస్ సి ఇంతవరకు కనీస చర్యలు తీసుకోలేక పోయారని, అందుకే వారికి బహుమతిగా జీతాలు పెంచారా? లేక తెలంగాణ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నందుకు జీతాలు పెంచారా? అని ఎద్దేవాచేశారు. టిఎస్ పి ఎస్ సి గత మూడేళ్ల కాలంలో జారీ చేసిన నోటిఫికేషన్లు, నియామకాలు అన్నీకూడ వివాదాస్పదం అయ్యాయని ఆయన గుర్తుచేశారు. టిఎస్ పి ఎస్ సి అవగాహన రాహిత్యం కారణంగా ఎన్నో వివాదాలు ఉత్పన్నం అయ్యాయని ఫలితంగా నిరుద్యోగుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని విమర్శించారు. గ్రూప్ 2 పరీక్షలలో 52 వేల మంది వైట్నర్ వాడిన కారణంగా ఏర్పడిన వివాదం కాకుండ ఆ పరీక్షలకు సంబందించిన 1 వ కీ లో 17 ప్రశ్నలను, 2 వ కీ లో 15 ప్రశ్నలను, మళ్లీ 3 వ కీ లో 6 ప్రశ్నలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అలాగే కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబందించిన నియామకాల్లోను సాంకేతిక తప్పులు దొర్లి ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ఉద్యోగాలు రాకపోగా తక్కువ మార్కులు వచ్చిన వారికి ఉద్యోగాలు రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఒక్క నిర్వాకంపైనే న్యాయస్థానంలో 36 రిట్లు, 2 పిల్స్ విచారణలో ఉన్నాయని వెల్లడించారు. పొరుగు రాష్ట్రంలో ఎస్సై ఉద్యోగాలకు తెలంగాణ కంటే 6 నెలలు ఆలస్యంగా నోటిఫికేషన్ ను జారీ చేసినా నియామకపు ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు శిక్షణకు పంపడం జరిగిందని రేవంత్ ప్రస్తావించారు. అయితే రాష్ట్రంలో టిఎస్ పి ఎస్ సి ద్వారా ఎస్సైల నియామకపు ప్రక్రియ చేపట్టి 19 నెలలు దాటిపోతున్నా ఇప్పటి వరకు ఫలితాలను కూడ విడుదల చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఫలితాలను ఎందుకు ప్రకటించడం లేదో, ఎప్పుడు ప్రకటిస్తారో చెప్పే పరిస్థితిలో కూడ టిఎస్ పి ఎస్ సి లేదని దుయ్యబట్టారు. అలాగే గురుకుల నోటిఫికేషన్ విషయంలో కూడ వివాదాలు తలెత్తాయని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా సర్వీస్ కమీషన్ వివాదాలలో కూరుకుపోయి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటాలు ఆడుతోందని విమర్శించారు. ఈ దుస్థితిపై ఎప్పుడు సమీక్షించడానికి కూడ తీరికలేని సిఎం కేసిఆర్ ఇప్పుడు టిఎస్ పి ఎస్ సి సభ్యుల జీతాలను భారీగా పెంచేసి రూ. 30 లక్షలు బకాయిలతో ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. వారికి 10 వేలు ఇవ్వలేరు.. వీరికి లక్ష 45 వేలు ఇస్తారా..? రాష్ట్రంలో పోలీసులతో సమానంగా విధులను నిర్వహిస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉంటున్న హోంగార్డుల వేతనాలను మరో 10 వేలు పెంచమంటే ససేమిరా అంటున్న ప్రభుత్వం టిఎస్ పి ఎస్ సి సభ్యుల వేతనాలను మాత్రం ఒకేసారి లక్ష 45 వేలు పెంచడం ఎంతవరకు న్యాయమని రేవంత్ నిలదీశారు. ఆర్టీసి కార్మికులకు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సవరించిన పిఆర్ సి బకాయిలను ఇప్పటిదాకా ప్రభుత్వం చెల్లించలేదని ఈ విషయం గురించి ఉద్యోగులు కార్మికులు చేస్తున్న విజ్ఞప్తులను ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. అలాగే గత ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు వేతనాల పెంపుకోసం ఆందోళన చేసినప్పుడు ప్రభుత్వం వారి వేతనాలను పెంచడానికి అంగీకరిస్తూ జీవో నెం. 14 ను జారీ చేసిందని తెలిపారు. అయితే ఈ జీవోను ఇప్పటి వరకు కేవలం జీహెచ్ ఎమ్ సి పరిధిలో మాత్రమే అమలు చేస్తోందన్నారు. ఈ కారణంగా జిహెచ్ ఎమ్ సి లో పనిచేస్తున్న స్వీపర్లకు రూ. 14,500 దాకా వేతనం వస్తుంటే మిగిలిన 30 జిల్లాల పరిధిలోని మున్సిపాలిటిలలో పనిచేస్తున్న స్వీపర్లకు రూ. 5 వేల నుంచి 6 వేల దాకా మాత్రమే వేతనం అందుతున్నాయని చెప్పారు. ఈ ద్వంద్వ విధానంతో రాష్ట్రంలోని హైదరాబాద్ మినహా మిగిలిన మున్సిపాలిటిలలో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది కార్మికులకు అన్యాయం జరుగుతోందని వివరించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యంలేని (అన్ స్కిల్డ్) కార్మికులకు కనిష్టంగా రూ. 12,500 వేతనం ఇవ్వాలని ఆదేశిస్తూ జారీ చేసిన జీవో నెం. 14 ను కొన్ని శాఖలలో అమలు చేస్తూ మరికొన్ని శాఖలలో అమలు చేయకపోవడంపై ఉద్యమించడానికి కూడ కార్మికులు సన్నద్ధం అవుతున్నారని వివరించారు. అలాగే కనీస వేతనాన్ని ఉమ్మడి రాష్ట్రంలో 2007 లో సవరించడం జరిగిందని ఇప్పటిదాకా మళ్లీ కనీస వేతనాన్ని పెంచడం జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని కూడ ఇప్పటి వరకు పట్టించుకోకుండా ప్రభుత్వం కార్మికుల పొట్టకొడుతోందని దుయ్యబట్టారు.

నగరం చుట్టూ హరితవనాలు

జింకల పార్క్‌ను సందర్శించిన మంత్రి జోగు రామన్న

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : నగరంలోని వనస్థలిపురం లో ఉన్న జింకల పార్కును మంత్రి జోగు రామన్న ఇవాళ సందర్శించారు. అనంతరం మాట్లాడిన మంత్రి... హైదరాబాద్ చుట్టూ పచ్చదనాన్ని పెంచి, అటవీ బ్లాకులను మరింత అభివృద్ధి చేయాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాలతో పార్కులలో పర్యటిస్తున్నానని ఆయన తెలియజేశారు. దేశంలో ఏ నగరానికీ లేని ప్రత్యేకతలు హైదరాబాద్ కు ఉన్నాయన్నారు. చుట్టుపక్కల సుమారు 99 పార్కులతో నగరం నిండి ఉందన్నారు. గత పాలకులు హైదరాబాద్ కు సౌకర్యాల కల్పనను విస్మరించారని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. స్వచ్ఛమైన వాతావరణం, కుటుంబాలతో సహా సేదతీరేందుకు వీలుగా పార్కులను తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు.

రూ. 100 కోట్లు ఖర్చు చేసైనా పార్కులను అభివృద్ధి చేయాలన్నదే సీఎం సంకల్పమని తెలియజేశారు. అటవీ భూములను ఆక్రమణల నుంచి కాపాడి అభివృద్ధి చేస్తామన్నారు. పార్కుల దగ్గర ఉన్న చెత్త డంపింగ్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏల సమన్వయంతో ఈ కార్యక్రమాలన్నీ త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



పైపై మెరుగులు

కూరగాయాల్లో రసాయాన అవశేషాలు
పండ్ల విక్రయాల్లోను మాయ
ఏ కాలంలో దొరికే పండ్లను అప్పుడే తినాలి
సహజ వాసన రాదు, రుచిలోనూ తేడా వస్తుంది
జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు



కరీంనగర్– సూర్యప్రధానప్రతినిధి : మనం ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాలు ఎంతో అవసరం. ఈ క్రమంలో ఆహారంలో ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు తీసుకుంటాం ముఖ్యంగా ఆరోగ్యం స్పృహ పెరుగుతున్న నేపథ్యంలో ఇటీవల పండ్ల వినియోగం బాగా పెరిగింది. అయినా పోషక విలువలు మెండుగా ఉండే కూరగయాలు, పండ్లు తీసుకుంటున్న వారు అనారోగ్యం బారిన పడుతున్నారు. దీనికి కారణం క్రిమిసంహారక రసాయానలు వినియోగించి పండించడమే కాకుండా త్వరగా పక్వానికి వచ్చేందుకు, ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు పలు రకాల రసాయనాలు వినియోగిస్తున్నారు. సహజత్వానికి బదులుగా రసయానాలతో పండిస్తున్న పండ్లు, కూరగాయాల్లో పోషక విలువలు కన్నా హానికారక అవశేషాలే అధికంగా ఉంటున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పైపై పూతలు, నిగనిగలాడుతున్న కూరగాయాలు, పండ్లను చూసి మోసపోతే అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్లేనని హెచ్చరిస్తున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. మీడియా, సామాజిక మాధ్యమాలతో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరికి అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు తినడానికి ఎక్కువ ఇష్టపడుతున్నారు.గతంతో పోలిస్తే ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, రామగుండం నగరాలతో పాటు జగిత్యాల, సిరిసిల్ల, కోరుట్ల, మెట్‌పల్లి, పెద్దపల్లి పట్టణాల్లో వీటి వినియోగం బాగా పెరిగింది. కొంచెం ఆర్థిక పరిస్థితి బాగున్నవారు రోజుకు ఒక్కోక్కరు 200–300 గ్రామాల వరకు పండ్లు తీసుకుంటున్నారు. ఆయా సీజన్లలో లభించే పండ్లు ఎక్కువగా కొంటున్నారు.

ఎలా శుభ్రంగా చేయాలంటే...

పాలకూర, తోటకూర, కొత్తిమీరను ఉప్పునీటిలో కొంత సమయం పాటు ఉంచాలి. దీని వల్ల అందులో బ్యాక్టిరియా కొంత వరకు పోతుంది. ఇక వాటిపై దారగా నీటిని పోసి కడగాలి, ఆకులపై ఉన్న అవశేషాలు బయటకు వెళ్లి పోతాయి. మెత్తగా ఉడికిన తరువాతే తినాలి. చాలామంది పచ్చ కూరగాయాలు తినేందకు ఆసక్తి చూపుతున్నారు. రసాయనాలు వాడుతున్న నేపథ్యంలో ఇది అంత శ్రేయస్కరం కాదని వైద్యులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో సేంద్రియ పద్దతిలో పండిన వాటికి గిరాకీ పెరిగింది. నమ్మకమైన చోట ఇలాంటివి తెచ్చుకుని తినడం మంచిది. టమాటాను ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచొద్దు. ఇవి పగిలిన చోట బ్యాక్టిరియా వృద్ధి చెందుతుంది. మిగతా కూరగాయలకు వ్యాపించే ఆరోగ్యాన్ని గుల్ల చేస్తుంది.

పక్వానికి రాకుండానే...

గతంలో మామిడి అరటి పండ్లను మగ్గించడానికి కార్బైడ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు అధికారులు పరిశాలనలో వెల్లడైంది. ఇలాంటివి తింటే క్యాన్సర్‌తో పాటు కాలేయ, జీర్ణకోశ వ్యాధుల ముప్పు ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఉదరకోశ సమస్యలు ఎక్కువ అవుతాయి. దీనిపై అధికారులు దాడులు చేసి కొందర్ని అదుపులోకి తీసుకున్నారు. మామిడి సీజన్ ముగిసి పోవడంతో అరటి, బొప్పాయి. సపోటి ఇతర పండ్లపై కార్బైడ్, అరటికాయలను మాగ బెట్టడానికి ఎథిపాన్ ద్రావణాన్ని వాడుతున్నారు. ఇవి విషతుల్యమైనవి.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలిపి దాదాపు 40లక్షల జనాభా ఉంటారు. సుమారుగా రోజుకు 200 నుండి 300టన్నుల కూరగాయాలు వినియోగిస్తున్నారు. గతంలో సహజ ఎరువుతో పండించేవారు. దిగుబడి కోసం రానురాను కృత్రిమ ఎరువులు, పురుగుల మందుల వినియోగం పెరిగింది. హైపర్, సూపర్ మార్కెట్లలో దొరికే కూరగాయాలు, పండ్లు మంచివని చాలా మంది భ్రమలో ఉంటారు. ఎక్కువ రోజులు నిల్వ ఉంచడానికి ఇరుకైన ప్లాస్టిక్ కవర్లలోచుట్టి ఫ్రీజర్లలో పెట్టడం వల్ల ఇంటికి తెచ్చిన వెంనే త్వరగా పాడైపోతాయి. నిల్వ ఉంచడానికి కొన్ని రకాల మందులు వినియోగిస్తుంటారు. పచ్చి బటానీలను తీసుకుంటే పచ్చగా కనిపించడానికి రంగులో ముంచి తీస్తున్నారు. ఇంటికి తెచ్చి నీటిలో వేయగానే అసలు రంటు బయటపడుతోంది.

వేటిలో ఏ రంగు ఉంటుందో తెలుసా..

యాపిల్ ఏడాదిపాటు యాపిల్ పండ్లు బజారులోఉంటాయి. ఆగస్టు, నవంబర్, జనవరిలో ఎక్కువగా ఉంటాయి. ఆయా సీజన్లలో తినడం మంచిది. జనవరిలో ఎక్కువగా ఉంటాయి. ఆయా సీజన్లలో తినడం మంచిది. మిగతా రోజుల్లో వచ్చేవి ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు రసాయానాలతో పాటు పూత, ఒకరకమైన నూనేను వాడుతుంటారు. నేరేడు. నేరేడు పండ్లు అరుదుగా దొరుకుతుంటాయి. వాటిని తింటే మూత్రపిండాలు మంచిదని వైద్యులు చెబుతున్నారు.అయితే ఇవి ఎక్కువ రోజులు నిల్వ ఉండదు. మెరుపుతో కన్పించేందుకు ఆముదం పూస్తున్నారు. రంగు రెట్టింపు చేసేందుకు నీలం రంగు రసాయానం పూసి నిగనిగలాడేలా చేస్తారు. దీంతో చాలా మంది కొనుగోలు చేస్తుంటారు.పండును కోసి తొనలు తీసే సమయంలో చేతి శుభ్రత చాలా ముఖ్యం లేదంటే బ్యాక్టిరియా అంటుకొని అసలుకే ఎసరు వస్తుంది. మీకు తినాలనిపిస్తే మొత్తం పండునుకొని ఇంటికి తీసుకువెళ్లి తినడం ఉత్తమం.

చనిపోయిన కోల్లు, గొర్రెల మాంసం..

ప్రస్తుతం మాంసం వినియోగం బాగా పెరిగింది. కొన్ని హోటళ్లలో తయారు చేసే బిర్యానిలో చనిపోయిన కోళ్లు, గొర్రెల మాంసాన్ని వాడుతున్నట్లు సమాచారం. ఇక మాంసాహారం ఆకర్షణీయంగా ఉండేందుకు కొన్ని రంగులు వాడుతున్నారు. ఇతర పదర్థాలతో కలిపి మాంసాన్ని ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులు పెట్టడం వల్ల బ్యాక్టిరియా వృద్ధి చెందుతుంది. డయేరియా, కలరా వంటివి వస్తాయి. మాంసం కొనేముందు నమ్మకమైన మంచి దుకాణాం నుంచి తీసుకోవాలి. చేపల్లో తాజాదనానినికి ...చేపలను ఒకటి రెండు సార్లు పరిశీలించుకోవాలి. తాజాగా ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు మొప్పులు ఎత్తి మొప్పల్లో సైతంరంగు పూస్తున్నారు. చేప పై బాగంపై చేయితో తాకితే గట్టిగా ఉండాలి. మొత్తగా అనిపిస్తే కొనకపోవడం మేలు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి

ఏ కాలంలో దొరికే పండ్లను అప్పుడే తినాలి. కాలంతో సంబంధం లేకుండా దిరికే వాటిని రసాయానాలతో నిల్వ చేస్తుంటారు. అవి ప్రమాదకరం పండ్లను కొనేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలి. కార్బైడ్ ఉపయోగించినట్లయితే అక్కడక్కడా పచ్చిగా ఉన్నట్లు కనిపిస్తుంది. సహజ వాసన రాదు. అవసరమైతే చిన్న ముక్కు తీసుకొని తినవచ్చు. రుచిలోను తేడా తెలిసి పోతుంది. యాపిల్‌లో ఎక్కువగా మెరుపు కన్పిస్తే మైనపు పూత ఉన్నట్లే గోటితో పండుపై గీకితే అంటుకుంటుంది. ఒక వేళ ఇంటికి తెచ్చినట్లయితే చాకుతో పైన చెక్కినా చాలు. అనుమానం ఉంటే పండుపై నీళ్లు పోస్తే తెలిసి పోతుంది. మైనపు పూత పోవాలంటే పండును బాగా కనడగాలి. చాకుతో తొక్కను మొత్తం తీసి వేసి అప్పుడే తినాలి లేదంటే జీర్ణకోశ వ్యాధులు వస్తాయి. పిల్లలు, వృద్దులు గర్భిణిలకు మరింత ప్రమాదకరం. వండినవి, తొడిమ తొలగకుండా ఉన్న అరటి పండ్లను మాత్రమే కొనుగోలు చేయాలని.పచ్చగా కాయలు ఉంటే వద్దు .

శుభ్రపర్చుకొని తినాలి

స్ట్రాబెర్రి, యాపిల్స్, ద్రాక్ష, చెర్రిస్, టమాటా, దోసకాయ, మామిడి, అరటి పండు ఇలా పలు రకాల పండ్లు, కూరగాయాలకు రంగు వచ్చేందుకు మాగబెట్టెందుకు రసయనాలు వాడుతున్నారు. వాటిని తినడం వల్ల హార్మోన్ల అసమతుల్యత నాడి వ్యవస్థ దెబ్బతినడం, క్యాన్సర్ వంటి రోగాలు వస్తున్నాయి. పిల్లల్లో ఐక్యూ దెఎబ్బతింటోంది. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. పండ్లు, కూరగాయాలను ఇంటికి తెచ్చినప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్ది సేపు నానపెట్టిన తరువాత గుడ్డతో తుడిచేసిన తరువాత వాటిని తినాలి.

సీఎం అభ్యర్థిని నిర్ణయించే అధికారం నాకు లేదు

- ముందే నిర్ణయించే సంప్రదాయం కాంగ్రెస్‌కు లేదు
- యువనాయకత్వానికి ప్రాధాన్యతనివాలన్నదే రాహుల్ యోచన
- ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాదే
- కేసీఆర్ వల్లే తెలంగాణ ఏర్పడితే, సోనియానెందుకు కలిశారు?
- స్థానిక టీ-పీసీసీ నాయకత్వ తీరు భేష్
- కాంగ్రెస్ కమిటీలతో మండల కేంద్రాల్లోనే సమావేశాలు
- రాహుల్ కూడా ఇదే భావనలో ఉన్నారని కుంతియా
- ఇంచార్జిలెప్పుడు మిరాకిల్స్ చేయరు.. స్థానిక నేతలే మిరాకిల్స్ చేస్తారు
- రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కుంతియా



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది నిర్ణయించే అధికారం తనకు లేదని తెలంగాణ కాంగ్రెస్ వ్యహారాల ఇంచార్జి కుంతియా అన్నారు. సీఎం అభ్యర్థిని ముందే నిర్ణయించే సంప్రదాయం కాంగ్రెస్‌లో లేదన్న ఆయన, పార్టీ అధిష్టానానిదే తుది నిర్ణయమని చెప్పారు. ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న తరువాత ఆయన తొలిసారిగా శనివారం హైదరాబాద్ వచ్చారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా కుంతియా పార్టీ నేతలతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. గాంధీభవన్ కు విచ్చేసిన కుంతియాకు టీ- పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం కుంతియా మీడియాతో మాట్లాడుతూ అన్నిస్థాయిల్లో టికెట్ల కేటాయింపులో యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. పార్టీ కమిటీల్లో, టికెట్ల కేటాయింపులో యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నది కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ యోచన అని ఆయన తెలిపారు.

తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ధైర్యంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. కేసీఆర్ వల్లే తెలంగాణ ఏర్పడి ఉంటే సోనియాను కుటుంబసమేతంగా వెళ్లి ఆయన ఎందుకు కలిశారని ప్రశ్నిం చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి లాంటి వారివల్ల కాంగ్రెస్ తెలంగాణకు సుముఖంగా లేదన్న భావన ప్రజల్లో నెలకొనడంతో 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు లబ్ధిచేకూరిందన్నారు.

టీఆర్ఎస్‌కు ఎలాంటి సిద్ధాంతాలు లేవన్న కుంతియా, తెలంగాణలో తమకు బీజేపీ ప్రత్యామ్నా యం కాదని, టీఆర్ఎస్ పార్టీయే తమ ప్రధాన ప్రత్యర్థి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నిజంగా ప్రజలపై విశ్వాసం ఉంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ చేశారు.

టీ–పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రతిపాదన గురించి తనకు తెలియదని, ఏదైనా ఉంటే పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇన్‌చార్జిలెప్పుడూ మిరాకిల్స్ చేయలేరని, టీపీసీసీ నాయకత్వం బాగా పనిచేస్తోందన్నారు.

రాహుల్ కూడా ఇదే భావనలో ఉన్నారని కుంతియా చెప్పారు. పార్టీ నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, జానారెడ్డి, షబ్బీర్ అలీ నాయకత్వంలోనే వచ్చే ఎన్నికలు వెళతామని అన్నారు. కాగా కుంతియా నెలలో 15 రోజుల పాటు రాష్ట్రంలోనే ఉండి అన్ని మండలాల కాంగ్రెస్ కమిటీలతో మండల కేంద్రాల్లోనే సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు.

టిడిపిలో మేయర్ అభ్యర్థిపై రాని స్పష్టత

- ఐవిఆర్ విధానంలో వివరాల సేకరణ
- బిజెపి స్థానాల వివరాలు ప్రకటించి బి-ఫారాలు
- పెద్దపెద్ద ఊరేగింపులతో నామినేషన్‌లు దాఖలు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడ నగరపాలక సంస్థకు సంబంధించి ఓ పక్క బిజెపితో పొత్తు ఉన్నప్పటికీ ఆ పార్టీకి ఇస్తామన్న 9 స్థానాల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదు. దీంతో కొన్ని డివిజన్లలో అటు బిజెపి అభ్యర్థులు, ఇటు టిడిపి అభ్యర్థులు తమతమ ప్రచారాలు ముమ్మరం చేశారు. ఈ నెల 11వ తేదీన దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు టిడిపి కేటాయించిన బిజెపి స్థానాల వివరాలు ప్రకటించి బి–ఫారాలు అందజేయ నున్నారు. ఇదిలా వుండగా ఇప్పటికే 18 మందితో కూడిన లిస్టును అందజేసిన బిజెపి నాయకత్వం వారందరి వద్ద నుండి విత్‌డ్రా ఫారంలు కూడా తీసుకుంది. ఒకవేళ బి–ఫారాలు అందించిన తర్వాత పోటీలో నిలవాలని భావించే వారిని బుజ్జగించే అవసరం లేకుండా ఈ విత్‌డ్రా ఫారాలు పోలింగ్ అధికారికి అందజేసి వారిని పోటీ నుండి తప్పించే ప్రయత్నం చేపడుతున్నారు. వైఎస్సార్ సీపీ నుండి ఆ పార్టీ నగర అధ్యక్షుడు ఆర్‌విజెఆర్.కుమార్ సతీమణి రాగిరెడ్డి చంద్రకళా దీప్తి పేరును మేయర్‌గా ప్రచారం జరుపుతున్నప్పటికీ టిడిపిలో మాత్రం ఆశావాహుల సంఖ్య అధికంగా ఉండటంతో అధిష్ఠానం కాకినాడలో ఓటరుగా నమోదైన వారి ఫోన్లకు నేరుగా ఐవిఆర్ విధానంలో మెజార్టీ ఓటర్ల నుండి మేయర్ అభ్యర్థిని ఎంపిక చేసే ప్రక్రియ ప్రారంభించింది. దీనిలో ప్రధానంగా 8వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న అడ్డూరి లక్ష్మి శ్రీనివాస్, 40 నుండి నామినేషన్లు దాఖలు చేసిన జ్యోతుల ఇందిర, సుంకర శివప్రసన్న,









38వ డివిజన్ నుండి టిడిపి తరపున నామినేషన్ దాఖలు చేసిన మాకినీడి శేషకుమారి 28వ డివిజన్ నుండి నామినేషన్ దాఖలు చేసిన సుంకర పావనిల పేర్లతో ఈ విషయ సేకరణ జరుగుతోంది. మరోపక్క గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై జన్మభూమి కమిటీలో ఆయా డివిజన్ల అధ్యక్షులుగా, నాయకులుగా వ్యవహరిస్తూ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయ డంలో కీలకపాత్ర పోషించిన పలువురు రిజర్వేషన్ల కారణంగా డివిజన్లలో పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది.

47వ డివిజన్ టిడిపి టికెట్ ఆశించిన, గత ఎన్నికల్లో ఈ డివిజన్‌లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పొందిన కొల్లాబత్తుల రాజ్యలక్ష్మి టిడిపి టికెట్‌కు నామినేషన్ వేశారు. అయితే జనరల్ మహిళకు కేటాయించిన ఈ స్థానంలో ఎస్సీ మహిళ అయిన రాజ్యలక్ష్మి నామినేషన్ వేయగా, ఆ స్థానాన్ని బిజెపి పార్టీకి చెందిన కళ్యాణ్‌కుమార్‌కు కేటాయించినట్టు ప్రచారం జరుగుతోంది. మరోపక్క ఈ డివిజన్‌లో ఒకే కుటుంబం నుండి రాజారపు వెంకటలక్ష్మి వైఫ్ ఆఫ్ కృష్ణ, రాజారపు వెంకటలక్ష్మి వైఫ్ ఆఫ్ మహేష్... తోటికోడళ్లు ఇద్దరూ వైసీపీ, టిడిపిల నుండి నామినేషన్‌లు దాఖలు చేశారు. కళ్యాణ్ కుమార్ భార్య కూడా వీరికి తోడికోడలు వరస కావడం విశేషం.

ఒకవేళ బిజెపి టికెట్ కేటాయిస్తే వైసీపీ, బిజెపిల నుండి తోటికోడళ్ల మధ్య పోరు జరిగే అవకాశముంది. మరోపక్క టిడిపి టికెట్ ఆశించి భంగపడ్డ కొల్లాబత్తుల రాజ్యలక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా రంగంలో దిగే అవకాశాలు ఉన్నా యి. ఇదిలా ఉండగా వైసీపీ నుండి అటు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి వర్గం, ఇటు ముత్తా శశిధర్ వర్గం తరపున ఆయా డివిజన్లలో నామినేషన్‌లు వేశారు. వీరిలో ఎవరు బి–ఫారాలు పొందుతారనేది చర్చనీయాంశంగా మారింది. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు విజయసాయి రెడ్డి ఇరువర్గాల నుండి వివరాలు తెలుసు కొని బి–ఫారాలు అందజేస్తారని చెబుతున్నారు. అయితే టికెట్‌లు ఆశించి పెద్దపెద్ద ఊరేగింపులతో నామినేషన్‌లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో కొందరు తమకు బి–ఫారాలు అందనప్పటికీ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉంటామని చెబుతున్నారు.

ఈ మొత్తం నామినేషన్లు, స్రూట్నీల తంతు పూర్తయిన నేపథ్యంలో పోటీలో మిగిలిన వారికి చిహ్నాలు కేటాయించడానికి 16వ తేదీ విత్‌డ్రా తర్వాత అవకాశముంటుంది. అయితే చిహ్నాలు కూడా ఆల్ఫాబెటికల్ విధానంలో కేటాయిస్తారని, దానిలో తొలిపేరుగా తనది ఉండే అవకాశముండటంతో కొబ్బరికాయ గుర్తు వచ్చే అవకాశముందని ఇప్పటికే 35వ డివిజన్ నుండి స్వంతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూసర్లపూడి రమణరాజు ప్రకటించుకున్నారు.

నెక్లెస్ రోడ్డులో తిరంగా యాత్ర



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నెక్లెస్‌రోడ్డులో భాజపా ఆధ్వర్యంలో తిరంగాయాత్ర నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన భాజపా నాయకులు పెద్దఎత్తున ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులో జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ తిరంగాయాత్రలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, చింతల రామచంద్రరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నెక్లెస్‌రోడ్డులో ఫ్రీడం వాక్



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి : రెయిన్‌బో హోమ్స్ ఆధ్వర్యంలో బాలికలను సంరక్షించాలంటూ ఫ్రీడం వాక్ నిర్వహించారు. నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్ ప్లాజా దగ్గర ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రెయిన్‌బో హోమ్స్ సంస్థ చిన్నారుల విద్య కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న సేవలను కొనియాడారు. హైదరాబాద్ ఇంచార్జ్ కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ కాలకృత్యాలకు ఆరుబయటకు వెళ్లకుండా మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. రుబెల్లా వ్యాధి టీకాలను త్వరలో అన్ని విద్యాసంస్థలకు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 70 మీటర్ల పొడవెన జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు.

హాల్ మీటింగ్‌కు అనుమతి అక్కర్లేదు



ఐకాస ఛైర్మన్ కోదండరాం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : అమరుల స్ఫూర్తి యాత్రకు నిజామాబాద్ జిల్లా ఎస్పీ అనుమతి ఇవ్వలేదని తెలంగాణ ఐకాస ఛైర్మన్ కోదండరామ్ అన్నారు. దీంతో తాము నిజామాబాద్ లోని ఓ హాల్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్నామని.. హాల్ మీటింగ్‌కు అనుమతులు అవసరం లేదని, అయినప్పటికీ పోలీసులకు సమా చార మిచ్చామని ఆయన పేర్కొన్నారు. తార్నాకలోని తన నివాసంలో ఐకాస నేతలతో సమావేశం అనంతరం కోదండరామ్ మీడియాతో మాట్లా డారు. నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు సిరిసంపదలతో ఉన్న జిల్లా అని.. ఇప్పుడు అన్ని రంగాల్లో వెనకబడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిజామాబాద్ జిల్లా అభివృాఎద్ధికి ఒక మార్గ అన్వేషణ కోసం, జిల్లా ప్రజలను చెతన్యపర్చడం కోసం ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం ఎలాంటి ప్రయతం చేయలేదని అన్నారు. నిన్న కామారెడ్డిలో అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ బూటకపు ప్రచారం : వేముల



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : కాంగ్రెస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు కాగితాలకే పరిమితమయ్యాయని టీఆర్ఎస్ నేత వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి పక్షాలపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఇంజినీర్ అవతారమెత్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నేతలు కడుపుమంటతోనే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో కళ్ల ముందు కనిపిస్తోందని, ఇకనైనా కాంగ్రెస్ నేతలు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని వేముల హితవు పలికారు.

వరుస సెలవులు రావడంతో

పల్లె బాట పట్టిన నగర వాసులు



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధి : టోల్ ప్లాజాల వద్ద ఒక్కసారిగా వాహనాల రద్దీ పెరిగింది. వరసగా సెలవులు రావడంతో సొంత గ్రామాలకు వెళ్లే వారి సంఖ్య పెరిగింది. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. రెండో శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, ఆగస్టు 15 సెలవులు రావడంతో.. ప్రజలు సొంత గ్రామాలకు వెళ్లడానికి బారులు తీరారు. హైదరాబాద్ నగరంలో సిటీ బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. ఎంజీబీఎస్, జీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో ఆర్టీసీ ఎలాంటి ఏర్పాటు చేయలేదు. బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పంతంగి, బీబీనగర్, కోర్లపాడు టోల్‌గేట్‌ల వద్ద ట్రాఫిక్ జాం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు, భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీసులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కాఫీ షాపుల్లో తనిఖీల పేరుతో పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ట్విన్ సిటీస్ కాఫీ షాప్ అసోసియేషన్ సభ్యులు వాపోయారు. ఈమేరకు వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ... అన్ని కాఫీ షాపుల్లో డ్రగ్స్ విక్రయిస్తున్నారనడం అవాస్తవమని, ఒకరిద్దరు తప్పు చేస్తే అందరూ తప్పు చేసినట్లు కాదని సభ్యులు పేర్కొన్నారు. అలాగే కాఫీ షావులు, హుక్కా సెంటర్లలో మైనర్లను అనుమతించకూడదని గతంలో పోలీసులు చెప్పారన్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారమే కాఫీ షాపులను నిర్వహిస్తున్నామని, అలాగే సమయపాలన కూడా పాటిస్తున్నామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

కోదాడ, మేజర్‌న్యూస్ : ఓపెన్ ఇంటర్ 2017–18 సంవత్సరానికి ప్రవేశాల కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు శ్రీనిధి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ షేక్ జహీర్ తెలిపారు. తమ సెంటర్ లో యంపిసి, బైపిసి హెచ్‌ఈసి తెలుగు ఇంగ్లీష్ మీడియం లలో ఒకే సంవత్సరంలో రెండు సంవత్సరాల ఇంటర్ కోర్సు పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ నెల 30 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9848412323 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

ఏలూరు ఎమ్మెల్యే బడేటి కోట రామారావు

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : ఏలూరు నగరంలో వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక ముందుజాగ్రత్త చర్యలు అమలు చేయాలని ఏలూరు శాసనసభ్యులు బడేటి కోటరామారావు (బుజ్జి) ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం కార్పొరేషన్ విప్ చాంబర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి బుజ్జి మాట్లాడుతూ ఏలూరు నగరంలో దోమలు బెడద పెరిగిందని అనేక ప్రాంతాల్లో ప్రజలు పిర్యాదు చేస్తున్నారని ముఖ్యంగా వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలున్న దృష్ట్యా మురికివాడ ప్రాంతాలలో ముందస్తు చర్యలు చేపట్టి ఎక్కడా కూడా మురుగునీటి నిల్వలు లేకుండా డ్రైయిన్లలో మురుగునీటి పారుదల సక్రమంగా ఉండేలా చూడాలని బడేటి బుజ్జి హెల్త్ ఆఫీసర్ డా॥ సూర్యారావును ఆదేశించారు. నగరంలో పందు లు, కుక్కల బెడద కూడా తీవ్రంగా ఉన్నదని దీనివలన ప్రజలు అనేక ఇబ్బం దులు పడుతున్నారని ముఖ్యంగా ఏసందులోకి వెళ్ళినా కుక్కలు మీదపడు తున్నా యని ప్రజలు పిర్యాదుచేస్తున్నారని ఎక్కడాచూసినా పందులు కనిపించ కుండా ఉండా లన్నదే ప్రధానోద్దేశ్యమని కానీ నగరంలో పందుల బెడద నిర్మూ లించాలని బడేటి బుజ్జి అధికారులను ఆదేశించారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాల యంలో ఆధునిక భవనాల నిర్మాణం పూర్తిచేసి విశాలమైన గదుల్లో మంచి పరిపాలనా పరమైన సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో మేయరు డిప్యూటీ మేయరులతోపాటు విప్‌కు కూడా ప్రత్యేక చాంబరు ఉండాలనే ఉద్దేశ్యంతో నేడు ఈ చాంబరును ప్రారంభించామని కార్పొరేటర్లకు కూడా ప్రత్యేక హాలును ఏర్పాటుచేయడం జరిగిందని బడేటి బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ యర్రా సాయిశ్రీకాంత్, కోఆప్షన్ సభ్యులు యస్‌యంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయరు నాయుడు పోతురాజు, మాజీ డిప్యూటీ మేయరు చోడే వెంకటరత్నం, బౌరోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



హవాయ్‌తో ఒప్పందం విద్యార్థులకు మేలు

- **ఒక్కో విద్యార్థి 14,676 డాలర్లు చెల్లించాల్సి ఉంది**
- **హవాయ్ రాష్ట్రంలో మొత్తం 272 యూనివర్శిటీలున్నాయి**
- **స్కూల్సలలో మౌలికవసతులు కల్పించడానికి కృషి**
- **5 యూనివర్శిటీలలో అడ్మిషన్స్ ప్రారంభించాం**

విజయవాడ, సూర్యబ్యూరో : రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచంలో పేరొందిన విశ్వవిద్యాలయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఎం.వో.యూలు కుదుర్చుకోవడం వల్ల విద్యార్థులకు అన్ని విధాల మేలు జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. విజయవాడలోని గేట్‌వే హోటల్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని హవాయ్ స్టేట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. దీనివల్ల ఈ ఒప్పందం వల్ల ఆంధ్రప్రదేశ్ నుంచి ఎం.ఎస్, ఫార్మారంగంలో విద్యను అభ్యసించాలనుకునే వారికి ఆ రాష్ట్రంలో చేరే యూనివర్శిటీలలో 75 శాతం రాయితీ వస్తుందన్నారు. ఒక్కో విద్యార్థికి సంవ త్సరానికి 2 లక్షలు, రెండు సంవత్సరాలకు 4 లక్షల ఆదా అవుతుందన్నారు. సంవత్సరానికి 40 నుంచి 45 కోట్ల రూపాయలు విద్యార్థులకు ఈ ఎం.వో.యూతో మేలు జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హవాయ్ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకోకపోతే ఒక్కో విద్యార్థి 14,676 డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని, ఎం.వో.యూ వల్ల మన రాష్ట్రం నుంచి వెళ్లే విద్యార్థులు 8,800 డాలర్లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. స్థానిక రాష్ట్రానికి చెందిన విద్యార్థులు 7,388 యూ.ఎస్ డాలర్లు చెల్లిస్తారన్నారు. ఆ విధమైన వ్యత్యాసం ఉండటం వల్ల రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎం.వో.యూ కుదుర్చుకున్నామన్నారు. రాష్ట్రం నుంచి 4 నుంచి 5 వేల మంది విద్యార్థులు పీజీ కోర్సులు చేయడానికి వెళ్లుతున్నారన్నారు. హవాయ్‌లోని రైట్ స్టేట్ యూనివర్శిటీతోపాటు ఇతర యూనివర్శిటీలతో కూడా ఎం.వో.యూ కుదుర్చుకుంటామని తెలిపారు. హవాయ్ రాష్ట్రంలో మొత్తం 272 యూనివర్శిటీలు ఉన్నాయని, ఇందులో 15 యూనివర్శిటీల వరకు పేరెన్నికగన్న విశ్వ విద్యాలయాలు ఉన్నాయన్నారు. ఇతర దేశాలలోని విశ్వవిద్యాలయాలతోపాటు అమెరికా లోని ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయా లతో కూడా ఎం.వో.యూ కుదుర్చుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో 7 ప్రముఖ కేంద్ర విశ్వవిద్యాలయాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితరమైనవి ఏర్పాటు చేయడంతోపాటు 5 యూనివర్శిటీలలో అడ్మిషన్స్ ప్రారంభించామన్నారు. సెంట్రల్ యూనివర్శిటి, గిరిజన యూనివర్శిటీలకు సంబంధించి అనుమతులు రావలసి ఉందన్నారు. ఇప్పటికే సెంట్రల్ యూనివర్శిటిని అనంతపురంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ల్యాండ్ కూడా గుర్తించి ప్రహరీని నిర్మించామని త్వరలోనే కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వనుందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి కూడా విజయనగరంలో ఏర్పాటు చేయడానికి భూమి గుర్తించి ప్రహరీని కూడా నిర్మించామన్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, స్కూల్సలలో మౌలికసదుపాయాలు కల్పించ డానికి కృషి చేస్తున్నామన్నారు. స్కూల్సలలో మౌలికవసతులు కల్పించడానికి రూ.3488 కోట్లు ఇవ్వడానికి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీనివల్ల రాబోయే 23 సంవత్సరాలలో స్కూల్‌లలో కావాల్సిన మౌలిక సదుపా యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ బిల్లు వల్ల రాష్ట్రంలో ప్రపంచంలో పేరెన్నికగన్న ఎస్.ఆర్.ఎం, విట్ లాంటి సంస్థలు రావడానికి వీలు ఏర్పడిందని, దీంతో రాష్ట్రం నాలెడ్జ్ హబ్‌గా తయారవు తుందన్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికే రాష్ట్రంలో ఒక మోడల్ యాక్ట్‌ను తీసుకురావడానికి కృషి



చేస్తున్నామన్నారు. దీని వల్ల కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ, మోనటరింగ్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. దీనికి సంబంధించి ప్రజలతో, అధ్యాపక యూనియన్‌లతో సంప్రదించిన తరువాతనే ఈ రెగ్యులేటరి మోడల్ యాక్ట్ బిల్లు తీసుకురావడం జరుగుతుందని, దీనికి అందరు తమ సలహాలు, సూచన లు ఇవ్వవచ్చని కోరారు. ఏదేమైనా ఇందులో ఎమైనా లోపాలు ఉన్నాయంటే అవసరమైతే ఉపసంహరించుకుంటామన్నారు. విద్యాలయాల అనుమతికి అన్‌లైన్, సింగిల్ విండో విధానాలు అవలంభించాలని చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలలో 5 జిల్లాలలోనే రెగ్యూలర్ జిల్లా విద్యాధికారులు ఉన్నారని, 8 జిల్లాలలో ఇంచార్జీలే ఉన్నారన్నారు. ఈ నెలాఖరులోపు 8 జిల్లాలలో రెగ్యూలర్ జిల్లా విద్యాధికారులను నియమించనున్నట్లు మంత్రి విలేకరుల ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

15న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం

ఏర్పాట్లు సమీక్షించిన కలెక్టర్



కాకినాడ, సూర్య ప్రతినిధి : ఈనెల 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేయనున్నట్లు కలెక్టర్ కార్తికేయ విఏశా తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి విశాల్ గున్నీ, రాజమహేంద్రవరం అర్బన్ ఎస్‌పి బి.రాజకుమారి, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15న సిఎం పర్యటన ఖరారైందని, మధ్యాహ్నం 1 గంటకు సిఎం తిరుపతి నుండి రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని సీతానగరంకు హెలికాప్టర్‌లో వచ్చి అక్కడ నుండి రోడ్డు మార్గంలో పురుషోత్తపట్నం చేరుకుని ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం నాగులాపల్లిలో పైపుల ద్వారా పోలవరం ఎడమ కాలువలో నీటిని విడుదల చేసే ప్రదేశాన్ని పరిశీలిస్తారన్నారు. అక్కడనుండి జగ్గంపేటలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. సిఎం పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను సీతానగరం, పురుషోత్తపట్నం, నాగులాపల్లి, జగ్గంపేటలలో చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రదేశాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. సిఎం పర్యటన సందర్భంగా మంత్రులు, అధికారులు పర్యటన కోసం నాగులాపల్లికి చేరుకునే రహదారి మరమత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఎస్ఇకి కలెక్టర్ సూచించారు. జగ్గంపేటలో జరిగే బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి సిఎం ప్రసంగిస్తారన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రథం కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు ట్రాక్టర్లను పంపిణీచేస్తారన్నారు. ఐటిడిఎ, మెట్ట ప్రాంతాలలో వైద్యసదుపాయాల కోసం 6 అంబులెన్స్‌లను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు.

నంద్యాలలో అరాచకత్వానికి - అభివృద్ధికి మధ్య పోటీ

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ, సూర్యబ్యూరో : నంద్యాలలో అరాచకత్వానికి–అభివద్ధికి మధ్య పోటీ జరుగుతోందని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. రాష్ట్రానికి అసమర్థ ప్రతిపక్ష నాయకుడు ఉండటం శోచనీయమన్నారు. విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి దేవినేని ఉమ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష నేత జగన్ నంద్యాల ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో, అభద్రతా భావంతో అసహనంతో నోటికొచ్చినట్లు మాట్లాడతున్నారన్నారు. జగన్ తండ్రి కాలువల్లో అవినీతి సొమ్ము పారిస్తే తాము కాలువల్లో నీరు పారిస్తున్నామని చెప్పారు. నీటిపారుదల అంశాలపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌కు క్యూసెక్కులు, టీఎంసీలకు తేడా తెలియదని విమర్శించారు. సాక్షి పత్రిక, ఛానల్ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ రాబోయే రోజుల్లో హార్టీ కల్చర్ హబ్‌గా తయారవుతుందని, రాయలసీమ రతనాల సీమ అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడుపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఎన్నికల సంఘం సుమోటోగా తీసుకోవాలని కోరారు.


పట్టిసీమతో రైతులు ఆనందంగా పంటలు పండించు కుంటున్నారని, పట్టిసీమపై ఒక్కసారైనా ప్రతిపక్ష నేత మాట్లాడలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులుగా ఎంతోమంది ప్రముఖులు రాష్ట్రంలో పనిచేసారని అందులో వుచ్చలపల్లి సుందరయ్య, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు పనిచేశారన్నారు. అలాంటి పదవిని రాష్ట్ర ప్రజలు జగన్‌కు అప్పచెపితే కనీసం రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కూడా సరిగా నిర్వహించకుండా వ్యవహరిస్తు న్నారని, ఇలాగైతే రాబోయే ఎన్నికల్లో ఆ ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.

పవిత్ర సంగమం వద్ద ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నవహారతి



విజయవాడ, సూర్య బ్యూరో : కష్ణమ్మకు నిత్యహారతి ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమం వద్ద నవహారతి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన, దూరదృష్టితో మహా సంకల్పం పేరుతో ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమంలో ఏర్పాటు చేసిన కష్ణమ్మకు నిత్యహారతి అందరి మన్ననలు పొందిందన్నారు. ఇప్పుడు నిత్యం ఎందరో భక్తులు వచ్చి నిత్యహారతులు స్వీకరిస్తూ తరిస్తున్న తీరు అనిర్వచనీయమన్నారు. దుర్గగుడి ఆధ్వర్యంలో 365 మంది మహిళలతో ప్రదర్శన, కష్ణమ్మకు ప్రత్యేక నిత్యహారతి కార్యక్రమం ఏర్పాటుచేశారు. నత్యాలు, కోలాటాలతో దుర్గామాతకు కళాకారిణులు పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు, మంత్రి దేవినేని ఉమా, ఈవో సూర్యకుమారితో సహా పలువురు ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి ఎపి హజ్ యాత్రికుల ప్రయాణం



విజయవాడ, సూర్య బ్యూరో : ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హజ్ యాత్రికులు హైదరా బాద్ ఎంబారకేషన్ పాయింట్ నుంచే వెళ్ళనున్నారు. సౌదీ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలు ఆగస్టు 19వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ శంషాబాద్ నుంచి జిద్దా వెళ్ళనున్నా యి. మొత్తం 5 విమానాల్లో ఆంధ్రకు చెందిన హజ్ యాత్రికులు జిద్దా వెళ్తారు. ఒక్కో విమానం కెపాసిటీ 450. హైదరాబాద్ ఎంబారకేషన్ పాయింట్ నుంచి 2039 హజ్ యాత్రికులు, బెంగుళూరు ఎయిర్ పోర్ట్ నుంచి 677 మొత్తం 2,716 మంది మంది హజ్ యాత్రికులు జిద్దా వెళ్తారు. అంటే హైదరాబాద్ నుంచి కేవలం ఐదు విమానాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హజ్ యాత్రికులు వెళ్తారు. మరో 58 మంది హజ్ యాత్రికులకు వెయిటింగ్ లిస్ట్‌లో కన్‌ఫాం అవుతుందని ఎపి స్టేట్ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.డి లియాఖత్ అలీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. హజ్‌యాత్రికులు ఫ్లైట్ ఇంటిమేషన్ కార్డుతో పాటు రెండు విడతలుగా డబ్బులు చెల్లించిన ఒర్జినల్ చలానాతో 48 గంటల ముందు నాంపల్లి హజ్ హౌస్‌లో రిపోర్ట్ చేయాలి.

కార్పొరేషన్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- **ఓటరు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి**
- **కలెక్టర్ కార్తికేయ మిశ్రా**


కాకినాడ, సూర్య ప్రతినిధి : ఈనెల 29వ తేదిన జరగనున్న కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లు స్వేచ్ఛగా పాల్గొని తమ ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలుచేయాలని, నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. కాకినాడ కార్పొరేషన్‌లో 42, 48 డివిజన్లలో మినహా 48 డివిజన్లలోనూ ఎన్నికలు జరుగుతున్నాయని, ఎన్నికలకు పోలింగ్ ఈనెల 29వ తేది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు జరుగుతుందన్నారు. ఎన్నికలకు ఓటర్ల తుది జాబితాను ఆగస్టు 7వ తేదిన ముద్రించడం జరిగిందని, గతుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా అందచేసారని, కాకినాడ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ ఎన్నికలకు 196 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేస్తున్నారని, 2,29,373 ఓట్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. 169 పోలింగ్ స్టేషన్లలో కార్పొరేషన్ భవనాలలో, 17 పోలింగ్ స్టేషన్లను ప్రభుత్వ భవనాలలో, 10 పోలింగ్ స్టేషన్లు ప్రైవేటు భవనాలలో ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. 17 మంది ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలను రిటర్నింగ్ అధికారులుగా, 17 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. 1200 వరకు ఓటరు 127 పోలింగ్ స్టేషన్లలో ఉన్నారని, 1200 పైబడి ఓటర్లు 69 పోలింగ్ స్టేషన్లలో ఉన్నారన్నారు. పోలింగ్‌నిర్వహణకు రిజర్వ్‌తో కలిపి 258 ప్రిసైడింగ్ అధికారులు, 296 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 826 ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించారన్నారు. ఎన్నికల సిబ్బందికి ఈనెల 19, 22 తేదిలలో శిక్షణను రంగరాయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహిస్తారన్నారు. పోలింగ్ నిర్వహణలో 400 ఇవిఎంలు సిద్ధంగా ఉన్నాయని, పోలింగ్‌రోజున ఓటర్లకు ఫోటో ఓటర్‌స్లిప్‌లను అందచేస్తారన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుచేయడానికి 4 ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటుచేసారని, దీనిని స్పెషల్ డిప్యూటి కలెక్టర్ నోడల్ అధికారిగా ఉంటారన్నారు. 4 ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 4 పర్యవేక్షక టీమ్‌లను కూడా ఏర్పాటుచేసామన్నారు. పోలింగ్ నిర్వహణకు 7 జోనల్ అధికారులు, 13 రూట్ అధికారులను ఏర్పాటుచేసారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సిసి కెమేరాలు ఏర్పాటుచేసారన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సామగ్రి పంపిణీ, ఎన్నికల సామగ్రి తీసుకోవడం రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తారన్నారు. పోలింగ్ అనంతరం ఓటర్ల లెక్కింపును సెప్టెంబర్ 1వ తేదిన ఉదయం 8 గంటల నుండి చేపడతారన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్‌పి విశాల్ గున్ని మాట్లాడుతూ ఎన్నికలకు సమస్యా



త్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని, ఆ కేంద్రాల వద్ద ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసామన్నారు. జిల్లాకు చెందిన పోలీసు సిబ్బందికి అదనంగా ఇతర ప్రాంతాల నుండి కూడా పోలీసు సిబ్బంది రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అలీమ్ బాషా, అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, డిఆర్వో ఎం.జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ జర్నలిస్టు భీమాను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ కాటంనేని భాస్కర్



ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : ఆధునికయుగంలో ప్రతీమనిషికీ ఆరోగ్య, ఆర్థిక భద్రత కు భీమా సౌకర్యం ఎంతో అవసరమని ముఖ్యంగా విధి నిర్వహణలో నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వమే సిబ్సిడీపై భీమా సౌకర్యాన్ని కల్పిస్తోందని దీన్ని ప్రతీ జర్నలిస్ట్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ తెలిపారు. స్థానిక కలెక్టరు కార్యాలయంలో ఎపిడబ్ల్యుజె, ఎలక్ట్రాన్ మీడియా ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో జర్నలిస్టులకు ఆరోగ్యభీమా కార్డులను కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చంద్రన్న భీమా పథకాన్ని ప్రవేశపెట్టారని ఏడాదికి 150 రూపాయలు ఈభీమా పథకం క్రింద చెల్లించాల్సి ఉండగా లబ్ధిదారుని పేరుతో 135 రూపాయలు చెల్లించి లబ్ధిదారుని నుండి కేవలం 15 రూపాయలు మాత్రమే వసూలు చేస్తూ ప్రమాదవ శాత్తు మరణించిన పేదల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు పరిహారం అందిస్తూ ఆదుకోవడం జరుగుతున్నదని ఈ పథకంలో కూడా అర్హులైన జర్నలిస్టులు సభ్యులుగా చేర వచ్చునని కలెక్టర్ డా॥ భాస్కర్ తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ప్రతీ జర్నలిస్టుకూ భీమాసౌకర్యాన్ని కల్పి స్తోందని ఈ పథకం క్రింద జర్నలిస్టు 198 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం మరో 198 రూపాయలు జతచేసి భీమాకంపెనీకి ప్రీమియం చెల్లిస్తుందని ప్రమాదవ శాత్తు ఏ జర్నలిస్టు అయినా మరణిస్తే ఆ జర్నలిస్టు కుటుంబానికి పదిలక్షల రూపా యలు భీమా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని డా॥ భాస్కర్ తెలిపారు. జర్నలిస్టులకు మేలుచేస్తున్న డా॥ భాస్కర్‌ను మాణిక్యాలరావు అభినందించారు.

16 నుంచి అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

విజయవాడ, సూర్య బ్యూరో : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వర రావు చెప్పారు. బాధితుల ఆందోళన తీవ్రతను అటు ప్రభుత్వానికి, ఇటు ధర్మాసనానికి తెలియజేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ నెల 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 17వ తేదీ వరకు చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను ముప్పాళ్ల నాగేశ్వరరావు విజయవాడలోని దాసరి నాగభూషణరావు భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ ఆస్తులను హైకోర్టు ఎటాచ్ చేసిందని, ప్రతి నెలా రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తులను విక్రయించి బాధితులకు న్యాయం చేయాలని సూచించిందన్నారు. కాని ప్రభుత్వం దీనిని చిత్తశుద్ధితో నిర్వహించటంలేదని విమర్శించారు. అగ్రిగోల్డ్ యాజమాన్యంతో ప్రభుత్వం కుమ్మక్కైందనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎనిమిది రాష్ట్రాలలో 32 లక్షల మంది బాధితులుండగా, ఒక్క



ఆంధ్రప్రదేశ్ లోనే 19.52 లక్షల మంది అగ్రిగోల్డ్ మోసానికి బలయ్యారన్నారు. తమ పిల్లల భవిష్యత్ కోసం పొదువు చేసుకున్న సొమ్ము ఇక రాదనుకున్న 142 మంది బాధితులు బలవన్మరణం పొందారని తెలిపారు. ఐదు నెలల క్రితం అసెంబ్లీ సమావేశాల సమయంలో ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించటంతోపాటు మూడు నెలల్లో డిపాజిట్‌దారుల సొమ్మును వెనక్కి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, కాని నేటి వరకు అది కార్యరూపం దాల్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు.


ఈ నేపధ్యంలో ఈనెల 16న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛా పురం నుంచి అనంతపురం వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సులో చైతన్య యాత్ర నిర్వహించి బాధితులను ఏకం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న అనంతపురంలో ముగింపు సభ జరుగుతుందని చెప్పారు. చెన్నైలోని సదావర్తి భూముల వేలాన్ని నిలుపుదల చేసి, ప్రభుత్వమే ఆ భూములలో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించాలని డిమాండు చేశారు. విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ తిరుపతిరావు, ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖరరావు, కమిటీ సభ్యులు కె రాంబాబు, పీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి కాలిబాట మార్గంలో అర్ధరాత్రి తనిఖీలు

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీవారి దర్శనార్థం అలిపిరి మార్గంలో కాలినడకన విచ్చేస్తున్న భక్తులకు భద్రతపరంగా కల్పించాల్సిన ఏర్పాట్లపై టిటిడి సివిఎస్‌ఓ రవికృష్ణ శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు తనిఖీలు నిర్వహించారు. అలిపిరి పాదాల మండపం వద్ద గల కౌంటర్‌లో దివ్యదర్శనం టోకెన్ల జారీని పరిశీలించారు. అక్కడి భక్తులతో నేరుగా మాట్లాడి దివ్యదర్శనం టోకెన్ల జారీ, స్లాట్ విధానంపై అవగాహన కల్పించారు. క్యూ పద్ధతిలో టోకెన్లు పొందాలని, సెక్యూరిటి సిబ్బందికి సహకరించాలని సూచించారు. తిరుమలలో పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, లగేజిని కౌంటర్లలో డిపాజిట్ చేయాలని కోరారు. కాలిబాట మార్గంలో భక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.

12 నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభం

విజయవాడ, సూర్య బ్యూరో : శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 12 నుంచి 14 వరకు తయాహ్నిక దీక్షాపూర్వక పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 12న తెల్లవారు జాముန 3 గంటలకు ఆలయశుద్ధి, ప్రధాన, ఉపాలయాల్లో ఉత్సవమూర్తులకు స్నపనాభిషేకం, ముల విరాట్టుకు అలంకారం అనంతరం ఉదయం 8 గంట లకు భక్తులను దర్శనానికి అనుమతించారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, కలశస్థాపన, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, మండప దేవత హవనాలు నిర్వహించారు. 13న ఉదయం 5 గంటలకు ప్రధాన, ఉపాలయాల్లోని ఉత్సవమూర్తులకు, మూల విరాట్టుకు పవిత్రాల ధారణ చేస్తారు. 14న ఉ. 8.30 నుంచి 10 వరకు మండప హోమాలు, మండప పూజలు, పూర్ణాహుతి, కలశోద్వాసన నిర్వహిస్తామన్నారు.



తిరుమలలో ముమ్మరంగా పుష్కరిణి మరమ్మతులు

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయం పక్కన గల పవిత్రమైన స్వామి పుష్కరిణి మరమ్మతులు ముమ్మరంగా సాగుతున్నాయి. నెల రోజుల కంటే ముందుగానే ఈ పనులు పూర్తి చేసేందుకు టిటిడి వాటర్ వర్క్స్ విభాగం అధికారులు కృషి చేస్తున్నారు.

రోజుకు 20 వేల మంది భక్తులు స్థానం

శ్రీవారి పుష్కరిణికి దాదాపు కోటి లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. ప్రతిరోజు సరాసరి 20 వేల మంది భక్తులు ఈ పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తుంటారు. భక్తుల రద్దీ ఉన్న రోజుల్లో 50 వల మంది వరకు స్నానాలు చేస్తుంటారు.



సూర్య






ధీర
VOICE OF WOMEN

ఆరోగ్యదాయక మొక్కలు

ఇండియన్ కుషన్స్‌లో సుగంధ ద్రవ్యాలు (మసాలా దినుసులు) అధిక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇవి లేకుండా చేసే వంటలు చాలా సింపుల్‌గా ఉంటాయి. వీటిని ఆహారాల్లో చేర్చడం అటుంచితే. వీటిలో అత్యద్భుతమైన ఔషధగుణాలు పుష్కలంగా ఉన్నాయి. చాలా మంది ఇటువంటి మసాలా దినుసులను తమ తమ గార్డెన్లో పెంచుకోవాలని అనుకుంటారు. కానీ అన్ని మసాలా దినుసులను మన హోం గార్డెన్ లో పెంచుకోవడానికి సాధ్యం కాదు. అందుకు వివిధ కారణాలున్నాయి. పరిసర ప్రాంతాలు మరియు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండాలి. హోం గార్డెన్‌లో స్పైసీలు (మసాలాదినుసుల మొక్కలు లేదా దుంపలను) పెంచుకోవాలనుకుంటే.. మీకు నచ్చిన కొన్ని స్పైసీల ఎంపిక చేసే మీ హోం గార్డెన్ లో పెంచుకోండి.



అయితే వాతావ రణ పరిస్థితులను మాత్రం మరవ కండి. ఎటు వంటి మొక్క లకైనా వాతావరణం ముఖ్యం. మన ఇంటి గార్డెన్‌లో సులభంగా పెంచుకొనే అనేక స్పైసీ మొక్కల్లో రెండు రకాల ప్రయోజనాలున్నాయి. ఔషధగుణాలతో పాటు కులినరీ బెనిఫిట్స్ పుష్కలంగా ఉన్నాయి. అంటువంటి స్పైసీ మొక్కలు మీ హోంగార్డెన్ లో సులభంగా పెంచుకొనే మొక్కలు మీకోసం కొన్ని...



1. **తులసి:** వెచ్చని వాతావరణంలో సంవత్సరం పొడవునా ఈ తులసి మొక్కను మన ఇంటి ఆవరణంలో లేదా గార్డెన్‌లో పెంచుకోవచ్చు. ఇది వేడి వాతావరణంలో, ఎండ వేడిలో పెరుగుతుంది నీళ్లు మరియు మొక్క పెరగడానికి అనుకూలమైన ప్రదేశం వేళ్లు పాకడానికి వీలుగా .. విశాలంగా ఉండే ప్రదేశం ఉండాలి. అందుకు కొంచెం పెద్దగా ఉండే కుంపటి(పాట్)ను ఎంపిక చేసుకోవడం మంచిది.

2. **పచ్చిమిర్చి:**ఎచ్చిమిర్చి మొక్కలు చిన్నగా మీడియం సైజ్ మొక్కలుగా పెరుగుతాయి. అర మీటర్ నుంచి రెండు మీటర్ల పొడవుంటాయి. పచ్చిమిర్చి విత్తనాలు మొలకెత్తడానికి20డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం. మొక్క పెరిగి కాయ కాయడానికి లేదా పండుకావడానికి 30సెంటీగ్రేడ్ ల ఉష్ణోగ్రత అవసరం. ఇక ఈ మొక్కలకు రాత్ర ఉష్ణోగ్రత 15డిగ్రీ సెంటీగ్రేడ్‌కు తగ్గకుండా చూసుకోవాలి.

3. **అల్లం:** ఇది మొక్క కాదు. కానీ భూమిలోపల పెరుగుతుంది. దీనికి సన్నని సూర్యరశ్మి వెచ్చని వాతావరణం మంచి మంటి ఉంటే చాలు అద్భుతంగా పెరుగుతుంది. అల్లం పెంచుకోవడానికి వింటర్/వింటర్ వదిలి వసంత కాలంలోనికి ప్రవేశించినా సరే అల్లం బాగా పెరుగుతుంది.

4. **కరివేపాకు:** ఈ మొక్కను చాలా ఇల్లలో ఎక్కువగా పెంచుకుం టారు. ఇది 26-37డిగ్రీ సెంటీగ్రేడ్ లో బాగా పెరుగుతుంది. ఇది ట్రోపికల్ క్లైమెట్ లో బాగా పెరుగుతుంది.

5. **కొత్తిమీర:** ధనియాలకు ఎక్కువ జాగ్రత్తతీసుకోవల్సిన పనిలేదు. దీనికి నీరు ఒక్కటుంటే చాలు. బాగా పెరుగుతుంది.

6. **పుదీనా:** పుదీనా వేర్లు మంటి కుంపట్లో లేదా భూమిలో పాతి పెడితే చాలు. వేర్లు బాగా అల్లుకుంటాయి. తగినంత సూర్యరశ్మిలో ప్రతి రోజూ ఒక్కసారి నీళ్లు చిలకరిస్తే చాలు బాగా పెరుగుతంది. ఇది వంటల సువాసనకు మరియు రుచికి మాత్రమే కాదు, ఔషధగుణాలు కూడా పుష్కలమే.







యవ్వనానికి సూత్రాలు

సాధారణంగా చాలా మందికి వారి ఆరోగ్యం పట్ల ఎంత శ్రద్ధ తీసుకుంటారో..వారి అందం పట్లకూడా అంతే శ్రద్ధ తీసుకుంటారు. వారు చర్మానికి మరియు కేశాలకు గోళ్లు గురించి కొంత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి అందాన్ని కాపాడుకుంటారు. కానీ ఈ అందమైన ప్రపంచంలో అందం గురించి తెలుసుకోవడం వాటి సలహాలను పాటించడం వంటివి చాలా అవసరం. అందుకు కొన్ని మనం ఏం చేయాలి అనేది కొన్ని తెలుసు అయితే ఎలా చేయాలి అనేది తెలియదు. లేదా దీన్ని సవ్యంగా ఎలా చేయాలి. అది తెలుసుకోవడానికి ఇదొక మంచి సందర్భం. బ్యూటీ నిర్వహణకు వాస్తవాలను తెలుసుకోవడం అందాన్ని మెయింటైన్ చేయాలంటే ప్రతి మహిళా కొన్ని బ్యూటీ సీక్రెట్స్ తెలుసుకొని ఉండాలి. మరి ఆ బ్యూటీ సీక్రెట్ నిర్వహణ పద్దతులేంటో ఒకసారి చూద్దాం...

1. మీది సున్నిత చర్మమైనా, మరింకేరకమైనా చర్మమైనా క్లెన్సర్ (చర్మ ప్రక్షాళనకు వాడే క్రీం) వాడినవుడు మరింత జటిలమైన సమస్యను మోసుకు వస్తోందేమో గమనించాలి. సాధారణంగా కొన్ని క్లెన్సర్స్ ఎంత ఆరోగ్యకరమైన చర్మానికైనా హానిచెయగలిగే తత్వాన్ని కలిగి ఉంటాయి. అందుకే క్లెన్సర్ ఎంచుకోవడంలో ఎంతో జాగ్రత్త వహించాలి.
2. ఎక్స్ ఫాలియేషన్ వల్ల మీరు వాడే వివిధ స్కిన్ సీ రంస్ క్రీంస్ పనితీరు మెరుగవుతుంది. దీనితో చర్మం మరింత కాంతివంతం అయ్యే అవకాశం ఉంటుంది. మొటిమలు లేదా ఇతర చర్మ సంబంధ సమస్యలు వచ్చే చర్మ తత్వం కలవారైతే చర్మ నిపుణుల పర్యవేక్షణలో సాల్సిలిక్ యాసిడ్ గల క్లెన్సర్‌ను వాడడం మంచిది.
3. సాధారణంగా ముఖ చర్మానికి ఇచ్చిన ప్రాధాన్యత మిగతా భాగాలలో చర్మానికి ఇవ్వరు. చాలా మటుకు నిర్లక్ష్యం చేస్తుంటారు. అందుకే మోచేతులు, కాళ్లు, మడమలు, ముంజేతులు మృదుత్వాన్ని కోల్పోయి కాంతి విహీనంగా ఉంటాయి. ఒకరకంగా చెప్పాలంటే రోజువారీ వాడే సబ్బులు కూడా ఇందుకు కారణం కావచ్చు. ఏది ఏమైనా ముఖ చర్మం తో పాటు మిగతా శరీరాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు పాటిస్తే మృదుత్వాన్ని సంతరించుకుంటాయి. పంచదార, కొబ్బరి నూనె, కొన్ని తులసి ఆకులను మెత్తగా నూరి చర్మానికి పట్టించి స్క్రబ్ చేసుకుని ఆవిరి పడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ బాడీ స్క్రబ్ ని తరచూ వాడడం తో కాంతివంతమైన మృాఎదువైన చర్మం మీ సొంతం అవుతుంది.
4. పేడిక్యూర్ మరియు మెనీక్యూర్ : చేతులు పాదాల ను అందంగా తీర్చిదిద్దుకోవాలంటే పెడిక్యూర్ మెనిక్యూర్ లను నెలకొకసారైనా చేసుకోవాలి. గోరు వెచ్చటి నీటిలో షవర్ జెల్ ను వేసి మెనిక్యూర్ చేసుకునే ముందు చేతులను ఓ అయిదు నిముషాలపాటు ఉంచితే క్యూటికిల్స్ మెత్తపడి మెనిక్యూర్ కు సిద్ధంగా ఉంటాయి.
5. పెడిక్యూర్: ఇకపెడిక్యూర్ అంటే పాదాల దగ్గరికి వస్తే ఒక్క ప్యూమైస్ స్టోన్ తో పాదాలను రుద్దడం సరిపోదు కాస్త పెట్రోలియం జెల్లీ తీసుకుని పాదాలకు పూసి సెల్లోఫేన్ తో 15 నిముషాలు చుట్టీ ఉంచండి. మృదువైన పాదాలు ఇట్టే రెడీ అవుతాయి. ఈసారి ప్రయత్నించండి.



పిల్లలకు
అతిగా స్వేచ్ఛనిస్తే?



ఎంతో మంది పిల్లలు తల్లిదండ్రుల దగ్గర ఎక్కువగా గారాబంగా ఉండి కోన్ని విషయాలలో చేయారాని విషయాలు చేస్తుంటారు. తల్లితండ్రులనుంచి చాలా గారాబం పొందే పిల్లలకు ఏ నియమాలు కాని, నిరాశ కాని, వస్త్రధారణ నియమనిబంధనలు కాని మర్యాద కాని ఉండవని మీరు అనుకుంటారు. నిజమే, కాని వారు ఒక్కరే కాదు. మీ అలవాట్లలో కొన్నిటి మూలంగా మీరు గారాబం చూపించే తల్లితండ్రుల కేటగిరి క్రిందకు వస్తారు అంటే మీరు ఆశ్చర్యపోతారు, నిపుణుల ప్రకారం కూడా, మీరు మీ పిల్లల పట్ల చేస్తున్నది సరిఅయినదిగా భావిస్తుంటారని తెలుస్తున్నది.


చాలామంది తల్లితండ్రులు వారివారి పాత్రను తప్పుగా అర్థం చేసుకుంటున్నారు అని పేరెంటింగ్ ఎక్స్పర్ట్ లియోనార్డ్ సాక్స్, చెస్టర్ దేశం లోని ఫామిలి డాక్టర్, గర్ల్స ఆన్ ది ఎడ్జ్ అండ్ బాయ్స్ అడ్రిఫ్ట్' రచయిత చెపుతున్నారు. తమ పిల్లలని టాప్ కాలేజ్‌లో సీట్ సంపాయించటం వాళ్లు నిరాశకు గురి కాకుండా ఉండేందుకు మాత్రమే వారి పాత్ర ఉంటుందని చాలామంది తల్లితండ్రుల అభిప్రాయం. క్లిష్ట పరిస్థితులలో రక్షణ వలయంలాగా తల్లితండ్రులు ఉండాలి కాని పిల్లలని కూడా వాటి యొక్క పరిణామాలను తెలుసుకోగలిగే అవకా శాన్ని,తెలివిని పెంపొందించుకోనివ్వాలి. ఇక్కడ సాధారణంగా తల్లిదండ్రులు ఎందుకు, ఎలా పిల్లలని గారాబం చేస్తారో 5 పాయింట్లలో చెవుతున్నాం.

1. వివాదానికి దూరంగా ఉండటం చాలామంది తల్లితండ్రులు పిల్లలతో వాదనలు పెంచుకోవటం కన్నా వారి కోరికలని తీర్చటం సులభం అనుకుంటారు, ఫలి తంగా పిల్లలు తల్లి తండ్రులను అలుసుగా తీసుకుంటు న్నారు. ఈ విషయం చాలామంది తల్లితండ్రులలో చూస్తున్నాము. వారు పిల్లల పట్ల కఠినంగా ఉండటానికి ఇష్టపడరు.
2. స్కూల్ పని ఒక వంక స్కూల్ హోం వర్క్ సాకుతో చాలా మంది పిల్లలు ఇంట్లో వారి బాధ్యతలనుండి తప్పించుకుం టున్నారు ఎందుకంటే తల్లితండ్రులు చదువుకి సంబంధిం చిన విషయాలపట్ల చాలా శ్రద్ధ చూపిస్తారు.
3. పిల్లలని తమ స్నేహితులలాగా చూడటం కొంతమంది తల్లి తండ్రులు తమ పిల్లలని, అధికారికంగా కాకుండా స్నేహి తులలాగా ఉండాలన్న ప్రయత్నంలో చాలా గారాబం చేస్తారు.
4. నిత్యకృత్యాలు లేదా పరిమితులు లేవు చాలామంది తల్లితండ్రులకు పిల్లలని పెంచటంలో ప్రణాళిక లేకపోవటం ఒక లోపంగా ఉంటున్నది. దీనితో, వారి సంసారం లోనే క్రమశిక్షణ లేకపోవటం వలన పిల్లలు కూడా క్రమశిక్ష ణారాహిత్యంగా తయారవుతున్నారు.
5. టెక్నాలజీ పేరుతొ పిల్లలకి బహుమతులు ఈ రోజుల్లో చిన్నవాళ్లకి చిన్న వయస్సున్న పిల్లలకి కూడా మొబైల్ ఫోన్ ఉంటున్నది ఎందుకంటే వారి తల్లితండ్రులను అడిగి, అలిగి మరీ తీసుకుంటున్నారు. కాని ఇది మంచిది కాదు.

cinema@suryaa.com
సూర్య సినిమా



వెంకీ... సినిమాలెప్పుడు ?



విక్టరీ వెంకటేష్ సినిమాలు రావడం చాలా తక్కువ. ఏడాదికి ఒక్కటి చేస్తూ కూల్ గా కనపడతాడు.. కానీ సినిమా షూటింగ్ మొదలైతే మాత్రం ఆపడం అంటూ లేకుండా అతి తక్కువ సమయంలోనే పూర్తి చేసి రెస్ట్ తీసుకుంటాడు వెంకీ. ఇటీవల గురు తర్వాత ఆయన్నుంచి మరో సినిమా రాలేదు. వేడిమికాలం లో సినిమాలు చేయని వెంకీ వర్షాకాలం కూడా అయిపోయినా తన నుంచి ఒక్క కొత్త సినిమా కూడా మొదలు పెట్టలేదు. ఒక ప్రక్కేమో ఆయన కోసం బోలెడన్ని కొత్త కథలు రెడీ చేసుకొని ఎదురు చూస్తున్నారు దర్శక నిర్మాతలు. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కూడా వెంకటేష్‌కి ఇదివరకు ఓ కథని వినిపించారట. ఈ కథల్లో జంతువుల నేపథ్యంలో సాగే ఓ కథ ఒకటి కాగా ఓ మల్టీస్టారర్ స్క్రిప్టు కూడా ఉన్నట్టు సమాచారం. ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్న ఈ కథల జోరు చూస్తుంటే గురు తర్వాత వచ్చిన విరామానికి దీటుగా తదుపరి సినిమాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. జంతువుల నేపథ్యంలో సాగే ఓ కథని విని వెంకటేష్ ఎప్పుడో పచ్చజెండా వూపేశారు. అయితే విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమున్న ఆ కొత్త రకమైన కథని ఎలా తీర్చిదిద్దాలనే విషయంపైనే ఇప్పుడు తర్జనభర్జనలు జరుగుతున్నాయని నిర్మాత డి.సురేష్‌బాబు ఇటీవల విలేకర్లతో చెప్పారు. దాంతో పాటు మరో రీమేక్ కథపై కూడా వెంకీ సుముఖత చూపుతున్నట్లు సమాచారం.

17న ఖమ్మంలో పైసా వసూల్ ఆడియో

సినిమా ప్రారంభోత్సవం రోజున విడుదల తేదీ ప్రకటించడం ఇటీవల తెలుగు చలనచిత్ర పరిశ్రమలో జరుగుతున్నదే. అయితే... ముందు ప్రకటించిన విడుదల తేదీ కంటే ఓ నెల రోజుల ముందే రాబోతున్నది మాత్రం పైసా వసూల్ చిత్రమే. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ముందు చెప్పిన తేదీ కంటే నెల రోజుల ముందు విడుదల కానున్న సినిమాగా పైసా వసూల్ చరిత్ర సృష్టించ డానికి సిద్ధమైంది. నందమూరి బాలకృష్ణ స్పీడు, దర్శకుడు పూరి జగన్నాథ్ సూపర్ క్లారిటీ, భవ్య క్రియేషన్స్ ప్రొడక్షన్ వేల్యూస్ వల్లే ఇది సాధ్యమవుతోంది. బాలకృష్ణ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనందప్రసాద్ నిర్మించిన సినిమా పైసా వసూల్. సెప్టెంబర్ 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ నెల 17న ఖమ్మంలో అభిమానుల సమక్షంలో జరగనున్న భారీ వేడుకలో పైసా వసూల్ పాటలను విడుదల చేయనున్నారు. ఈ వేడుకకు హీరో బాలకృష్ణ, దర్శకుడు పూరి జగన్నాథ్, నిర్మాత వి. ఆనందప్రసాద్‌లు హైదరాబాద్ నుంచి ఖమ్మంకు హెలికాప్టర్‌లో వెళ్లనున్నారు. అదే రోజున సినిమా ట్రైలర్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా స్టంపర్ రికార్డులు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే.

చందమామకు చీవాట్లు పడ్డాయి!



చందమామ చిత్రం తో ఫేమస్ హీరోయిన్ గా మారిపోయిన కాజోల్, ప్రస్తుతం ఏ రేంజ్ లో ఉందో తెలిసిందే.. ఇదిలా పక్కన పెడితే సినీ స్టార్స్ ఒక్క సినిమాలతోనే బిజీ కాకుండా యాడ్స్ లలో కూడా నటిస్తూ బిజీగా మారి రెండు చేతులా సంపాదిస్తుంటారు. ఇదే తరహాలో కాజోల్ చాలా వరకు యాడ్స్ లో కూడా కనిపించింది. అయితే ఈమె మొన్నా మధ్య తమిళం లో వివిడి కోకోనట్ హెయిర్ ఆయిల్ అనే యాడ్ చేసింది. ఈ యాడ్ కంపెనీ పై కాజోల్ తనను అడగకుండానే తన ఫోటోలను వాడుకుంటున్నారంటూ మద్రాసు హై కోర్ట్‌లో ఫిటిషన్ దాఖలు వేసింది. దీంతో విచారించి వాదోపవాదాలు విన్న హై కోర్ట్ కాజోల్ పై కన్నెర్ర చేసింది. ఆ యాడ్ తన ఇష్ట పూర్వకంగానే చేయడమే కాకుండా 60 ఏళ్ళ పాటు ఆ యాడ్ ను వాడుకునే విధంగా అగ్రిమెంట్ ఉందంటూ తేలడం తో సీన్ రివర్స్ అయ్యి కాజోల్ కే చివాట్లు కురిపించింది. డబ్బు కోసం సదరు కంపెనీ పై ఇలా పరువు ప్రతిష్టలకు భంగం కలిగేలా చేసినం దుకు ఇప్పటివరకు కంపెనీ వారు భరించిన ఖర్చులు సైతం కాజల్ కట్టాలని ఫైన్ కూడా కట్టాలంటూ తీర్పును ఇచ్చింది. పాపం దీంతో ఈ చందమామ మొఖం చిన్నబోయిందట.



ప్రాజెక్ట్ Z
సెన్సార్ పూర్తి సెప్టెంబర్‌లో విడుదల

సందీప్ కిషన్, లావణ్య త్రిపాటి, జాకీశ్రాఫ్ ప్రధాన పాత్రల్లో సి.వి. కుమార్ దర్శకత్వంలో తమిళ్‌లో తెరకెక్కిన మాయావన్ చిత్రాన్ని ప్రాజెక్ట్ గా ఎస్‌బికె ఫిలింస్ కార్పోరేషన్‌లో ఎస్.కె. బషీద్ సమర్పణలో నిర్మాత ఎస్.కె. కరీమున్నీసా తెలుగు ప్రేక్షకులకు అందించనున్నారు. ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్ ప్రథమార్ధం లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర సమర్పకుడు ఎస్.కె.బషీద్ మాట్లాడుతూ..ఆద్యంతం ఆసక్తి కలిగించే ఉత్కంఠతతో తెరకెక్కిన తమిళ మాయావన్ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు ప్రాజెక్ట్ గా మా ఎస్‌బికె ఫిలింస్ కార్పోరేషన్‌లో అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. సందీప్‌కిషన్, లావణ్య త్రిపాటి, జాకీశ్రాప్‌లు ఇందులో కీలకమైన పాత్రల్లో నటించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యుల నుండి చాలా పాజిటివ్ టాక్ తో పాటు సర్టిఫికెట్ పొందిన ఈ చిత్రం లో సందీప్ కిషన్ నటనను చూసిన ప్రతి ఒక్కరూ మంత్రముగ్దులవుతారు. అలాగే జాకీశ్రాప్ పాత్ర ఈ చిత్రానికి మరో హైలెట్ అవుతుంది. ఇక లావణ్య త్రిపాఠి ఇప్పటి వరకు కనిపించని, నటించని విధంగా ఈ సినిమాలో ఆమె పాత్ర ఉంటుంది. సెప్టెంబర్ ప్రథమార్ధంలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము..అని అన్నారు.

ఈ చిత్రానికి సంగీతం: గిబ్రాన్, డిఓపి: గోపి అమర్నాథ్, ఎడిటర్: లియో జాన్ పాల్, డైలాగ్స్: శశాంక్ వెన్నెలకంటి, ఆర్ట్: గోపి ఆనంద్, సమర్పణ: ఎస్.కె. బషీద్, నిర్మాత: ఎస్.కె. కరీమున్నీసా, స్టోరీ–దర్శకత్వం: సి.వి. కుమార్.

కథను నమ్ముతాను

- ఎం.రవీందర్‌రెడ్డి



బెల్లంకొండ శ్రీనివాస్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రగ్యా జైశ్వాల్ హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జయజానకినాయక'. బోయపాటి శ్రీను దర్శకుడు. మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మాత. ఈ సినిమా ఆగస్టు 11న విడుదలైంది. ఈ సందర్భంగా నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి సినిమా గురించి పాత్రికేయులతో మాట్లాడారు.

మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.."సినిమాపై నమ్మకంతోనే ముందుకు సాగాం. విడుదలైన తొలి ఆట నుండి సినిమాపై పాజిటివ్ టాక్ వచ్చింది. అల్లు అరవింద్‌గారు ఫోన్ చేసి 'సినిమాపై నమ్మకంతో మంచి సినిమా చేశావ్, నీకు మంచి భవిష్యత్ ఉంది' అన్నారు. బెల్లంకొండ శ్రీనివాస్ ఇది తన జీవితంలో గుర్తుండే పోయే సినిమా అవుతుందని బలంగా నమ్ముతున్నాడు. తన ఆనందానికి హద్దులేవ్. బోయపాటిగారు యాక్షన్ సీన్స్‌ను ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. యాక్షన్ సీన్స్ ఎంతో భావున్నాయని అందరూ అప్రిసియేట్ చేస్తున్నారు. నేను ఆర్టిస్టుల కంటే టెక్నిషియన్స్‌ను బాగా నమ్ముతాను. ఆ నమ్మకంతోనే ఈ సినిమా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాను.

దేవిశ్రీప్రసాద్ అందించిన రీ రికార్డింగ్ సినిమాను నెక్స్‌ట్ లెవల్‌కు తీసుకెళ్లింది. ఓవర్‌సీస్‌లో చాలా మంచి టాక్ వచ్చింది. కలెక్షన్స్ పెరుగుతున్నాయి. భవిష్యత్‌లో తీయబోయే ప్రతి సినిమాను కథను బట్టి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తాను. కథను నమ్మే సినిమాలు చేస్తాను. బోయపాటిగారితో త్వరలోనే సినిమా చేసే అవకాశం ఉంది. రెండు మూడు సినిమాలు డిస్కషన్స్‌లో ఉన్నాయి. వాటి వివరాలను త్వరలోనే తెలియజేస్తాను" అన్నారు.

కథ కోసం ఎక్కువ సమయం కేటాయిస్తా

-మహి వి.రాఘవ్



70 ఎం.ఎం.ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై తాప్సీ పన్ను, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల కిషోర్, తాగుబోతు రమేష్, , షకలక శంకర్ ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం 'ఆనందో బ్రహ్మ'. మహి వి.రాఘవ్ దర్శకుడు. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మాతలు. ఈ సినిమా ఆగస్టు 18న విడుదలవుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు మహి వి.రాఘవ్ ఇంటర్వ్యూ...

గ్యాప్ ఎందుకు వచ్చిందంటే..

- కావాలనే గ్యాప్ తీసుకోలేదు. పాఠశాల సినిమా తర్వాత ఓ మంచి సినిమా చేయాలనే ఉద్దేశంతో సమయం తీసుకున్నాను. స్క్రిప్ట్ రాయడానికి, నటీనటుల డేట్స్ దొరకడంలో కాస్త సమయం పట్టింది.

నేను వాటిని నమ్మను...

- నేను దెయ్యాన్ని కానీ, దేవుణ్ని కాను నమ్మను. ఈ రెండింటికీ కారణం భయమే. కామెడి జోనర్‌లో చేద్దామని అనుకున్నప్పుడు ఎలాంటి కామెడి చేద్దాం...క్రైమ్ కామెడి సినిమా చేద్దామా, హారర్ కామెడి మూవీ చేద్దామా అని ఆలోచించాను. చివరకు హారర్ కామెడి సినిమా చేయడానికి రెడీ అయ్యాను. మనకు థీమ్ ఉండాలి, దాన్ని కొత్తగా చెబితేనే ఆడియెన్స్‌కు నచ్చుతుంది కదా అని ఆలోచించినప్పుడు హారర్ థీమ్‌నే రివర్స్‌గా చెబితే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అలా అనుకున్నప్పుడే దెయ్యం మనిషికి భయపడితే ఎలా ఉంటుందని ఆలోచన వచ్చింది. నేను చెప్పే రివర్స్ థీమ్ లాజిక్‌తో ఉంటుంది. క్యారెక్టర్స్ డిఫరెంట్‌గా ఉంటాయి. ఒకడేమో తాగుబోతు. మరొకడికి చెవుడు, వాడికి రేచీకటి కూడా ఉంటుంది. భయం వచ్చినప్పుడు వాడు ఫ్లూట్ వాయిస్తూ ఉంటాడు. ఒకడు స్ప్లిట్ పర్సనాలిటీ ఉంటుంది. శ్రీనివాసరెడ్డికి గుండె సమస్య ఉంటుంది. ఇలా లోపాలు ఉండేవాళ్లకి ఆ లోపాలే బలంగా మారుతాయి. కథంతా ఓ ఇంట్లోనే జరుగుతుంది.

తాప్సీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

–తాప్సీకి మరో సెపరేట్ ట్రాక్ ఉంది. తాప్సీ కథ విని చేయడానికి సిద్ధమైంది. కానీ నాకు నిర్మాత దొరకడానికి సమయం పట్టింది. తనేమో ముంబై వెళ్లిపోయింది. బిజీ హీరోయిన్‌గా ఉంది. నాకు నిర్మాత దొరకగానే తనకు ఫోన్ చేశాను. తను ఏమాత్రం ఆలోచించకుండా వచ్చి నటించింది. ఈ సినిమాలో హ్యూజ్ ట్విస్ట్ ఉంది. అదేంటనేది సినిమాలో చూడాల్సిందే. విలేజ్‌లో వినాయకుడు, కుదిరితే కప్పు కాఫీ, పాఠశాల సినిమాలను నేను నిర్మించాను. పాఠశాలను సినిమాను నిర్మిస్తూనే డైరెక్ట్ చేశాను. ఆనందో బ్రహ్మ సినిమాకు దర్శకత్వం వహించాను. నేను కథ ప్రిపేర్ చేసుకోవడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. సుమారుగా ఆరు నుండి ఏడాది సమయం తీసుకుంటాను. అలాగే కథకు తగ్గట్టు ఆర్టిస్టులను ఎంపిక చేసుకోవడానికి కూడా సమయం పడుతుంది. ఈ సినిమాలో కూడా తాప్సీ డేట్స్ కోసం నాలుగు నెలలు వెయిట్ చేశాను.

నిర్మాత గురించి...

- నిర్మాతగా విజయ్ చాలా సక్సెస్‌ఫుల్ పర్సన్. విజయ్‌కు సినిమా అంటే మంచి అవగాహన ఉంది. సినిమా ఎలా ఉండాలనే దానిపై తను వెంటనే నిర్ణయాలు తీసుకుంటారు. సినిమా బాగా రావడానికి విజయ్‌గారు కూడా ఒక కారణమే.

హైలైట్స్..

- హారర్ సినిమాల్లో సౌండ్ చాలా కీలకపాత్రను పోషిస్తుంది. అందుకనే మేం సౌండ్ కొత్తగా ఉండాలని చాలా సమయం తీసుకున్నాం. సౌండ్ డిజైనింగ్ చేయడానికి రెండు మూడు నెలల సమయం తీసుకున్నాం. కామెడీ కూడా క్యారెక్టర్స్ నుండి పుట్టే సిచ్యువేషనల్ కామెడీ. ఎమోషనల్



కేరళ స్కూల్ వివాదాస్పద నిర్ణయం

తిరువనంతపురం: కేరళలోని మలప్పురం స్కూల్ వివాదాస్పద నిబంధనను అమలు చేసేందుకు సిద్ధమైంది. పండిక్కడ్‌లోని అల్ ఫరూఖ్ ఇంగ్లిష్ స్కూల్ ఎవరూ ఊహించని రీతిలో, విస్మయ పరిచే నిర్ణయం తీసుకుంది. స్కూల్లోని తెలివైన విద్యార్థులకు ఓ రకమైన డ్రెస్ కోడ్, తెలివిలేకువ విద్యార్థులకు మరో రకమైన డ్రెస్‌కోడ్ అమలు చేయాలని నిర్ణయించింది. తెలివైన విద్యార్థులు తెలుపు యూనిఫాం, చదువులో వెనకబడిన వారికి ఎరుపు గళ్ల న్న చొక్కాను యూనిఫాంగా ధరించాలని ఆదేశించింది. స్కూలు తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. దీంతో స్పందించిన యాజమాన్యం ఇలా చేయడం వల్ల చదువులో వెనకబడిన విద్యార్థులు మరింత పట్టుదలగా చదివే అవకాశం ఉందని పేర్కొంది. విద్యార్థుల్లో పోటీని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. స్కూలు నిర్ణయంపై విద్యార్థులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి తన యూనిఫాం కుట్టే టైలర్ కూడా నువ్వు బ్యాడ్ స్టూడెంట్‌వా? అని ప్రశ్నిస్తాడని ఓ విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. పాఠశాలలో ఇటువంటి వివక్ష పిల్లల మనస్తత్వంపై పెను ప్రభావం చూపిస్తుందని చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ అన్వర్ కరకాదన్ తెలిపారు. యూనిఫాంపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం కావడంతో ఈ నిబంధనను తెరపైకి తెచ్చిన ప్రిన్సిపాల్‌ను తక్షణమే తొలగిస్తున్నట్టు స్కూల్ చైర్మన్ హామీ ఇచ్చారు.


భారత్, చైనా సైన్యాధికారుల సమావేశం అసంపూర్ణం

- యుద్ధమే వస్తే మేము భారత్ వైపే ఉంటాం
  యూఎస్ రక్షణ నిపుణుడు హెూమెస్
- భారత సైన్యంలోకి రోబోలు..
  గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రక్షణ శాఖ
- మన యుద్ధ ట్యాంకులు ఇంతేనా?
  సత్తా చూపలేక విఫలమై అర్థంతరంగా వెనక్కు!



శ్రీనగర్: భారత్, చైనా సరిహద్దులోని డోక్లాం ప్రాంతంలో 50 రోజులకు పైగా ఏర్పడిన ఉద్రిక్తతలతో పాటు ఇతర అంశాలపై చర్చించేందుకు ఇరు దేశాల సైన్యాలు సిక్కింలోని నాథులా వద్ద నిర్వహించిన పతాక సమావేశం అసంపూర్తిగా ముగిసింది. ఈ సమావేశాన్ని సిక్కింలోని నాగుల వద్ద నిర్వహించారు. ఇందులో భారత్, చైనాకు చెందిన మేజర్, జనరల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా డోక్లాం ఉద్రిక్తతలపై చర్చించారు. ఆ ప్రాంతం నుంచి రెండు దేశాలకు చెందిన సైన్యాలు డోక్లాం నుంచి ఒకేసారి వెనక్కి మళ్లాలని భారత అధికారులు సూచించారు. అయితే, చైనా పాత పాటే పాడింది. భారత్ సైన్యం వెంటనే ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లాలని తెలిపింది. దీంతో ఈ సమావేశం అసంపూర్తిగా ముగిసింది. డోక్లాం వివాదం నేపథ్యంలో భారత్ ఎంతో పరిపక్వత కలిగిన దేశంగా వ్యవహరిస్తుంటే... చైనా మాత్రం పసిపిల్లల ప్రవర్తిస్తోందని యూఎస్ నావల్ వార్ కాలేజీలో వ్యూహరచన ప్రొఫెసర్ గా పని చేస్తున్న రక్షణ నిపుణుడు జేమ్స్ హోమ్స్ అన్నారు. ఈ వివాదంలో భారత్ పై చైనా అనవసర కోపాన్ని ప్రదర్శిస్తోందని చెప్పారు. బలిష్టమైన భారత్‌తో వివాదాన్ని కొనసాగించేందుకే చైనా యత్నిస్తోందని తెలిపారు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు అమెరికా రంగంలోకి దిగినా... ప్రయోజనం ఉంటుందని తాను భావించడం లేదని అన్నారు. అయితే, ఈ రెండు దేశాల మధ్య యుద్ధం వస్తే మాత్రం భారత్ వైపే అమెరికా ఉంటుందనే విషయాన్ని మాత్రం కచ్చితంగా చెప్పగలనని తెలిపారు. భారత సైన్యంలోకి త్వరలో రోబోలు రాబోతున్నాయి. జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులు, అల్లరి మూకల రాళ్ల దాడులను ఎదుర్కోవడంలో సైన్యానికి ఈ రోబోలు సహకరిస్తాయి. ముష్కరమూకల విధ్వంసాలను అదుపు చేసే సమయంలో సైనికులకు ఎదురవుతున్న కష్టాలను తగ్గించేందుకు సైన్యం ఈ రోబోటిక్ వెపన్స్ ను వాడనుంది. తమకు 544 రోబోలు అవసరమంటూ సైనికాధికారులు పంపిన ప్రతిపాదనకు భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదముద్ర వేసింది. డీఆర్డీవో గత ఏనిమిది నెలలుగా ఈ ప్రాజెక్టుపై పని చేస్తోంది. విభిన్నమైనటువంటి వాతావరణ, ప్రాదేశిక పరిస్థితుల్లో పని చేస్తున్న సైనికులకు దీటుగా ఈ రోబోల ను రూపొందించారు. పలు కీలక స్థావరాల వద్ద వీటిని మోహరింప జేయనున్నారు. రష్యాలోని మాస్కో రీజియన్ లోని అల్బినో రేంజ్ లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ట్యాంక్ బైథ్లాన్ నుంచి భారత్ అర్ధంతరంగా నిష్క్రమించింది. పలు దేశాల నుంచి వచ్చిన ట్యాంకులు తమ సత్తాను ఇక్కడ ప్రదర్శిస్తుండగా, ఇండియా నుంచి టీ-90 యుద్ధ ట్యాంకులు వెళ్లాయి. రెండు ట్యాంకుల ను భారత్ పంపగా, రెండింటిలోనూ సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో రేసును పూర్తి చేయలేకపోవడంతో, విన్యాసాల నిర్వహణా అధికారులు ఇండియాను డిస్ క్వాలిఫై చేశారు. దీంతో ఆర్మీ ట్యాంకుల సిబ్బంది తీవ్ర నిరాశలో మునిగిపోయారు. తొలి రౌండ్ పోటీల్లో బలమైన ప్రత్యర్థిగా నిలిచిన భారత్ ఆపై మాత్రం స్థాయికి తగ్గ ప్రతిభను కనబరచలేక పోయింది. ఇక ఇండియా నిష్క్రమించిన తరువాత రష్యాతో పాటు బెలారస్, కజకిస్థాన్, చైనా ట్యాంకులు తుది రౌండుకు చేరుకున్నాయి. చైనా దేశీయంగా అభివృద్ధి చేసుకున్న టైప్ 96బీ ట్యాంకులతో పోటీ పడుతుండగా, రష్యా కజకిస్థాన్ లు టీ-72బీ3 ట్యాంకులతో, బెలారస్ టీ-72 రకం ట్యాంకులతో రంగంలో ఉన్నాయి. మొత్తం 19 దేశాల నుంచి వచ్చిన ట్యాంక్ టీములు పోటీపడగా, తుది వరకూ ఇండియా నిలవలేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సెమీఫైనల్ దశలోనే భారత్ వెనుదిరగడంతో ట్యాంకుల సత్తాపై అనుమానాలు పెరుగుతున్నాయి.

నితీశ్‌కు బీజేపీలో కీలక బాధ్యతలు




పాట్నా: యూపీఏకు గుడ్ బై చెప్పి, ఎన్డీయేతో జతకలసిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు కీలక బాధ్యతలను అప్పగించేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఎన్డీయే కో-కన్వీనర్ బాధ్యతలను నితీశ్‌కు అప్పగించేందుకు ప్రధాని మోదీ, బీజేపీ చీఫ్ అమిత్ షాలు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఎన్డీయే కో-కన్వీనర్ బాధ్యతలను స్వీకరించాలని నితీశ్ ను అమిత్ షా కోరినట్టు... దీనికి నితీశ్ సమ్మతించినట్టు శనివారం వార్తలు వెలువడ్డాయి. శుక్రవారం ఢిల్లీకి ఎచ్చిన నితీశ్... మోడీ, అమిత్ షాలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ చేరికపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో జేడీయూ ఎంపీలకు కొన్ని పదవులు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శరద్ యాదవ్‌కు జేడీయూ షాక్



పాట్నా: అవినీతి మసి అంటుకున్న ఆర్జేడీకి గుడ్ బై చెప్పి భారతీయ జనతా పార్టీతో చేతులుకలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై జేడీయూ మాజీ అధ్యక్షుడు శరద్ యాదవ్ ఇటీవలే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. నితీశ్ కుమార్‌ను తమ పార్టీ నుంచి తొలగిస్తామని, త్వరలోనే రాష్ట్రంలో పర్యటిస్తానని ఆయన పేర్కొన్నారు. అయితే, శరద్ యాదవ్‌కు జేడీయూ నేతలు శనివారం షాక్ ఇచ్చారు. రాజ్యసభలో జేడీయూ పక్షనేతగా ఆయనను తొలగించారు. శరద్ యాదవ్ స్థానంలో ఆర్సీపీ సింగ్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు జేడీయూ ఎంపీలు శనివారం ఉదయం రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడిని కలిసి ఓ లేఖ అందించారు.

టాయిలెట్‌కు డబ్బులిస్తే స్మార్ట్ ఫోన్ కొనుక్కున్నాడు



ధన్‌బాద్: స్వచ్ఛ భారత్ స్థాపనలో భాగంగా బహిరంగ మల విసర్జన లేకుండా చూడాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు టాయిలెట్లను నిర్మించుకునేందుకు ప్రభుత్వం డబ్బులిస్తుంటే, వాటిని దుర్వినియోగం చేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. జార్ఖండ్ లోని ధన్‌బాద్ జిల్లా భూలి పట్టణానికి చెందిన రాజేశ్ మహతో కూడా ఇదే పని చేశాడు. ఇంట్లో శౌచాలయం నిర్మాణం కోసం మునిసిపల్ కార్పొరేషన్ నుంచి నిధులు మంజూరు కాగా, ఆ డబ్బుతో స్మార్ట్ ఫోన్ ను కొనుక్కొని భార్యతో తిట్లు తిన్నాడు. డబ్బులు వచ్చినా టాయిలెట్ ను ఎందుకు కట్టించడం లేదని అతని భార్య లక్ష్మీదేవి నిలదీసేసరికి అసలు విషయాన్ని చెప్పాడు. దీంతో కోపంతో ఆ స్మార్ట్ ఫోన్ ను నేలకేసి కొట్టిన ఆమె, టాయిలెట్ కట్టిన తరువాతే ఇంట్లోని వారు ఫోన్లు వాడాలని నిబంధన పెట్టి, నిరాహారదీక్షకు దిగింది. దీంతో తన తప్పు తెలుసుకున్న రాజేశ్, అప్పు తెచ్చి మరీ మరుగుదొడ్డి నిర్మాణాన్ని ప్రారంభించాల్సి వచ్చింది.

ఉగ్రవాది జకీర్ మూసాను చుట్టుముట్టిన సైన్యం

- రాళ్ల మూక సాయంతో తప్పించుకున్న మోస్ట్ వాంటెడ్!
- కాలరూస్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ పై ఉగ్రవాదుల దాడి
- పలువురు సైనికులకు గాయాలు



శ్రీనగర్: భద్రతా దళాలకు చిక్కిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది జకీర్ మూసాకు కశ్మీర్‌లోని రాళ్లు విసిరే మూక (స్టోన్ పెల్టర్స్) మరోమారు అండగా నిలిచారు. వారి సాయంతో జకీర్ సునాయాసంగా తప్పించుకున్నాడు. శుక్రవారం ట్రాల్‌లోని నూర్పోరా గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అల్ ఖాయిదా సాయంతో సహచరుడితో కలిసి సొంత ఉగ్రవాద సంస్థను స్థాపించిన జకీర్, మరో వ్యక్తితో కలిసి నూర్పొరాలోని తన ఇంట్లో ఉన్నాడన్న ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు భద్రతా బలగాలు ఆ ఊరిని చుట్టుముట్టాయి. దీంతో రంగంలోకి దిగిన స్టోన్ పెల్టర్లు భద్రతా దళాలపైకి రాళ్లు రువ్వారు. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే విచిత్రంగా కాసేపటి తర్వాత రాళ్ల దాడి ఆగిపోయింది. అక్కడి నుంచి అందరూ వెళ్లిపోయారు. ఆ తర్వాత జకీర్ మూసా, అతడి సహచరుడు కనిపించకుండా పోయారు. అతడిని తప్పించేందుకే స్టోన్ పెల్టర్లు వచ్చారని, వారు తప్పించుకున్నాక అక్కడి నుంచి వారు వెళ్లిపోయారని భద్రతా దళాలు గుర్తించాయి. అయితే అప్పటికే చీకటి కావడంతో ఆపరేషన్ ఆపేసిన అధికారులు తిరిగి మూసా కోసం వేట ప్రారంభించనున్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. జమ్మూ కశ్మీర్ సరిహద్దులకు దగ్గరగా ఉండే కాలరూస్ ఆర్మీ ప్రధాన కార్యాలయంపై దాడికి తెగబడ్డారు. అత్యాధునిక ఆయుధాలతో వచ్చిన ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించగా, పలువురు జవాన్లకు బులెట్ గాయాలు తగిలినట్టు ప్రాథమిక సమాచారం. ప్రస్తుతం ఉగ్రవాదుల దాడులను భారత సైన్యం తిప్పికొట్టే పనిలో ఉంది. విషయాన్ని పైఅధికారులకు తెలియజేయగా, కాలరూస్‌కు అదనపు బలగాలను హుటాహుటిన తరలించారు. ఈ ఉగ్రవాదుల తాజా దాడిపై మరింత సమాచారం తెలియాల్సి వుంది. ఇదిలావుండగా, మెంధార్ సెక్టారులో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ మరోసారి ఉల్లంఘించింది. సరిహద్దు గ్రామాలు లక్ష్యంగా పాక్ తేలికపాటి మోర్టార్లతో విరుచుకుపడటంతో, ఓ మహిళ మృతి చెందినట్టు అధికారులు తెలిపారు.

హెచ్1బీ వీసా విధానంలో తప్పుడు పత్రాలు



న్యూయార్క్: భారతీయ సంతతికి చెందిన రోహిత్ సక్సేనా అనే వ్యాపారికి అమెరికాలోని ఫెడరల్ కోర్టు మూడేళ్ల జైలు శిక్ష, 40,000 అమెరికా డాలర్ల జరిమానా విధించింది. ఆయన స్యాక్స్ ఐటీ గ్రూప్ ఎల్ఎల్సీ పేరిట ఓ సంస్థను నిర్వహిస్తున్నారు. అమెరికాలోని సంసల్లో పనిచేయడానికి ఆయన విదేశీ కార్మికులను తీసుకోవడానికి ఒప్పందాలు కుదుర్చుకునేవారు. అయితే, హెచ్1బీ వీసా విధానం కింద ఆయన తప్పుడు వీసా పత్రాలు సమర్పించడంతో విచారణ చేపట్టిన ఫెడరల్ కోర్టు ఆయనను దోషిగా తేల్చి ఈ శిక్ష విధించింది. సదరు వ్యాపారి కాలిఫోర్నియా రాష్ట్రం క్యూపర్టినోలోని ఓ సంస్థలో పనిచేయడానికి విదేశాల నుంచి కార్మికులను నియమిస్తున్నట్లు 45 మోసపూరిత వీసా దంఖాస్తులు దాఖలు చేశాడు. 2014 మార్చి నుంచి 2015 డిసెంబరు మధ్య అమెరికా పౌరసత్వం, యూఎస్సీఐసీ కింద ఆయన ఆయా దరఖాస్తులను దాఖలు చేసినట్లు అక్కడి అధికారులు చెప్పారు. క్యూపర్టినో కంపెనీ విదేశీ కార్మికులను తమ సంస్థలో నియమించుకోవడం లేదని స్పష్టం చేసింది. దీంతో సదరు వ్యాపారి నేరం బయటపడింది.

జన్మాష్టమి వేడుకల్లో చైనా వస్తువుల బహిష్కరణ!



లక్నో: డోక్లాం ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ఆలయాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించనున్న వేడుకల్లో చైనాకు చెందిన ఒక్క వస్తువును కూడా ఉపయోగించకూడదని నిర్ణయించాయి. ఈ మేరకు చైనా వస్తువులను బాయ్‌కాట్ చేస్తున్నట్టు శ్రీకృష్ణ జన్మాష్టమి సేవా సదన్ పేర్కొంది. డోక్లాం ఉద్రిక్తతల నేపథ్యంలో ఆలయ పూజారులు, ఆఫీస్ బేరర్లు అందరూ చైనా వస్తువుల బాయ్‌కాట్‌కు పిలుపునిచ్చారు. లైట్స్ నుంచి డెకరేషన్ వరకు అన్నింటినీ నిషేధించాలని పేర్కొన్నారు. ఈ నిరసనలో సాధువులు, పురోహితులు, మహంత్‌లు అందరూ పాలుపంచుకోవాలని శ్రీకృష్ణ జన్మాష్టమి సేవా సదన్ కార్యదర్శి కపిల్ శర్మ పేర్కొన్నారు. చైనా వస్తువులు ఉపయోగించకుండానే శ్రీకృష్ణ జన్మాష్టమిని నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆయన వివరించారు. గత 50 రోజులుగా సిక్కిం సరిహద్దులో చైనా-భారత్ సైనికుల మధ్య స్టాండాఫ్ కొనసాగుతుండడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది.

ఆ యూనివర్శిటీలకు గాంధీ జయంతి లేదు!




జైపూర్: రాజస్థాన్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ యూనివర్శిటీల్లో ఈ ఏడాది గాంధీ జయంతి సందర్భంగా సెలవు ఉండదు. గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2న యూనివర్శిటీ యథాతథంగా నడుస్తుంది. 2017-18 విద్యా సంవత్సరానికి గాను యూనివర్శిటీల ఛాన్సెలర్, గవర్నర్ కల్యాణ్ సింగ్ కార్యాలయం విడుదల చేసిన సెలవుల జాబితాలో గాంధీ జయంతిని చేర్చలేదు. అక్టోబర్ 1న మొహర్రం సందర్భంగా, అక్టోబర్ 13 నుంచి 21 వరకు దీపావళి సందర్భంగా సెలవులను ప్రకటించారు. రామ్ దేవ్, గురునానక్ దేవ్, అంబేద్కర్‌ల జయంతులు, మహావీర జయంతి, మహా రాణాపత్రాప్ జయంతిలకు సెలవులు ప్రకటించారు. రాష్ట్రంలోని 12 ప్రభుత్వ యూనివర్శిటీలు ఈ సెలవుల క్యాలెండర్ నే అనుసరించాలని గవర్నర్ పేరిట సర్క్యులర్ జారీ అయింది. రెండు నెలల క్రితమే ఈ జాబితాను యూనివర్శిటీలకు పంపించారు.

16 ఏళ్ల వయసులోనే గవర్నర్ పదవికి పోటీ

న్యూయార్క్: అమెరికాలోని కాన్సాస్లో ఓ హైస్కూల్ విద్యార్థి ఏకంగా గవర్నర్ పదవికే పోటీ పడుతున్నాడు. పిల్లలు రాజకీయాల్లోకి రావాలంటూ పిలుపునిస్తున్నాడు. ఆ రాష్ట్రంలో త్వరలోనే గవర్నర్ ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో ఆ పదవికి పోటీ చేయడానికి కనీస అర్హత వయసు లేదు. దీంతో ఈ ఎన్నికలకు 16 ఏళ్ల జాక్ బర్గెసన్ అనే బాలుడు పోటీకి దిగాడు. తాజాగా ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగం చేశాడు. తాను కోరుకునేది పిల్లలు కూడా రాజకీయాల్లోకి రావాలనేనని, చిన్న వయసులో తాను గవర్నర్కు పోటీ చేస్తున్నానంటే ఎవరూ దాన్ని అర్థం చేసుకోరని అన్నాడు. కానీ, తాము ఇచ్చే సందేశాలతో ప్రజలకు పిల్లల లక్ష్యమేంటో అర్థమవుతుందని ఆశిస్తున్నానని తెలిపాడు. ప్రజలు, పాలకులు ఇకనైనా పాత రాజకీయ సంప్రదాయాలకు ముగింపు పలకాలని, మార్పు కోసం పాటుపడాలని సదరు గవర్నర్ అభ్యర్థి పిలుపునిచ్చాడు. ఒకవేళ ఈ బాలుడు గెలిస్తే ఆ దేశ చరిత్రలోనే అతి చిన్నవయసులో గవర్నర్‌గా ఎన్నికైనవాడిగా రికార్డుల్లోకెక్కుతాడు.

ఉరిశిక్షను ఆపాలని సౌదీ రాజుకు లేఖ



న్యూఢిల్లీ: 2012లో అల్లర్లు చెలరేగడానికి కారకులయ్యారన్న నేరంపై 14 మంది యువకులకు విధించిన ఉరిశిక్షను నిలిపివేయాలని పది మంది నోబెల్ శాంతి బహుమతి గ్రహీతలు సౌదీ అరేబియా రాజు సల్మాన్కు లేఖ రాశారు. నిరసనలు తెలిపినంత మాత్రాన మరణశిక్ష వేయడం సబబు కాదని వారు లేఖలో పేర్కొన్నారు. భద్రతా సిబ్బంది మీద దాడి చేసి హింసా పద్ధతిలో నిరసన తెలిపినందుకు 14 మంది షియా ముస్లిం యువకులకు సౌదీ కోర్టు మరణశిక్ష విధించింది. వీరంతా ఫేస్బుక్, బ్లాక్బెర్రీ మెసెంజర్ల ద్వారా గ్రూపులు క్రియేట్ చేసుకుని, వాటిలో చర్చల ద్వారా నిరసనల వ్యూహాన్ని రచించుకున్నారు. వీరు చేసిన దానిపై సరైన విచారణ జరపకుండానే ఉరిశిక్ష విధించారని, అందుకే దాన్ని నిలిపివేసి, తిరిగి విచారణ చేపట్టాలని నోబెల్ గ్రహీతలు కోరారు. నిజానికి సౌదీ ప్రభుత్వం వీరిని ఉగ్రవాదులుగా పరిగణిస్తోంది. అందుకే ఉరిశిక్ష వేసినందుకు తమను తాము సమర్థించుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఈ లేఖ మీద నోబెల్ శాంతి బహుమతి పొందిన జోస్ రామోట్ హర్టా, డెస్మండ్ టుటూ, లెచ్ వాలేసా, డి క్లర్క్, లేమా, తవక్కల్ కర్మన్, శిరిన్ ఇబాదీ, జోడీ విలియమ్స్, మైరీడ్ మాగ్వైర్లతో పాటు కైలాష్ సత్యార్థి కూడా సంతకాలు చేశారు.

కిల్లర్ ఎలిఫెంట్ భరతం పట్టడానికి...



పాట్నా: బీహార్ అడవులను దాటి, జార్ఖండ్‌లో కాలు పెట్టి ఇప్పటివరకూ 15 మందిని హతమార్చిన ప్రాణాంతక ఏనుగును మట్టుబెట్టేందుకు హైదరాబాద్ కు చెందిన టాప్ షార్ప్ షూటర్ నవాబ్ సహాఫత్ అలీ ఖాన్ రంగంలోకి దిగారు. ఆయన నేతృత్వంలోని బృందం అడవుల్లోకి వెళ్లి ఈ కిల్లర్ ఎలిఫెంట్ ను హతమార్చనుంది. బీహార్ లో దీని బారిన పడి నలుగురు మరణించగా, జార్ఖండ్ లో 11 మంది మరణించారు. ఏనుగును కాల్చి చంపాలని తీసుకున్న నిర్ణయంపై జార్ఖండ్ చీఫ్ ఫారెస్ట్ అండ్ వైల్డ్ లైఫ్ అధికారి ఎల్ఆర్ సింగ్ స్పందిస్తూ, దానికి మత్తివ్వాలని తాము చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయ

ఆధార్ నెంబర్ రాయలేదని సిద్ధాంత వ్యాసాన్ని తిరస్కరించిన జేఎన్యూ!

- ప్రభుత్వాసుపత్రుల్లో పుట్టగానే ఆధార్
- పంజాబ్ ప్రభుత్వం కొత్త విధానం

న్యూఢిల్లీ: ఆధార్ నెంబర్ రాయకపోవడంతో తన ఎం.ఫిల్ డిసర్టేషన్ (సిద్ధాంత వ్యాసం)ను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ యంత్రాంగం తిరిగి పంపిందని విద్యార్థిని షెహ్లా రషీద్ సోషల్ మీడియాలో తెలిపారు. తనకు ఆధార్ నెంబర్ లేదని, అందుకే డిసర్టేషన్ మీద నింపలేదని ఆమె పేర్కొన్నారు. డిసర్టేషన్ ధ్రువీకరణకు ఆధార్ తప్పనిసరనే నియమం లేకపోవడంతో తాను పెద్దగా పట్టించుకోలేదని, ఈ కారణంగా తన వ్యాసాన్ని తిప్పి పంపడం ఒక రకంగా వేధింపు చర్యేనని రషీద్ ఆరోపించారు.



ఇదిలా ఉండగా రషీద్ డిసర్టేషన్ను తిప్పి పంపడానికి సరైన కారణాలను యూనివర్సిటీ ఇంకా వెల్లడించలేదు. ఒకవేళ ఆధార్ నంబర్ రాయకపోవడమే కారణమైతే షెహ్లా రషీద్తో పాటు చాలా మంది డిసర్టేషన్ కాపీలు వెనక్కి రావాల్సినట్లు తెలుస్తోంది.

విద్యా సంబంధ ధ్రువీకరణలకు ఆధార్ తప్పనిసరి కాదని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి నిజమే, కాకపోతే డిసర్టేషన్ ధ్రువీకరణకు సంబంధించి తాము విడుదల చేసిన నోటిఫికేషన్ లో ఆధార్ నెంబర్ తప్పనిసరిగా రాయాలని పేర్కొన్నట్లు యూనివర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వాసుపత్రుల్లో పిల్లలు జన్మించిన వెంటనే వారికి ఆధార్ జారీ చేయనున్నట్లు పంజాబ్ ఆరోగ్య మంత్రి బ్రహ్మ మోహీంద్ర తెలిపారు. దీంతో ఆధార్ నమోదు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఆయన చెప్పారు.

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి తాము ఈ పని చేపడుతున్నట్లు మోహీంద్ర వివరించారు. దీని వల్ల ప్రతి నెల పంజాబ్ ఆసుపత్రుల్లో జన్మిస్తున్న పిల్లలు లాభపడతారని ఆయన పేర్కొన్నారు.

మసీదులో గర్జించిన తుపాకీ

కాబూల్: కాబూల్‌లోని ఉత్తర టఖార్ ప్రావిన్స్‌లోని ఓ మసీదు రక్తసిక్తమైంది. అందులోకి చొరబడిన సాయుధ దుండగుడు ప్రార్థనలు చేస్తున్న వారిపై కాల్పులు జరిపాడు. నలుగురు దుర్మరణం పాలవగా 40 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. దుండగుడు స్థానిక వార్‌లార్డ్ మిలీషియా గ్రూప్ సభ్యుడని ప్రావిన్షియల్ పోలీస్ చీఫ్ జనరల్ ఫాఖిర్ మొహమ్మద్ తెలిపారు. మసీదు పెద్ద మాల్వి మావుజ్‌తో వార్‌లార్డ్‌కు ఉన్న విభేదాల నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్టు అనుమానిస్తున్నారు. కాగా, ఈ దాడి నుంచి మాల్వి సురక్షితంగా తప్పించుకున్నారు.

నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లను తగులబెట్టిన గూండాలు



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో మరో ఘోరం జరిగింది. బరేలీ జిల్లా, నవాబ్ గంజ్ ప్రాంతంలో గత రాత్రి నిద్రిస్తున్న ముస్లిం అమ్మాయిలపై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పంటించారు. నిద్రిస్తున్న అక్కా చెల్లెళ్లు గుల్షన్, ఫిజాల ఇంట్లోకి తలుపులు పగులగొట్టి చొరబడిన కొందరు గూండాలు వారిద్దరిపై పెట్రోలు పోసి, నిప్పంటించి పారిపోయారు. మంటలకు తాళలేక వారు కేకలు పెడుతుంటే, కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో 18 ఏళ్ల గుల్షన్ తీవ్రంగా గాయపడి, చావు బతుకుల మధ్య పోరాడుతుండగా, 17 ఏళ్ల ఫిజాకు 40 శాతం గాయాలు అయ్యాయి. తమను తగులబెట్టిన వారు ఎవరో తెలియదని, తమకు ఎవరితోనూ పగలు లేవని పోలీసుల విచారణలో ఫిజా పేర్కొంది. కేసు నమోదు చేశామని, దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.

బాలీవుడ్ భామ నేహా ధూపియాకు యాక్సిడెంట్



ముంబై: బాలీవుడ్ భామ నేహా దూపియా యాక్సిడెంట్ కు గురైంది. ఆమె ప్రయాణిస్తున్న కారు చండీగఢ్ లో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆమెకు గాయాలు కాకపోయినా, ఆమె కళ్లద్దాలు పగిలిపోయాయి. రోడ్డు మధ్యన ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో, రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. కారులో ఉన్నవారికి సాయం చేయడానికి వెళ్లినవారు... అందులో ఉన్న నేహాధూపియాను గుర్తు పట్టారు. అంతే... అక్కడున్న జనాలంతా ఆమె పరిస్థితిని పట్టించుకోకుండా, ఆమెతో సెల్ఫీలకు ఎగబడ్డారు. ఈ నేపథ్యంలో, ఆమె చాలా ఇబ్బందికి గురయింది. ఓ అరగంట సేపు వారికి సెల్ఫీలతో పాటు, ఆటోగ్రాఫ్ లు ఇవ్వాల్సి వచ్చింది. ఆ తర్వాత వేరే కారు రావడంతో... బతుకుజీవుడా అంటూ ఆమె ఎయిర్ పోర్టుకు వెళ్లిపోయింది. చండీగఢ్‌లో ఓ ఆడియో ఫంక్షన్ కు వెళ్లి, తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బ్రేకులు పని చేయకపోవడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని ఆమె పీఆర్వో తెలిపాడు. కాగా, గతంలో బాలయ్య సరసన 'పరమవీరచక్ర' సినిమాలో కూడా నేహా ధూపియా నటించింది.

సుప్రీంకోర్టు అనర్హత వేటు ఓ పెద్ద జోక్: పాక్ మాజీ ప్రధాని షరీఫ్!



లాహోర్: తనపై సుప్రీంకోర్టు వేసిన అనర్హత వేటును పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ జోక్‌గా అభివర్ణించారు. ప్రజలు వేసిన ఓటు చాలా విలువైనదని, అందరూ తనకు అండగా నిలబడాలని కోరారు. పనామా పేపర్స్ కుంభకోణంలో ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం నవాజ్ షరీఫ్‌పై అనర్హత వేటు వేసింది. దీంతో ఆయన తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇస్లామాబాద్ నుంచి లాహోర్‌కు బయలుదేరిన ఆయన మూడో రోజు గుజరాత్ (పాకిస్తాన్ లోని ఓ నగరం)లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తనపై అనర్హత వేటు వేసిన న్యాయమూర్తులు తనపై వస్తున్న అవినీతి ఆరోపణలకు సంబంధించి ఒక్క ఉదాహరణ కూడా చూపించలేకపోయారన్నారు. ఈ జోక్‌ను తాను అంగీకరించడం లేదని, మీరు ఎన్నుకున్న వ్యక్తిని అవమానించి పంపిస్తే మీరు అంగీకరిస్తారా? అని ప్రజలను ప్రశ్నించారు. అసలు తనను ఎందుకు తొలగించారని, తానేమైనా అవినీతికి పాల్పడ్డానా? అని షరీఫ్ నిలదీశారు. తాను అమాయకుడినని, తానెటువంటి తప్పు చేయలేదన్నారు. కాగా, షరీఫ్ రోడ్ షోకు ప్రజలు పోటెత్తారు. రోడ్డుకు ఇరువైపులా అభిమానులు పెద్ద ఎత్తున నిలబడి స్వాగతం పలికారు. దీంతో పంజాబ్ హౌస్ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న రావల్పిండికి చేరుకునేందుకు షరీఫ్‌కు 12 గంటలు పట్టింది. పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ చేపట్టిన ర్యాలీలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్ లోని ఓ వాహనం ఢీకొనడంతో 13 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. లాలామూస వద్ద డివైడర్ దాటుతున్న బాలుడిని కాన్వాయ్ లోని ఓ కారు ఢీకొట్టింది.

దీంతో, ఆ చిన్నారి అక్కడికక్కడే మరణించాడు. విదేశాల్లో అక్రమాస్తుల ఆరోపణల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు నవాజ్ షరీఫ్ గద్దె దిగారు. ఈ నేపథ్యంలో, ప్రజల మద్దతును కూడగట్టేందుకు బహిరంగసభలు, ర్యాలీలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గుజ్రాత్ లోని సభకు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బాలుడి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా షరీఫ్ తెలిపారు.

క్రికెట్‌కు లలిత్ మోడీ గుడ్‌బై



జయపుర : సుదీర్ఘ కాలంగా క్రికెట్‌తో తనకున్న అనుబంధానికి ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్‌మోడీ గుడ్‌బై చెప్పాడు. ఈ విషయాన్ని శనివారం సోషల్‌మీడియా ద్వారా తెలియజేశాడు. తన వీడ్కోలుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ... మూడు పేజీల లేఖను బీసీసీఐ ప్రతినిధి రాహుల్ జోహ్రికి పంపినట్లు ఆయన పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న లలిత్ మోడీ ప్రస్తుతం విదేశాల్లో నివాసముంటున్న సంగతి తెలిసిందే. అయితే అనూహ్యంగా క్రికెట్‌తో సంబంధాలను తెగదెంపులు చేసుకుంటున్నట్లు ప్రకటించిన మోడీ.. నాగ్‌పూర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష పదవితో పాటు తనకున్న మొత్తం క్రికెట్ సంబంధాలకు వీడ్కోలు పలుకుతున్నట్లు ట్విటర్, ఇన్‌స్టాగ్రాం ఖాతాలో పేర్కొన్నారు. తదుపరి తరాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే క్రికెట్ అడ్మినిస్ట్రేషన్‌కు వీడ్కోలు పలుకుతున్నానన్న మోడీ... ఇప్పటి వరకు తనను ఆదరించిన వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు అని తన లేఖలో పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసు నేపథ్యంలో నాగ్‌పూర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లో సభ్యుడిగా ఉన్నందున రాజస్థాన్‌లో మ్యాచ్‌లను నిర్వహించడానికి వీలులేకుండా బీసీసీఐ నిషేధం విధించింది. మోడీ తాజా నిర్ణయంతో బీసీసీఐ నుంచి రూ. 100 కోట్ల నిధులు అందుతాయని రాజస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



వాళ్లు వీళ్లూ ఖుష్

- పల్లెకలెలో కోహ్లీసేన నిలకడైన బ్యాటింగ్
- తొలిరోజు తొలి ఇన్నింగ్స్ స్కోరు 329/6
- చెలరేగిన ఓపెనర్లు, మిడిలార్డర్ తడబాటు
- ఆరంభంలో తేలిపోయిన శ్రీలంక బౌలర్లు
- అనంతరం పట్టు బిగించి భారత్‌కు చెక్
- భారత్-శ్రీలంక మధ్య మూడో టెస్టు మ్యాచ్



క్యాండీ : పల్లెకలె టెస్టు తొలి రోజు ఇద్దరిని మురిపించింది. ఇప్పటికే రెం డు టెస్టుల్లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుక్ను టీమిండియా ఈ మ్యాచ్‌ని కూడా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇన్నింగ్స్ ఆరంభించిది. ఆ ప్రయత్నంలో ఓపెనర్లు సూపర్ సక్సెస్ కావడంతో ఆరంభంలో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. కాగా మధ్యాహ్నం తరువాత పరిస్థితి ఒక్కసారిగా తారుమారు అయింది. రెండో సెషన్‌లో శ్రీలంక బౌలర్లు అనూహ్యంగా వుంజుకొని భారత బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేసి వికెట్లు రాబట్టుకున్నారు. ఇక్కడితో ఆధిపత్యం పూర్తిగా చేతులు మారే పరిస్థితికి చేరింది. ఇక సాయంత్రం జరిగిన చివరి సెషన్‌లో ఇరుజట్ల ఆటగాళ్ల ఆధిక్యం కోసం పోటీ పడ్డారు. పట్టు వదలని ఇరు జట్లు... నువ్వానేనా అన్నట్టు ఆడారు. దీంతో మూడో టెస్టు తొలి రోజు ఆట ముగిసే సరికి కోహ్లీసేన 329 పరుగులు సాధించి వావ్..! మంచి స్కోరే అనుకుని సంతోష పడగా... అందుకు తగ్గట్టుగానే తాము కూడా పరవాలదనిపంచే విధంగా ఆరు వికెట్లు పడగొట్టిన శ్రీలంక సంబరాలు చేసుకుంది. భారత శిబిరంలో ఓపెనర్ శిఖర్ ధవన్ అద్భుతమైన శతకాన్ని ఆవిశ్కరించగా... లోకేశ్ రాహుల్ అర్ధశతకాలతో మురిపించాడు. కాగా ఆతిథ్య బౌలర్లు లక్మల్ 2, పుష్పకుమార 3, మూడు వికెట్లు పడగొట్టి తమ ప్రభావాన్ని నిరూపించుకున్నారు. అంతకు ముందే ఆరంభంలో ఓవికెట్ తీసుకున్న ఫెర్నాండో ప్రదర్శనతో కలుపుకుంటే... మ్యాచ్ రసవత్తరంగా సాగింది.

ఆదినుంచే జోరు పెంచిన ఓపెనర్లు

టాస్ గెలిచి ముందుగా... బ్యాటింగ్‌కు దిగిన కోహ్లీసేనకు శుభారంభం లభించింది. ఓపెనర్లు శిఖర్ ధవన్ (119; 123 బంతుల్లో 17 ఫోర్లు) శతకం, స్ట్రోక్ ప్లేయర్ లోకేశ్ రాహుల్ (85; 135 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధశతకంతో చెలరేగారు. తొలి వికెట్‌కు 188 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు. ఆరంభం నుంచే ఇద్దరూ నువ్వానేనా అన్నట్టు చక్కని షాట్లు బాదడంతో 55 బంతుల్లోనే భారత్ ఖాతాలోకి 50 పరుగులొచ్చాయి. ఆ తర్వాత అదే ఒరవడి కొనసాగించి ఈ జోడీ అర్ధశతకాలు సాధించడంతో లంచ్ సమయానికి ఒక్క వికెట్ కూడా కోల్పోకుండానే... టీమిండియా 134తో నిలిచింది.

బౌలర్ల టర్న్

తొలిరోజు లంచ్ విరామం తరువాత శ్రీలంక బౌలర్లు అనూహ్యంగా విరుచుకుపడ్డారు. సహనంతో చక్కని లైండ్ అండ్ లెంగ్త్ బంతులు విసురుతూ... భారత బ్యాట్స్‌మెన్‌ను ఇరకాటంలోకి నెట్టారు. దీంతో పుష్పకుమార్ వేసిన 39వ ఓవర్‌లోని 3వ బంతికి రాహుల్ కరుణరత్నెకు క్యాచ్ ఇచ్చి శతకం చేజార్చుకున్నాడు. ఈ క్రమంలోనే శతకం బాది మంచి వూపుమీదున్న ధావన్‌ను పుష్పకుమారే జట్టు స్కోరు 219 వద్ద పెవిలియన్ పంపించాడు. అక్కడికి మరో 10 పరుగులకే సిరీస్‌లో రెండు శతకాలతో జోరు మీదున్న చెతేశ్వర్ పుజారా (8)ను సందకన్ ఔట్ చేయడంతో రెండో సెషన్ ముగిసే సరికి టీమిండియా 235/3తో నిలిచింది.

మూడో సెషన్ నువ్వానేనా...

రెండో సెషన్ నుంచే కొంత నిదానంగా మారిన భారత బ్యాటింగ్ దూకుడు మూడో సెషన్‌లో మరింత మందగించింది. సెషన్ ఆరంభంలోనే సారథి విరాట్ కోహ్లీ (42; 84 బంతుల్లో 3 ఫోర్లు), రహానె (17; 48 బంతుల్లో 1 ఫోర్లు)తో కలిసి శ్రీలంక బౌలింగ్‌ను ఎదుర్కొనే ప్రయత్నం చేశాడు. నిలకడగా ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. అర్ధశతకానికి చేరువైన అతడిని ఓ చక్కని బంతికి సందకన్ పెవిలియన్ చేర్చాడు. అప్పుడు జట్టు స్కోరు 296/5. అంతకు ముందే రహానెను పుష్పకుమార్ ఔట్ చేశాడు. ఐతే రవిచంద్రన్ అశ్విన్ (31; 75 బంతుల్లో 1 ఫోర్) కాస్త ఆచితూచి ఆడడంతో భారత్ 80 ఓవర్‌లోని మూడో బంతి వరకు 300 పరుగుల మైలురాయి దాటింది. కొద్దిసేపటికే అశ్విన్‌ను ఫెర్నాండో పెవిలియన్ చేర్చాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 329/6తో నిలిచింది. వృద్ధిమాన్ సాహా (13 బ్యాటింగ్), హార్దిక్ పాండ్యా (1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో పుష్పకుమార్ 3, సందకన్ 2 వికెట్లు తీశారు.

– కోహ్లీ సేన రికార్డుల మోత

భారత్-శ్రీలంక మధ్య జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా ఆటగాళ్లు రికార్డుల మోత మోగిస్తున్నారు. శనివారం ఇరు జట్ల చివరి టెస్టు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ టెస్టులో అర్ధశతకం సాధించిన ఓపెనర్ కేఎల్ రాహుల్ ఓ అరుదైన ఘనతను అందుకున్నాడు. తొలి రోజు ఆటలో 19.4వ ఓవర్లో లాహిరు కుమార వేసిన బంతిని ఎదుర్కొన్న రాహుల్ రెండు పరుగులు చేసి టెస్టు కెరీర్లో 9వ అర్ధశతకాన్ని నమోదు చేసుకున్నాడు. ఇది రాహుల్‌కి వరుసగా 7వ అర్ధశతకం కావడం విశేషం. వరుసగా ఏడు (90, 51, 67, 60, 51(నాటౌట్), 57, 67(నాటౌట్)) అర్ధశతకాలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రాహుల్ ఆరో వ్యక్తి. రాహుల్ కంటే ముందు ఎవర్టన్ వీకీస్, ఆండీ ఫ్లవర్, శివ్‌నరైన్ చంద్రపాల్, కుమార సంగక్కర, క్రిస్ రోజర్స్ ఈ ఘనతను సొంతం చేసుకున్న వారిలో ఉన్నారు.

– ధావన్-రాహుల్ రికార్డు భాగస్వామ్యం

గత నాలుగేళ్లల్లో శ్రీలంక గడ్డపై తొలి వికెట్‌కి అజేయంగా 100కు పైగా పరుగులు నమోదు చేసిన రెండో జోడీగా నిలిచిన శిఖర్ ధావన్-లోకేష్ రాహుల్ తాజాగా మరో ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో గాలెలో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో తమీమ్ ఇక్బాల్-సౌమ్య సర్కార్ జోడీ తొలి వికెట్‌కు 118 పరుగులు సాధించింది.

స్కోరు వివరాలు – *భారత్ తొలి ఇన్నింగ్స్ :* శిఖర్‌ధావన్ సి ఛండీమల్ బి పుష్పకుమార 119, లోకేష్‌రాహుల్ సి కరుణరత్నే బి పుష్పకుమార 85, ఛతేశ్వర్‌పుజారా సి మ్యాథ్యూస్ బి సందకన్ 8, విరాట్ కోహ్లీ సి కరుణరత్నే బి సందకన్ 42, అజయంక్యా రహనే బి పుష్పకుమార 17, రవిచంద్రన్ అశ్విన్ సి దిక్‌వెల్ బి విశ్వ ఫెర్నాండో 31, వృద్ధిమాన్ సాహా నాటౌట్ 13, హార్ధిక్ పాండ్యా నాటౌట్ 1. ***అదనం–13. మొత్తం : (90 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి) 329.***
వికెట్ల పతనం : 1–188 లోకేష్‌రాహుల్, 2–219 శిఖర్‌ధావన్, 3–229 ఛతేశ్వర్ పుజారా, 4–264 అజయెంక్యా రహనే, 5–296 విరాట్ కోహ్లీ, 6–322 రవిచంద్రన్ అశ్విన్.

– వేగవంతమైన శతకం

ఈ రోజు మ్యాచ్‌లో 17.4 ఓవర్లలోనే భారత జట్టు 100 పరుగులను పూర్తి చేసింది. గతంలో 2010లో ఆస్ట్రేలియాతో మొహాలీలో జరిగిన టెస్టులో ఓ ఇన్నింగ్స్‌లో భారత్ ఇంతకంటే తక్కువ ఓవర్లలోనే వంద పరుగులు నమోదు చేసింది. 2001 నుంచి ఇప్పటి వరకు అతి వేగంగా వంద పరుగులు పూర్తి చేయడం ఇది ఆరోసారి.

ఒకే ఓవర్లో ఆరు వికెట్లు

అండర్-13 ఫిలడెల్ఫియా క్లబ్ జట్టు ఆటగాడు ల్యూక్ రికార్డు



న్యూఢిల్లీ : క్రికెట్‌లో అసలెవ్వరూ సాధించలేరనుకునే రికార్డు కూడా బద్ధలైంది. ఒక ఓవర్‌లో ఉన్న ప్రతి బంతికి ఓ వికెట్ నేలకూల్చిన ఘనత శనివారం ఫిలడెల్ఫియా క్రికెట్ క్లబ్ జట్టులో సభ్యుడైన ల్యూక్ సొంతమైంది. ఆరు బంతులకు ఆరు సిక్స్‌లు బాదిన రికార్డు, ఆరు బంతులకు ఆరు బౌండరీలు సాధించిన రికార్డులు ఇప్పటికే నమోదైనా... అవ్వి అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌లో. కానీ ఇప్పుడే అండర్-13 మ్యాచ్చే అయినా... అరుదైన రికార్డు అయితే బద్ధలైంది. ఈ ఘనత 13 ఏళ్ల ల్యూక్ రాబిన్‌సన్ సొంతమైంది. ఫిలడెల్ఫియా క్రికెట్ క్లబ్ అండర్- 13 జట్టులో సభ్యుడైన ల్యూక్ క్లబ్ తరవున ఓ మ్యాచ్‌లో పాల్గొని ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు పగలే చుక్కలు చూపించాడు. ఈ అరుదైన రికార్డును స్వయంగా వీక్షించిన అతని కుటుంబ సభ్యుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇంతకీ వారంతా స్టేడియానికి ప్రేక్షకుల్లా మ్యాచ్‌ని వీక్షించడానికి రాలేదు. సీనియర్ క్రికెటర్ అయిన ల్యూక్ తండ్రి స్టీఫెన్ రాబిన్‌సన్ ఇదే మ్యాచ్‌కి మైదానంలో అంపైరింగ్ బాధ్యతలు చేపట్టగా... తల్లి హెలెన్ స్కోరు బోర్డు వద్ద విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ మాట్లాడుతూ.. 30 సంవత్సరాల నుంచి క్రికెట్ ఆడుతున్నాను. ఒకే ఓవర్లో ఆరుగురు బ్యాట్స్‌మెన్లను బౌల్డ్ రూపంలో పెవిలియన్‌కి పంపడం ఎక్కడా చూడలేదు. నా కుమారుడు ఆ ఘనత సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు.

నేను అలా మాట్లాడాల్సింది కాదు



- భారతీయులందరూ నన్ను క్షమించాలి
- అమెరికా బాస్కెట్ బాల్ ఆటగాడు డ్యురాంట్ వేడుకోలు

న్యూఢిల్లీ : అమెరికా మేటి బాస్కెట్‌బాల్ ఆటగాడు కెవిన్ డ్యురాంట్ క్షమాపణలు వేడుకున్నాడు. భార త్‌పై తాను చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారన్నాడు. ఇటీవల భారత్‌లో పర్యటించిన కెవిన్ ఢిల్లీలో 3,459 మంది చిన్నారులకు బాస్కెట్ బాల్ ఓనమాలు నేర్పాడు. ఇది అతిపెద్ద బాస్కెట్ బాల్ క్లాస్‌గా గిన్నిస్ బుక్‌లోకి ఎక్కింది. ఆ తర్వాత అతడు తాజ్‌మహల్‌ను సందర్శించాడు. తన భారత పర్యటన గురించి మీడియాతో మాట్లాడుతు డ్యురాట్ నోరు జారాడు. ఇండియా అంటే ఏదో గొప్పగా అనుకున్నాననీ ఇక్కడి నాగరికత, ప్రజల జీవిన విధానం ఎంత నాటుగా ఉందో దిగాక కానీ తెలియలేదన్నాడు. విజ్ఞానం విషయంలో భారత్ ఇంకా 20 ఏళ్లు వెనుకబడి ఉందన్నాడు. డ్యురాంట్ వ్యాఖ్యలపై పెద్దఎత్తున దుమారం చెలరేగింది. దీంతో ట్విటర్ వేదికగా క్షమాపణలు కోరాడు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారన్నాడు. తన నోటి నుంచి అలాంటి పదాలు ఎలా వచ్చాయో తెలియదనీ చక్కగా మాట్లాడాల్సివుందని అన్నాడు. ఢిల్లీని చూసి తాను వూహించిన దానికి.. వాస్తవానికి ఎంత తేడా ఉందో చెప్పడంలో పొరపాటు జరిగిందన్నాడు.

క్రీడల అభివృద్ధికి పెద్దపీట

ఏపీ శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు





సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. నరసరావుపేట డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాగణం వద్ద హైలెవల్ బిడ్జి, తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ ట్రైనింగ్ సెంటర్, క్రీడా ప్రాగణం చుట్టు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కృషి చేసిన స్పీకర్ కోడెల శివప్రసాదరావు గారికి స్టేడియం అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పరిష్కారం కాకుండా మిగిలిపోయిన, సత్తెనపల్లి రోడ్డు లోని కత్తవ చెరువు వాగుపై గల హైలెవల్ వంతెన మంజూరు చేపించడమే కాకుండా,వర్షం పడిన ప్రతి సారి స్టేడియం ప్రక్కన గల వాగు నుండి నీరు స్టేడియంలోకి రావడం వల్ల అన్ని కోర్టులు పాడై పోయి, క్రీడలకు,క్రీడాకారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని, స్టేడియం ప్రక్కన ఉన్న వాగులో, డ్రైన్, స్టేడియం కి అనుకోని కాంపౌండ్ వాల్ మంజూరు చేయించినందుకు గాను, క్రీడాకారులు, పట్టణ ప్రజలు, క్రీడాభిమానులు తరువున, కోడెల శివప్రసాదరావు స్టేడియం అభివృద్ధి కమిటీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు గారికి ధన్యవాదాలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అభివృద్ధి కమిటీ కన్వీనర్ మందాడి రవికుమార్, కమిటీ సభ్యులు క్రోసూరి లక్ష్మీ నారాయణ, డాక్టర్ రామ్‌చంద్, ఇన్నమురి శ్రీనివాసరావు, స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రటరీ. చిరంజీవి, కండ్లకుంట స్కూల్ ప్రధానోపాధ్యాయులు కట్టా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సురేష్,చిన రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన పెంచుకోవాలి...

విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ మంచి నడవడిక సమాజంపై అవగాహన పెంచుకోవాలని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని సరస్వతీ శిశు సేవా మందిర్ ప్రహరి గోడ ప్రారంభంతో పాటు, పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల చరిత్ర గల సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, భక్తి మార్గాలు నేర్పుతుందన్నారు. ఇలాంటి విద్యాసంస్థల ద్వారా సమాజంలో మంచి నడవడిక, విలువలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులకు అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, నరసరా వుపేట మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయ గుప్తా, శిశుమందిర్ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమంలో ముందుకు సాగుతున్నాం...

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలుపునిచ్చారు. అభివృద్ధి పనుల్లో భాగంగా నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలో 61 లక్షలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకం, శ్మశానవాటిక ప్రహరీ గోడ, రోడ్లు, పాఠశాల అదనపు తరగతి గదులు ప్రారంభించారు. గ్రామంలో గృహనిర్మాణ పదకంలో భాగంగా నిర్మించవలసిన గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్కూల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో ఎక్కడలోటు లేకుండా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రత్యేకంగా గ్రామాల్లో గత 60సంవత్సరాల్లో ఎప్పుడూ జరగని అభివృద్ధి ఈ మూడు సంవత్సరాల్లో జరుతుందన్నారు. ప్రత్యేకించి నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల పరిధిలో మనం చేసుకున్న అభివృద్ధితో దేశం మొత్తం మనల్ని రోల్ మొడల్‌గా తీసుకుంటుందన్నారు. శ్మశానవాటికలు, మరుగుదొడ్ల నిర్మాణంతో దేశం మొత్తం మనవైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ మూడు సంవత్సరాల్లో రాజధాని, పోలవరం, కృష్ణా గోదావరి కలయిక, 24గంటల విద్యుత్, గ్యాస్, పింఛన్లు, రేషన్, శ్మశానవాటికలు, ఇంకుడు గుంతలు, మరుగు దొడ్లు, తైవాన్ స్ప్రేయర్లు, వ్యవసాయ పనిముట్లు ఇలా ఎన్నో చేసుకుంటున్నామన్నారు. ప్రజలు సహకారం అందిస్తే ఈ రెండు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఈ మూడు సంవత్సరాల్లో గ్రామంలో జరిగిన 5కోట్లకు పైగా జరిగిన అభివృద్ధి పనులపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·